అత్యధిక సర్క్యులేషన్‌గల మహిళాపత్రికలో
కలువ బాల
ఆసక్తిరేకెత్తించేనవలలు, కమ్మనైనకథలు. విందయిన వినోదయినవంటకాల వివరాలు, ఎన్నోప్రత్యేకశీర్షికలు చర్చలు, ఇంటర్వ్యూలు, మరెన్నో విశేషాలు.

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 201 — ఉదయం * — హైదరాబాదు, మంగళవారం 23-10-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సంగారెడ్డి పది పైసలు అదనం)

భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

బి.పి., బి.కాం., బి.ఎస్.సి. పరీక్షలను వాయిదా వేసినందుకు నిరసనగా ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ బి. హన్మంతరావును సోమవారం ఘెరావ్ చేస్తున్న రిజర్వేషన్ అనుకూల విద్యార్థులు

గోరక్‌పూర్‌లో సైన్యం కవాతు

గోరక్‌పూర్, అక్టోబర్ 22:

ఈ నెల 25న పాడుగునవున్న దేవోరియా జిల్లాలో శ్రీ అద్వానీ రథయాత్ర ప్రవేశించనున్న దృష్ట్యా గోరక్‌పూర్ జిల్లాలో సోమవారం సైన్యం కవాతు జరిపింది.

దేవోరియా జిల్లాలోకి వాహనాలు ప్రవేశించకుండా జిల్లా సరిహద్దులను మూసివేసినట్టు అధికారవర్గాలు తెలియజేశాయి.

బి.జె.పి. నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వానీవు జిల్లాలోకి ప్రవేశించనీయమని జిల్లా కలెక్టరు ప్రకటించారు.

జిల్లా సరిహద్దులను మూసివేయడంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, పొరజీవనానికి ఆటంకం ఏర్పడిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఆర్.టి.సి, ప్రైవేట్ బస్సుల రాకపోకలను రద్దు చేశారు.

కొత్తసూత్రానికి సి.ఎం.లసంఘం

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదంతో ఏర్పడిన ఉద్రిక్తతను వివారించే మార్గాలను అన్వేషించడానికి ఆరుగురు ముఖ్యమంత్రులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశానంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు,

ఈ సంఘంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భైరంసింగ్ షెకావత్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయి పటేల్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ సభ్యులుగా ఉన్నారు.

రామజన్మభూమి-బాబ్రీ మసీదు సమస్య దృష్ట్యా దేశంలో ఏర్పడిన శాంతి భద్రతల పరిస్థితిని గురించి చర్చించేందుకు ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అయోధ్య సమస్యకు పరిష్కారాన్ని కనుగొనేందుకు ముఖ్యమంత్రుల సంఘాన్ని పేశారు. ఈ సంఘం తన పనిని సోమవారం సాయంత్రమే ప్రారంభించింది. ఈ పనిని పూర్తి చేసేందుకు గడువు అంటూ ఏమీ నిర్ణయించలేదు.

ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని కల్పించుకుని చేసిన సూచనమేరకే ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

రామజన్మభూమి సమస్య పరిష్కారానికి ఏరోజుకారోజు (దైనందినంగా) జరిగే పద్ధతిలో అలహాబాద్ హైకోర్టు స్పెషల్ బెంచ్‌ని ఏర్పాటు చేయాలన్న సూచనను కూడా ముఖ్యమంత్రుల సంఘం పరిశీలించవచ్చు.

శాంతి భద్రతల పరిస్థితితోపాటు, ఈనెల 30న అయోధ్యలో వి.హెచ్.పి. చేపట్టనున్న రామాలయ నిర్మాణ కార్యక్రమం, తగాదాను పరిష్కరించేందుకు, పరిస్థితి సద్దుమణిగేట్లు చూచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రుల సమావేశం పరిశీలించింది. ప్రధాని తమ ప్రారంభోపన్యాసంలో సమస్య పరిష్కారానికి ప్రభుత్వ కృషిని వివరించారు. దేశ చరిత్రలో యిది క్లిష్టసమయమని, పరిష్కారాన్ని కనుగొనకలిగితే యిది గొప్ప విజయమేనని అన్నారు. ఈ సమస్యకు సంబంధించిన అన్ని పార్టీలను ప్రభుత్వం సంప్రతిస్తూ వుందన్నారు.

పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోమవారమే వ్యూహాన్ని రూపొందించాలని సంఘాన్ని కోరామని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ తెలిపారు.

ఆర్డినెన్స్‌కు ముందు ఉన్న పరిస్థితిని తిరిగి తేవడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అందుకని అన్ని పార్టీలు ఓపికతో వ్యవహరిస్తూ చర్చలలో భాగస్వాములు కావాలని న్యాయశాఖ మంత్రి శ్రీ దినేష్‌గోస్వామి చెప్పారు.

రాష్ట్రపతి ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సంఘం సమావేశంలో తాను పాల్గొన వలసిన అవసరం ఉన్నప్పటికీ, రాష్ట్రంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉన్నందున వెళ్ళిపోతున్నట్టు బయటపేచిఉన్న పత్రికల వారితో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ తెలిపారు.

ఇరువర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండే పరిష్కారం కుదరగలదనే ఆశాభావాన్ని శ్రీ యాదవ్ వ్యక్తం చేశారు.

రామజన్మభూమి-బాబ్రీమసీదు విషయం తనపైఖరిలో మార్పులేదని ఆయన స్పష్టం చేశారు. బాబ్రీమసీదు కూలగొట్టడానికి తమ ప్రభుత్వం అనుమతించబోదని ఆయన తెలిపారు. శ్రీ ఎల్.కె. అద్వానీని అరెస్టు చేస్తారా అని అడిగినప్పుడు, శ్రీ అద్వానీ రాష్ట్రంలోకి ప్రవేశించరాదని, ఒకవేళ శ్రీ అద్వానీ రాష్ట్రంలోకి వస్తే శాంతి భద్రతల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

31న 'సుప్రీం' విచారణ

రామజన్మభూమి-బాబ్రీమసీదు సమస్యపై అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ నిరాకరించాలని లేదా ఉపసంహరించుకోవాలని ముస్లిం మతస్థులు పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు అనుమతించలేదు.

జస్టిస్ రంగనాథ్‌మిశ్రా, జస్టిస్ కులదీప్‌సింగ్‌లతోకూడిన డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను త్రోసిపుచ్చింది.

ఈ కేసుకు సంబంధించి అక్టోబర్ 31న విచారణ జరుగగలదని ఉత్తర్వు జారీచేశామని, ఏ విషయమైన ఆ రోజే విచారిస్తామని వారు తెలిపారు.

ములాయం సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:

బి.జె.పి. నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వానీ రథయాత్రను నిలుపుచేసి, శ్రీ అద్వానీని అదుపులోకి తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ బీహార్ ప్రభుత్వాన్ని కోరారు.

బియ్యంపరిమిట్లలో గూడుపుఠాణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22:

రాష్ట్రంలో బియ్యం మిల్లుల యజమానులకు 30 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి బయట రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వడంలో పెద్ద గూడుపుఠాణీ ఉన్నదని, మిల్లర్ల సహకారంతో ఈ సేకరణ ఎగుమతి విధానంలో గతంలో రాష్ట్ర మిల్లర్ల సంఘం ప్రధానకార్యదర్శిగా ఉండి ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఒక మంత్రి పాత్రమున్నదని తెలుగుదేశం పార్టికి చెందిన నలుగురు నాయకులు ఆరోపించారు.

సోమవారం తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.మాధవరెడ్డి, ప్రచారకార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, కార్యదర్శి శ్రీ కె.కళావెంకట్రావు, ఎమ్మెల్యే శ్రీ చిక్కాల రామచంద్రరావు ప్రభృతులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో మిల్లర్లకు 30 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి బయటకు ఎగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు.

భారత ఆహార సంస్థ రాష్ట్రంలో 30 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి దానిలో 10 లక్షల టన్నుల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడంవల్ల మిల్లర్లు నేరుగా 30 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి బయట రాష్ట్రాలకు ఎగుమతి చేయడంవల్ల రాష్ట్రంలో బియ్యం కొరత తీవ్రతరమయ్యే ప్రమాదం ఉన్నదని వారు అన్నారు.

రాష్ట్రంలో సబ్సిడీ బియ్యం పథకానికి సరఫరా చేసే బియ్యం విషయంలో ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని, ఈ పథకానికి ఏడాదికి ఎంత బియ్యం అవసరమో, ఎంత మేరకు బియ్యాన్ని సేకరిస్తున్నదో, ఎన్ని నిధులను ఖర్చు చేయనున్నారో సమగ్రమైన వివరాలతో ఒక శ్వేతపత్రాన్ని ప్రభుత్వం విడుదల చేయాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు.

కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని 1-90 పైసలకే సరఫరా చేస్తామని, ఇందుకోసం అదనంగా 17 కోట్ల రూపాయల భారం ప్రభుత్వంపై పడుతుందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శాసనసభలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సమాధానంగా తెలిపారని, దీనిని బట్టి చూస్తే సబ్సిడీ బియ్యం పథకానికి 17 లక్షల టన్నుల బియ్యం మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోందని, ప్రభుత్వ సంపిణీ వ్యవస్థకు 22 లక్షల టన్నులనుంచి 25 లక్షల టన్నుల బియ్యం కావలసి ఉన్నదని ఇటీవల మంత్రిమండలిలో ప్రకటించారని, భారత ఆహారసంస్థ సేకరిస్తున్న 30 లక్షల టన్నుల బియ్యంలో 20 లక్షల టన్నులు సబ్సిడీ బియ్యానికి కేంద్రప్రభుత్వం కేటాయిస్తున్నదని, ఏడాదికి వాస్తవంగా 24 లక్షల టన్నుల బియ్యం ఈ పథకానికి అవసరం ఉన్నదని, మరో లక్ష టన్నుల బియ్యం సంక్షేమశాఖ హాస్టళ్ళకు అవసరం ఉన్నదని, అయితే ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలో అయోమయపరిస్థితి నెలకొన్నదని వారు తెలిపారు.

గతంలో మిల్లర్లు సేకరించిన బియ్యంలో సగం బియ్యం రాష్ట్ర పౌరసరఫరాల విభాగానికి ఇవ్వడం జరిగేదని, ఇప్పుడు భారత ఆహారసంస్థ సేకరిస్తున్న 30 లక్షల టన్నుల బియ్యంలో 20 లక్షలు రాష్ట్రానికి కేటాయించడంవల్ల రాష్ట్ర పౌరసరఫరాల విభాగం బియ్యాన్ని సేకరించడంలేదని వారు తెలిపారు.

సబ్సిడీ బియ్యం పథకం విషయంలో 115 కోట్ల రూపాయలు కేంద్రం సబ్సిడీగా ఇచ్చేదని, ఇది కేంద్ర ప్రభుత్వ పథకమని కేంద్ర పౌరసరఫరాలమంత్రిగా ఉన్న శ్రీ పి.శివశంకర్ ప్రకటనలు ఇచ్చేవారని, ప్రస్తుతం కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఈ పథకానికి అయ్యే మొత్తం ఖర్చులో 250 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నదని, ఈ పథకాన్ని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ పథకమని ఇప్పుడు శ్రీ శివశంకర్ అంగీకరిస్తారా అని వారు ప్రశ్నించారు.

6 నెలలగడువుకు వి.పి.సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ అక్టోబర్ 22:

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదానికి సంబంధించి ఆమోద యోగ్యమయిన ఒప్పందం కుదిర్చేందుకు మరో ఆరు మాసాల గడువు ఇవ్వవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్ సోమవారం విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రులు, గవర్నర్ల సమావేశంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సింగ్ తన ప్రభుత్వం చట్టానికి కట్టుబడి ఉందని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడుతుందని అన్నారు. అయోధ్య విషయమై రెండు వర్గాల వారిమధ్య విద్వేషాలు పెరగడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి వివాదాస్పదం కాని స్థలాన్ని కేటాయించామని శ్రీ సింగ్ చెప్పారు.

దేశంలో చాలా మతాలవారు ఉన్నారు. ఒక మతం కంటే మరొకటి గొప్పదని ఏ ఒక్కరూ భావించకూడదు అని శ్రీ సింగ్ అన్నారు.

అందరికీ ఆమోద యోగ్యంగా ఉండే విధంగా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అయోధ్య వివాదం విషయమై మర్యాదలకు దిగవద్దని శ్రీ వి.పి.సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అటెండర్లరద్దు ఏకపక్షనిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్22:

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్ల వ్యవస్థని రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం సరైందికాదని నాల్గవతరగతి ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పేర్కొంది. ముఖ్యమంత్రి అటెండర్ల వ్యవస్థను రద్దు చేయాలని నిర్ణయం తీసుకొనేముందు ప్రభుత్వ గుర్తింపు పొందిన నాల్గవతరగతి ఉద్యోగుల సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షనిర్ణయం ప్రకటించడం విచారకరమైందని సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు పేర్కొన్నారు. సోమవారం నాడు జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో సమితి వైర్మన్ శ్రీ ఎ.వి. కృష్ణారెడ్డి, కోవైర్మన్ శ్రీ ఎ. చంద్రయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ కె. నారాయణ, కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర్లు, వైస్ వైర్మన్ శ్రీ వి. వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, కోశాధికారి శ్రీ బొల్లా ఇక్ష్వయ్య పాల్గొన్నారు.

అటెండర్ వ్యవస్థ రద్దు విషయంపై పరిశీలించడానికి శ్రీ సంతానం అధ్యక్షతన నియమించిన త్రిసభ్య కమిషన్ ఇంతవరకూ గుర్తింపు పొందిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాలతో చర్చించలేదనీ, చర్చించకుండానే నిర్ణయం ప్రకటించినట్లయితే తాము ప్రతిఘటిస్తామని సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు హెచ్చరించారు.

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి వైద్య చికిత్సకోసం అమెరికా వెళ్ళిన సందర్భంలో అక్కడ అటెండర్ల వ్యవస్థలేదని తెలుసుకొని, ఇక్కడ కూడా అలాగే చేయాలని భావించడం దురదృష్టకరమనీ, ఇక్కడ ఈ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ యంత్రాంగం నడువలేదనీ కమిటీ నాయకులు పేర్కొన్నారు.

అటెండర్లు లేకుంటే ఎవరైనా బైటి వ్యక్తులు కార్యాలయాల్లోకి వెళ్ళిపోయే ప్రమాదం ఉందనీ, కార్యాలయాల్లోని సైళ్ళు, డాక్యుమెంట్లు తదితర వస్తువులకు రక్షణలేకుండా పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఆలోచనను విరమించుకోనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు.

పనివేళలు తగ్గించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22:

కార్యాలయాల పనిదినాలను తగ్గించి పని గంటలను ప్రభుత్వం బాగా పెంచిందని, అందువల్ల పనివేళలను ఉదయం 10 గంటలనుంచి 5 గంటల వరకు నిర్ణయించాలని ఉద్యోగుల, కార్మికుల సమన్వయ కమిటీ నాయకులు నేడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పనిదినాలను తగ్గించాలని ఉద్యోగులు కోరలేదని, సైగా సాధారణ సెలవులను కూడా ప్రభుత్వం తగ్గించిందని వర్కింగ్ కమిటీ ధ్యక్షుడు శ్రీ బి.పూర్ణచంద్రరావు, అధ్యక్షుడు శ్రీ ఎస్.హరినాథరావు, ఉపాధ్యక్షుడు శ్రీ బి.లంబోదరం తదితరులు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

గతంలో కార్యాలయాలు ఆరు రోజులు పనిచేస్తుండగా ఉద్యోగులు రోజుకు ఆరున్నర గంటల చొప్పున వారానికి 162న్నర గంటలు పనిచేసేవారని, ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయించిన కొత్త పనివేళలవల్ల 176 గంటలు పనిచేయవలసి వస్తుందని వారు చెప్పారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టి గతంలో ప్రతిపక్షంలో ఉండగా డి.ఎ. చెల్లించనందుకు గత ప్రభుత్వాన్ని విమర్శించేదని, కాని లకాయి ఉన్న డి.ఎ.ను కూడా ప్రస్తుతం నగదుగా ఇవ్వడంలేదని చెప్పారు. ఎన్నికల తర్వాత రావలసి ఉన్న రెండు డి.ఎ.లను ఇవ్వలేదని అన్నారు. వివరకు జూలై నుంచి డి.ఎ. ఇస్తూ అక్టోబర్ నెల వరకు దానిని పి.ఎఫ్.లో జమ చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి వాగ్దానం చేసినప్పటికీ 23 రోజుల సమ్మె కాలం జీతాన్ని ఇంత వరకు ఇవ్వలేదని, అంగీకరించిన కోర్కెలన్నీ అమలు చేట్టించుకోకుండా ఉద్యోగులతో ఎక్కువ పనిచేయించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

సి.ఆర్.పి. ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22:

కుటుంబసమస్యలకు విసిగిపోయిన సి.ఆర్.పి.ఎఫ్. జవాన్ తన సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకొని చనిపోయిన సంఘటన తెలియవచ్చింది.

ఈ సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్టేషన్ పరిధిలో జరిగింది.

30 సంవత్సరాల శాస్త్రీయ బెలూనింగ్‌పై నగరంలోని ఎన్.జి.ఆర్.ఐ.లో సోమవారం జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ ఎమ్.జి.కె. మీనన్

పొదుపులేకుంటే 'చమురు మునక' తప్పదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22:

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న చమురు సంక్షోభం నుండి బయటపడేందుకు సహజవాయువుల వినియోగం పెంచడంతోపాటు పొదుపుచర్యలను చేపట్టడమే సరియైన మార్గమని కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖల సహాయమంత్రి ప్రొఫెసర్ ఎం.జి.కె. మీనన్ అన్నారు.

ఆయన సోమవారంనాడు నగరంలోని జాతీయ భూభౌతిక పరిశోధనా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అభ్యమవుతున్న సహజ వనరులను సక్రమంగా వినియోగంలోనికి తేవడానికి విజ్ఞాన, సాంకేతిక శాఖ చర్యలను చేపట్టిందని వివరించారు. దీనికితోడు లభిస్తున్న చమురు వినియోగంలోకూడ పొదుపుచర్యలను చేపట్టవల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

సహజవనరులను వినియోగంలోకి తీసుకోవడం దేశంలో ప్రారంభమైనప్పటికి ఎన్నోవనరులు వృధాగా పోతున్నాయని, సూర్యరశ్మిని సరిగా వినియోగించుకోవడంలో ఇతర దేశాల కన్నా భారతదేశం వెనుకబడిందని శ్రీ మీనన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దేశం ప్రస్తుతం తీవ్రచమురు సంక్షోభంలో పడినందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా సహజవనరులను వినియోగించుకొనేందుకు తీసుకోవల్సిన చర్యల గురించి ఇటీవల డెహ్రాడూన్‌లో నిపుణులతో సమావేశంకూడా జరిపినట్లు ప్రొఫెసర్ మీనన్ చెప్పారు. సహజ వనరులను సక్రంగా వినియోగించుకొంటున్న జపాన్ దేశాన్ని ఆదర్శంగా తీసుకొని మనదేశాన్నికూడా అభివృద్ధిచేయవల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా వుండగా ఆయన ఆత్మ జాతీయ భూభౌతిక పరిశోధనా కేంద్రం (ఎన్‌జిఆర్‌ఐ)లో టాటా ప్రాథమిక పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరిగే "దేశంలోని 30 సంవత్సరాల్లో శాస్త్రీయ బెలూన్లు" అనే సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ మీనన్ ప్రసంగిస్తూ దేశంలో శాస్త్రీయ బెలూన్లు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఎంతో సమయమును సైతం తీసుకుపోగల యుకి బెలూన్లు అభివృద్ధి చెందాయని దేశంలో మొట్టమొదటి బెలూన్ బొంబాయివద్ద 1843లో ప్రయోగించబడినదని హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో 1959లో బెలూను ప్రయోగం జరిగిందని శ్రీ మీనన్ తెలిపారు. రాకెట్ల ప్రయోగం పెరిగిపోయినప్పటికి బెలూన్లకున్న ప్రత్యేకత్వం మాత్రం చెక్కుచెదరలేదని ఆయన అన్నారు.

1961లో ఇండో-యు.ఎస్.ఎ. సంయుక్తంగా బెలూను పరిశ్రమను అభివృద్ధిలోకి తెచ్చారని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అణుశక్తి కమిషన్ వైర్మన్ శ్రీ డాక్టర్ పి.కె. అయ్యంగార్ మాట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాద్‌లో రెండురోజులపాటు జరిగే ఈ సదస్సులో గత 30 ఏండ్లుగా దేశంలో శాస్త్రీయ బెలూన్ల ప్రగతిని సమీక్షించడానికి మంచి అవకాశం లభించిందన్నారు.

కాగా రెండురోజులపాటు జరిగే ఈ సదస్సులో భారత దేశంతోపాటు రష్యా, అమెరికా, బ్రెజిల్, ఇండోనేషియ, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జపాన్ దేశాల 96 మంది ప్రతినిధులు పాల్గొనబోతున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు పెద్దకుట్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:

మతసామరస్యం చెడగొట్టి శ్రీ వి.పి. సింగ్ గద్దెను కాపాడడానికి వస్తున్న పెద్దకుట్రే వివాదాస్పద రామజన్మభూమిపై రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులని కాంగ్రెస్ సోమవారం విమర్శించింది. కాంగ్రెస్ కార్యవర్గం (సి.డబ్ల్యు.సి.) సమావేశపు తీర్మానంలో ఈ విమర్శలు చెలరేగాయి.

అయోధ్యలో వివాదాస్పదస్థలాన్ని స్వాధీనం చేసుకొవడం ద్వారా ఈ అంశంపై నెలగొంటున్న వికాభిప్రాయాన్ని ప్రభుత్వం మంటగలిపిందని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. జాతీయ సమగ్రతా మండలిలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం దేశాన్ని ముందుకు తోస్తోందని విమర్శించింది.

ఈ ఉత్తర్వును మొదట తిరస్కరించిన బి.జె.పి. దీనిని కొంతముందడుగు, అనుకూల పరిణామం, విజయం అంటూ నాల్కలు మార్చిందని ఆరోపించింది. బి.జె.పి. అసలు రంగు తెలుసుకోడానికి ఇంతకన్నా మంచి ఉదాహరణ అవసరం లేదని సి.డబ్ల్యు.సి. పేర్కొంది. పెరుగుతున్న వ్యతిరేకతకు భయపడి ప్రభుత్వం ఉత్తర్వునీ ఉపసంహరించుకొందని తీర్మానం విమర్శించింది. దీని కనుగుణంగా బి.జె.పి. కూడా తన బాణీ మారుస్తుందని ఆశ్చర్యం చెప్పింది.

దేశాన్ని పణంగాపెట్టి వి.పి.సింగ్ కుర్చీని కాపాడడానికి, ప్రభుత్వంలో బి.జె.పి. పట్టు కొనసాగించడానికి ఉద్దేశించినదే ఆర్డినెన్స్ అని పేర్కొంది. ఈ ఉత్తర్వు రామజన్మభూమిపై జాతీయ సమగ్రతామండలిలో తీసుకొన్న నిర్ణయాలతో కాక, వి.పి.సింగ్ ఆయన ప్రభుత్వం పదేపదే చెప్పిన వాటికి కూడా వ్యతిరేకమని సి. డబ్ల్యు.సి. తీర్మానం వ్యాఖ్యానించింది.

తనదైన తీరులో వి.పి.సింగ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వును సరైన ముందు సమాచారం లేకుండా ఒక్కసారి బయటపెట్టిందని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై వ్యతిరేకత ఉధృతమైనప్పుడు ఎటువంటి సంప్రదింపులు లేకుండా ప్రభుత్వం దానిని ఉపసంహరించిందని తీర్మానం విమర్శించింది. వివాదంలోని ప్రాథమికక్షేత్రాలే ఉత్తర్వును వ్యతిరేకించడం ఈ సందర్భంగా ఉటంకించింది. ఈ అంశంపై కాంగ్రెస్ చేసిన సూచనలకు అన్ని పక్షాల నుండి హర్షామోదాలు లభించాయని కాంగ్రెస్ పేర్కొంది. కోర్టు తీర్పును వ్యతిరేకించిన పక్షంలో చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ సూచించింది.

అది కూడా సాధ్యంకాకపోతే పరిష్కారం కుదిరేవరకు యథాస్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఉత్తర్వు కారణంగా ఈ రెండూ విలువలేనివయ్యాయని వ్యాఖ్యానించింది.

బి.జె.పి. ప్రభుత్వాల మధ్య కుదిరిన రహస్య అవగాహనలను బయటపెట్టి ఉత్తర్వులోదాక్కొన్న అంశాలను బయటపెట్టవలసిన అవసరాన్ని తీర్మానం నొక్కి చెప్పింది. ఈ ఉత్తర్వు ద్వారా 'రామ జన్మభూమి-బాబరీమసీదు' ల పేరిట కలహాలు, కట్టడాలపై సర్వహక్కులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొందని తీర్మానం పేర్కొంది.

ఉత్తర్వు ఆరోభాగంలోనే అసలు గందరగోళమంతా ఇమిడి ఉందని తీర్మానం వివరించింది. ఉత్తర్వు ద్వారా పొందిన స్థలాన్ని కేంద్రం ఈ సెక్షన్ కారణంగా ఎవరికైనా ఇవ్వగలుగుతుందని దానివల్ల వారే ఆ స్థలంపై చివరి హక్కుదారులు అవుతారని తీర్మానం వివరించింది.

కోర్టు తీర్పురాకుండాకాని, ఒక ఒప్పందం కుదరకుండా కాని ప్రభుత్వం స్వాధీనస్థలాన్ని ఎవరికైనా అప్పగిస్తుందా అన్నదే ప్రధాన ప్రశ్న అని వివరించింది.

కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:

రామజన్మభూమి-బాబరీమసీదు వివాదంపై జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పాల్గొనడానికి పార్టీ కార్యవర్గం సోమవారం అనుమతించింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షతన జరిగిన కార్యాచరణ సంఘ సమావేశంలో ఈమేరకు ఒక నిర్ణయం తీసుకొంది.

ఒక్కక్షణం

మహిళాకళాశాలకు ఉగ్రవాదులనిప్పు

శ్రీనగర్, అక్టోబర్ 22:

జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ వద్దగల ప్రభుత్వ మహిళా కళాశాలను గతరాత్రి ఉగ్రవాదులు తగులబెట్టారు. ఈ సంఘటనలో ఎవరూ గాయపడకపోయినప్పటికీ భవనం మాత్రం పూర్తిగా ధ్వంసమయింది.

అదిగారం నాటి బుడ్డా చౌక్ కాల్పులలో మరణించిన వ్యక్తి సోమవారం మరణించాడు. దీనితో ఈ సంఘటనలో మరణించినవారిసంఖ్య రెండుకుచేరుకుంది.

ఇదిలా ఉండగా ఉద్యోగుల సంయుక్త సంఘం లుపిచ్చిన సమ్మె నేటికి 38వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వకార్యాలయాల్లో పని స్తంభించిప

నంద్యాల ఆర్.డి.ఓ పై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

నంద్యాల, అక్టోబరు 22: నంద్యాల ఆర్.డి.ఓ ఇరువుతున్న అనేక అక్రమ లావాదేవీలపై వెంటనే న్యాయవిచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డగడ్డ శాసనసభ్యుడు శ్రీ భూమా వీరశేఖరరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు విలేఖరులకు తెలిపారు. ఈ విషయాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తనకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

నంద్యాల పట్టణంలో మే 1వ తేదీ జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో సర్వస్వం పోగొట్టుకొని నిరాశ్రయులైన అగ్ని బాధితులకు తరచూ అగ్నికి, నీటి ముంపుకు బాధితులవుతున్నవారికి సురక్షితమైన ప్రదేశంలో వారికి పక్కా గృహనిర్మాణం జరిపించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఉదారంగా పెద్ద మనసు చేసి నిర్ణయం తీసుకొని, నిర్వాశితుల కొరకు 30 ఎకరాల భూమిని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయమైతే బాగుండికాని ఆ భూముల కొనుగోలులో నంద్యాల ఆర్.డి.ఓ భూములు అమ్మినవారి నుండి పెద్ద ఎత్తులో కమీషన్లు తీసుకొని అక్రమాలకు పాల్పడినందువల్ల ప్రభుత్వ ధ్యేయమదైతే వుందో అది నెరవేరలేదని, ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు నిర్వాశితులై కొనుగోలు చేసిన భూములు ముంపుకు గురికావడంవల్ల ప్రభుత్వం వారికొరకు ఖర్చు చేసిన లక్షలాది రూపాయలు బురదలో పోసిన పన్నీరు కావడం జరిగిందని, భూమి వసికి రాకుండా పోవడమేకాక ప్రభుత్వ ఆశయం వమ్ము కావడం జరిగిందని తద్వారా ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు ఆర్డగడ్డ శాసనసభ్యుడు శ్రీ భూమాదిరశేఖరరెడ్డి తాను ముఖ్యమంత్రికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు శ్రీ భూమా వీరశేఖరరెడ్డి పేర్కొన్నారు.

ఇంతే కాకుండా నిత్యావసర డీలర్షిప్‌లకొరకు డీలర్ల నియామకంలో పేదింపులు అవినీతి చోటుచేసుకొన్నాయని కావున నంద్యాల ఆర్.డి.ఓ.ను నంద్యాలనుండి బదిలీచేసి వాటన్నిటిపై సమగ్ర విచారణ జరపాలని తద్వారా తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ శేఖరరెడ్డి ముఖ్యమంత్రిని తన ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.

రద్దుచేసిన బస్సులను మళ్లీనడపాలి

హైదరాబాద్, అక్టోబర్ 22: రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థకు అవసరమైన డీసెల్‌పై కేంద్రం విధించిన కోత కారణంగా ఇటీవల ఆర్.టి.సి. రద్దుచేసిన బస్సులను ఆయా రూట్లలో యథాధాదిగా నడపాలని సోషలిస్టు యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాశాఖ కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీసెల్ కొరత ఉన్నప్పటికీ ప్రైవేటు యాజమాన్యాలు బస్సులను, లారీలను ఎలా నడుపగలుగుతున్నారని అదే పద్ధతిని ఆర్.టి.సి. ఎందుకు అవలంభించటం లేదని ప్రశ్నించారు.

డీసెల్ కొరతను సాకుగా పెట్టుకుని ఆయా రూట్లలో కొన్ని ప్రైవేటువ్యక్తులకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంధనం ఆదాకు పాటించవలసిన అనేక విధానాలు ఉండగా సామాన్య ప్రజానీకానికి అవసరమైన ఆర్.టి.సి. బస్సులకు కోత విధించటం ప్రభుత్వం చేయవలసిన పనికాదనీ ఇది ఒకవిధంగా మామూలు ప్రజానీకం అవసరాలపైన గొడ్డలిపెట్టువంటిదని ఆయన అన్నారు. రద్దుచేసిన రూట్లలో బస్సులను వెంటనే పూర్తిస్థాయిలో నడపాలని కోరారు. (కం)

ఆసియాలో పెరుగనున్న చమురుకొరత

సింగపూర్, అక్టోబరు 22: చమురు ధర పెరగడం వల్ల, సరఫరాలు తగ్గడం వల్ల ఆసియాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలలో చమురు కొరత మరింత పెరిగే అవకాశముందని జకార్తాలో జరిగిన అంతర్జాతీయ ఇంధన సదస్సు హెచ్చరించింది.

ఇండోనేసియా పెట్రోలియమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఒపెక్ సభ్యదేశాలైన అల్జీరియా, ఇండోనేసియా, నైజీరియా, వెనిజులా పాల్గొన్నాయి. ఈ సదస్సు గురువారం ముగిసింది. ప్రపంచ చమురు మార్కెట్‌లో కొంత స్థిరత్వాన్ని తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలు తమ వంతు పాత్ర నిర్వహించడంలో విఫలమయ్యాయని సదస్సు విమర్శించింది.

ఆసియా గల్ఫ్ చమురుపై ఆధారపడడం 1985 లో తగ్గినప్పటికీ ఈ శతాబ్దం అంతానికి అది 60 శాతానికి పెరుగుతుందని భావిస్తున్నారు.

పశ్చిమాసియాలో నిరంతరం మారుతున్న రాజకీయ వాతావరణం ఆసియా దేశాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయని సదస్సులో పాల్గొన్న వారు అన్నారు.

చమురు డిమాండు జపాన్‌లోనే కాదు దక్షిణ కొరియా, తైవాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్, మలేసియా, థాయిలాండ్, ఇండోనేసియాలో కూడా పెరగనున్నదని, అదే సమయంలో ఆ ప్రాంతంలో చమురు నిల్వలు తగ్గుతాయని వారు తెలిపారు.

చమురు దిగుమతిపై ఆధారపడటం 13 శాతం నుంచి 25 శాతానికి పెరుగుతుందని సదస్సు తెలిపింది.

ఈ పరాధీనతను తగ్గించడానికి ఏకైక మార్గం బొగ్గు, సహజ వాయువు వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడటమేనని, పెసిఫిక్ ఆసియా ప్రాంతాల్లో ఆ వనరులు సమృద్ధిగా దొరుకుతాయని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐ.ఇ.ఎ.) తెలిపింది.

నిలకడలేని చమురు మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలు తమ వద్దనున్న చమురు నిల్వలను విడుదల చేయడం లేదని వారు విమర్శించారు. ప్రస్తుతం చమురు ధర భారత్ 40 డాలర్లకంటే కొంచం తక్కువగా వుంది.

పాశ్చాత్యదేశాలు తమ వద్దనున్న చమురు నిల్వలను విడుదల చేస్తే చమురు ధరలను అదుపు చేయవచ్చని ఇండోనేసియా ఇంధనం, గనులశాఖ మంత్రి గినంజార్ కర్తాసస్మితా తెలిపారు.

ప్రపంచం తిరోగమిస్తే తిరిగి కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని ఆయన తెలిపారు.

అసియా ముడిచమురు ఉత్పత్తి ప్రస్తుతం రోజుకు 60 లక్షల బారెల్స్ కాగా అది 1995 నాటికి 66 లక్షలకు పెరుగుతుందని, అయితే 2000 సంవత్సరం నాటికి అది 61 లక్షలకు పడిపోతుందని హవాయికి చెందిన 'తూర్పు-పశ్చిమ కేంద్రం' గణాంక వివరాలతో తెలియజేసింది.

చైనా, భారత్, ఆస్ట్రేలియాలు తాము ఉత్పత్తి చేసిన ప్రతి బారెల్‌ను వినియోగించుకుంటున్నాయని, ప్రస్తుతం చమురు ఎగుమతిదారులైన ఇండోనేసియా, మలేసియాలు శుద్ధి సామర్థ్యాన్ని పెంచుకుని తమ ముడి చమురును స్వదేశాల్లోనే వినియోగించాలని యోచిస్తున్నట్లు హవాయి కేంద్రం తెలిపింది.

మరో మాటలో చెప్పాలంటే ఆసియాలో పెరుగుతున్న డిమాండు ప్రపంచంలో చమురు ధరను పెంచుతుందని ఆ సంస్థ తెలిపింది. వచ్చేదశాబ్దంలో డిమాండు పెరగడం వల్ల పశ్చిమాసియా నుంచి ఆసియా చమురు దిగుమతులు ప్రతి ఐదు సంవత్సరాలకు రోజుకు పదిలక్షల బారెల్స్ పెరుగుతాయి.

ఆసియాలో చమురు నిక్షేపాలు చిన్నవని, వాటిని కనుగొనడానికి చాలా ఖర్చు పెట్టాలని ఆ సంస్థ తెలిపింది.

25న బంగారప్ప బలనిరూపణ

బెంగుళూరు, అక్టోబరు 22: కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బంగారప్ప శనివారం 25వ తేదీన రాష్ట్ర శాసనసభలో బలాన్ని నిరూపించుకుంటారు.

తమ మంత్రివర్గ తొలి సమావేశం అనంతరం శ్రీ బంగారప్ప శనివారం పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు. ఒకరోజుపాటు శాసనసభ సమావేశంలో తమ ప్రభుత్వం నిరూపించుకోగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీ బంగారప్ప 15రోజులలోపు శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోవాలని గవర్నర్ షరతు పెట్టారు.

తాను ఒకటి, రెండు రోజులలో కొత్త మంత్రులకు శాఖలను కేటాయించగలనని శ్రీ బంగారప్ప విలేఖరులకు తెలిపారు.

ఆదాయంరానిగ్రామాలను పంచాయతీలోకలుపుతాం

అల్వాల్, అక్టోబరు 22: అల్వాల్ మున్సిపల్ పరిధిలో ఆదాయం లభించని యాప్రాల్, కొంకూర్, తుర్కపల్లి గ్రామాలలో మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచాయతీలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరనున్నామని అల్వాల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్.పి.కనకరాజు తెలియజేశారు

ఈమేరకు వచ్చే మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి రాస్తామని ఆయన చెప్పారు.

అల్వాల్ మున్సిపాలిటీలో కలిపిన పై మూడు గ్రామాల నుండి ఆదాయం ఏమీ రాకపోగా, అతి తక్కువ ఆదాయం లభించే తమ మున్సిపల్ నిధులను ఆ గ్రామాలకు తరలించవలసి వస్తున్నదనీ, దాని మూలంగా మున్సిపల్ అభివృద్ధి కుంటుబడుతున్నదని చైర్మన్ తెలిపారు.(కం)

జగిత్యాలలోని పోలాస వ్యవసాయ పరిశోధనాకేంద్రంలో నిర్వహించిన రైతుదినోత్సవంలో పాల్గొన్న రైతులు.

సజావుగా రష్యా, అమెరికా సంబంధాలు

వాషింగ్టన్ అక్టోబరు 22: కువైట్‌పై ఇరాక్ దురాక్రమణ వంటి ప్రాంతీయ సంఘర్షణలు జరగకుండా నివారించటానికి తగిన పద్ధతులను సమిష్టిగా పరిశీలించగలిగే నిమిత్తం అమెరికా-సోవియట్ సహకారం విస్తృతం కావటం అనేది కొనసాగించాలని, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్ బేకర్, పిలుపునిచ్చారు.

అమెరికా-సోవియట్ సంబంధాల వ్యవహారాలను పునర్నిర్మించుకొని వున్న అమెరికన్ కమిటీ సమావేశంలో శ్రీ బేకర్ నిన్న మాట్లాడుతూ, ఇంధనం, పరిసరాల పరిరక్షణ, ఉగ్రవాద నిరోధం ప్రయివేటు గ్రూపుల మధ్య సంబంధాల విస్తరణ, యీ రంగాలలో, ఉభయ దేశాల మధ్య సహకారం పెంపొందాలని కోరారు.

ప్రారంభంలో తూర్పు యూరప్‌లో, ప్రజాస్వామ్యానికి అమెరికన్ ప్రయివేటు సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఉద్దేశించిన "సిటిజెన్స్ డెమొక్రసీకోర్" అనే పేరిటి కార్యక్రమంలో సోవియట్ యూనియన్‌ను కూడా, అమెరికా చేర్చగలదని శ్రీ బేకర్ యీ సందర్భంలో వక్కాణించారు.

ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిపోయినట్లే గనుక, అమెరికా, సోవియట్ యూనియన్ పరస్పర ప్రయోజన మార్గాలు అనుసరించాలి "మన (అనగా సోవియట్, అమెరికన్) సంబంధాలు చాలా ఇతర దేశాలతో అమెరికాకు వున్న సంబంధాలు మాదిరిగా కావాలి" అని శ్రీ బేకర్ పేర్కొన్నారు.

అమెరికా సోవియట్ సంబంధాలలో సహకారం ఆదర్శ సూత్రం కావాలి. భేదాలనేవి కేవలం నిర్దిష్టమైన వివాదాలకు మాత్రమే పరిమితం కావాలి, అని, ఆయన పేర్కొన్నారు. "మామూలు సంబంధాల పరిస్థితి, ఇంకా చెప్పాలి అంటే, నిజమైన భాగస్వామ్యమే మనకు అంటే అమెరికా సోవియట్ యూనియన్‌లకు అందుబాటు కావాలి" అని అమెరికా విదేశాంగ మంత్రి ఉద్ఘాటించారు.

సోవియట్ ప్రజలు ఇటీవల పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించి, యీ శీతాకాలంలో, వారి ఇబ్బందులు ఉధృతం అయితే సోవియట్ యూనియన్ ప్రజలకు సహాయపడే మార్గాలను అమెరికా, తదితర పాశ్చాత్య దేశాలు పరిశీలిస్తున్నవి" అని శ్రీ బేకర్ వక్కాణించారు.

పాతచిత్రాలకు భద్రత

విజయవాడ, అక్టోబరు 22: (నవవార్త): భావితరాల కోసం పాతచలన చిత్రాలను భద్రపరచాల్సిన అవసరం వుందని, పూనేలోని నేషనల్ ఫిల్మ్ ఆర్కివ్ డైరెక్టరు శ్రీ పి.కె. నాయర్ అన్నారు.

జాతీయ ఫిల్మ్ సొసైటీల సమాఖ్య 30వ వార్షికోత్సవాల సందర్భంగా విజయవాడ ఫిల్మ్ సొసైటీ అదివారం నవరంగ్ థియేటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశంలో సమాఖ్య 30వ వార్షికోత్సవం జరగడం విజయవాడలో రెండవదని అన్నారు. సొసైటీలో ప్రదర్శించే చిత్రాలలో ఇకనుంచి పాతచిత్రాల్ని కూడా ప్రదర్శించే ఏర్పాట్లు చేయగలమని ఆయన అన్నారు.

కార్యక్రమానికి సబ్ కలెక్టర్, వి.ఫ.సా అధ్యక్షులు శ్రీ ఆదిత్యనాథ్ దాస్ అధ్యక్షత వహించారు.

భారత ఫిల్మ్ సొసైటీల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ.వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ థియేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం ఉండాలని అన్నారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. సమాఖ్య ప్రాంతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ ఆర్.కె. పాల్, వి.ఫ.సా. గౌరవ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్.వి. భూపాల్ ప్రసాద్ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి శ్రీ టి. కళ్యాణరామన్ తదితరులు ప్రసంగించారు

అనంతరం 'మాన్ ఆఫ్ మార్బుల్' అనే చిత్ర ప్రదర్శన జరిగింది.

బాబ్రీమసీదుప్రాంతాన్ని సందర్శించిన ములాయమ్

అయోధ్య, అక్టోబరు 22: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ ముందుగా తెలిసి రచకుండానే రామజన్మభూమి- బాబ్రీ మసీదు ప్రాంతాన్ని సందర్శించారు.

ముఖ్యమంత్రి సందర్శన గురించి జిల్లా మేజిస్ట్రేట్‌ను విలేఖర్లు ప్రశ్నించినప్పుడు ఆయన జవాబు చెప్పకుండా వెళ్లిపోయారు.

మెడికల్ డైరెక్టరేట్ స్టాఫ్ సభ్యుల ధర్నా

హైదరాబాద్, అక్టోబరు 22: వైద్య ఆరోగ్య డైరెక్టరేట్‌లో 45 గెడిటెడ్ ఉద్యోగాలకు ఇంతవరకు ఎవరినీ నియామకం చేయనందుకు నిరసనగా 500 మంది ఉద్యోగులు 17 నుంచి ధర్నా సాగిస్తున్నారు.

రెండో పెళ్లితో జైలుపాలు

నగరం, అక్టోబరు 22: (నవవార్త) : భార్య అనుమతి లేకుండా రెండవ పెళ్లి చేసుకున్న వేరానికి రాజోలు శివారు పడమట బంధవరానికి చెందిన వీరంకి శేషగిరిరావుకు అతని రెండవ భార్య బి. పద్మకు రెండు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, రెండువేల రూపాయల జరిమానా విధిస్తూ రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.ఆర్.కె. జాన్ తీర్పు చెప్పారు.

తన భర్త తనకు తెలియకుండా అడవులదీవి సత్యసాయిరావు స్వామి గుడిలో రమణమ్మను పెళ్లి చేసుకున్నాడని శ్రీమతి వీరంకి సామ్రాజ్యం కేసు దాఖలు చేసింది. రెండవ పెళ్లికి సహకరించిన వీరంకి సుబ్బారావు, వీరంకి ఎల్లమ్మ, వీరంకి అంజయ్య, వీరంకి నాగేంద్రం, తాడేపల్లి రామమ్మ, సాగోలు మందమ్మ, వాకా వెంకోటరత్నంలకు ఒక్కొక్కరికి ఒక సంవత్సర కఠిన కారాగారశిక్ష, వెయ్యిరూపాయల జరిమానా విధించారు. తీర్పుకు తరవున న్యాయవాది శ్రీ ఆరేపల్లి మధుసూదనరావు కేసు వాదించారు.

ఎ.పి.పి.ఎస్.సి. పనితీరుపై విమర్శ

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వివిధ ఉద్యోగాల ఎంపికలో తీవ్ర జాప్యం చేస్తూ నిరుద్యోగులను నిరాశ నిస్పృహలకు గురిచేస్తున్నదని గుంటూరు జిల్లా పెనుకబడిన తరగతుల యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ కారంకి వెంకట శివనారాయణ గౌడ్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

1985 నాటి సర్వీస్ కమీషన్ గ్రూప్-2 ఎ రిక్రూట్‌మెంట్‌ను పూర్తి చేయడానికి అయిదు సంవత్సరాలు పట్టిందని ఆయన విమర్శించారు. ఉద్యోగాలకై వెంపర్లాడుతున్న లక్షలాది నిరుద్యోగ యువతీ యువకులు సర్వీస్ కమీషన్ పరీక్షలకు హాజరై ఎంతకురాని ఫలితాలకోసం ఆశ, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని శ్రీ గౌడ్ పేర్కొన్నారు.

హై టెన్షన్ వైర్లతో అపాయానికిదగ్గరున్న హౌసింగ్ బోర్డు ప్రజలు

మౌలాలీ, అక్టోబర్ 22: కాప్ర మునిసిపల్ పరిధిలోని మౌలాలీ హౌసింగ్ బోర్డులోని ప్రధానరహదారిపిడుగా భూమికి దగ్గరగావున్న విద్యుత్ హైటెన్షన్ లైన్ల వల్ల స్థానిక ప్రజలు ప్రమాదాలకు, ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేశారు.

ఈ ప్రాంతంలో హైటెన్షన్ విద్యుత్ లైన్లను ఏర్పాటుచేయటంలో అవలంభించిన నిబంధనలను పాటించలేదని ప్రజలు తెలియజేశారు. దానివల్ల కొన్నిచోట్ల హైటెన్షన్ విద్యుత్ సరఫరా ప్రసారం చేసేవైర్లు, డొమెస్టిక్ విద్యుత్ సరఫరా చేసే వైర్లకు తాకటంవల్ల మంటలు రేగుతున్నాయని చెప్పారు. ఈదురుగాలి, వర్షాలుపడిన సమయాలలో ఈ సంఘటనలు అధికంగా జరుగుచున్నాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తంచేశారు. వైర్లు కలిసే సమయాలలో ఇండ్లలోని మీటర్లు కాలిపోవటం జరుగుచున్నదని చెప్పారు. హైటెన్షన్ వైర్లు బిగించిన స్తంభాలకు, డొమెస్టిక్ సరఫరాచేసే స్తంభాలకు మధ్య ఉండవలసిన దూరం ఉండకపోవటంతో ఏ నిముషంలో ఏమి జరుగుతుందోనని ప్రజలు భయపడుచున్నారు.

రాష్ట్ర విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు వెంటనే తగినచర్యలు తీసుకుని ఈ ప్రాంతాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. (కం)

స్పెషల్ టీచర్లను ఒకేసారి రెగ్యులరైజ్ చేయాలి

అదోని, అక్టోబరు 22: ఆదోని మసూదియా అరాబిక్ హైస్కూలులో జరిగిన ఎ.పి. టీచర్స్ ఫెడరేషన్ జోనల్ సమావేశమందు వక్తలందరూ స్పెషల్ టీచర్లనందరిని ఒకేసారి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. సభకు వై.ఎం.కె. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ ఎస్.ఎం. బసవరాజు అధ్యక్షత వహించారు. ఎ.పి.టి.ఎఫ్. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ రాచంరెడ్డి వెంకటరాముడు మాట్లాడుతూ ఉపాధ్యాయవర్గంలో బాధితులు స్పెషల్ టీచర్లేనని, వారికి సమానమైన పనికి సమానవేతనాలు ఇవ్వకపోతే విద్యారంగం బాగుపడదని, నిరక్షరాస్యతలో అగ్రతాంబూలం వహించిన ఆం.ప్రలో పేలాది ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా స్పెషల్ టీచర్లను నియామకం చేసి వారితో వెట్టిచాకిరి చేయించడం జరుగుతుందని ఆయన విమర్శించారు.

పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీ కె.మహమ్మద్ గౌస్, శ్రీమతి ఎస్.సావిత్రి, శ్రీ ప్రసాద్, శ్రీ గోవిందరాజులు శ్రీ ఎస్. తిప్పయ్య, ఆదోని పట్టణశాఖాధ్యక్షులు శ్రీ బి.ఎల్లప్ప, శ్రీ జి.పి.మద్దికేరప్ప ప్రసంగించారు.

శ్రీ బాలనుబ్బారెడ్డి వందనసమర్పణ గావించారు. (కం)

మా వాహనాలకు పని కల్పించండి

తుంగతుర్తి, అక్టోబరు 22: స్వయం ఉపాధి పథకం క్రింద పొందిన వాహనాలు అడ్డెకు తిప్పలేకపోవడంతో చేసిన అప్పులు తీరటంలేదని వాహన డ్రైవర్లు వాపోతున్నారు.

హరిజన సహకారసంఘం 1988లో ఆల్విన్ నిస్సాన్ వాహనాల్ని ఋణంగా మంజూరుచేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువుల్ని చేరవేయడానికి మాత్రమే వాటిని వినియోగిస్తున్నారు. ఈ రవాణాకు ప్రభుత్వం కేవలం 2పేలు అద్దె చెల్లిస్తుంది. వారం రోజులు మాత్రమే పని వుంటుంది. మిగతారోజుల్లో పనిలేక వాహనాల్ని నిరుపయోగంగా ఉంచుకోవలసి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వాహనాల్ని ప్రైవేట్ అవసరాలకు బాడుగలకు తిప్పికునే సౌకర్యం కల్పించవలసినదిగా వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

టెలిఫోన్లపనితీరుపై శాసనసభ్యునిఅసంతృప్తి

నంద్యాల, అక్టోబరు 22: నంద్యాల్లో గత కొన్ని నెలలుగా టెలిఫోన్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయిందని, నంద్యాలలో అసలు టెలిఫోన్ డిపార్టుమెంట్ పని చేస్తున్నదా? లేదా? అనే అనుమానం తనకు కలుగుతున్నదని నంద్యాల శాసనసభ్యుడు శ్రీ వి.రామనాథరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లగిశెట్టి సుబ్బగురుమూర్తి ఈనెల 18వ తేదీ ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో టెలిఫోన్ల పనితీరుపై తమ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

నంద్యాల పట్టణంలో 15 నుండి 20 రోజుల వరకు టెలిఫోన్లు పనిచేయడంలేదని టెలిఫోన్ల పరిస్థితి దైవాధీనం సర్వీసుగా వుందని అవి ఎప్పుడు పని చేస్తాయో ఎప్పుడు 'డెడ్' అయిపోతాయో తమకు అర్థంకావడంలేదని వారు అన్నారు.

ఒకరోజు టెలిఫోన్‌బిల్లు ఆలస్యంగా చెల్లిస్తే వినియోగదారుని టెలిఫోన్ కనెక్షన్ తొలగించడమేకాకుండా ఆలస్యం రుసుముక్రింద వినియోగదారులనుండి వందరూపాయలు పెనాల్టీ వసూలు చేస్తున్నారని, కాని నెలలో 20 రోజులు ఫోన్ పని చేయకపోతే ఫోన్ రెంట్ చెల్లించకపోతే టెలిఫోన్ డిపార్టుమెంట్ ఊరుకుంటుందా అని వారు ప్రశ్నించారు. టెలిఫోన్ ఒకదేశ అభివృద్ధికొద్ది నెలలో 10 రోజులు పనిచేసినా ఎక్కువశాతం 'రాంగ్ నంబర్లు' రావడంలాంటి సరిపోతున్నదని వారు ఆరోపించారు. టెలిఫోన్స్ పని చేయనప్పుడు సంబంధిత అధికారులైన ఎస్.డి.ఓ.కి తదితర అధికారులకు తెలిపినా వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కంప్లయింట్ నెంబరు 2555కు ఫోన్ చేస్తే సరియైన సమాధానం చెప్పడంలేదని వారు ఆరోపించారు.

ప్రశాంతంగా ముగిసిన అద్వానీ ధన్‌బాద్ రథయాత్ర

ధన్‌బాద్, అక్టోబరు 22: బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ నిర్వహిస్తున్న రథయాత్ర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ధన్‌బాద్‌లో ప్రశాంతంగా ముగిసింది. శ్రీ అద్వానీ రామరథం ఇక్కడ నుండి బాకారో చేరుకున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నారు.

అనేక ప్రాంతాల్లో శ్రీ అద్వానీ రథయాత్ర కారణంగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ దక్షిణ బీహార్‌లోని గిరిజన ప్రాంతం, బొగ్గు క్షేత్రం అయిన ఈ ప్రాంతంలో రథయాత్ర ప్రశాంతంగా జరిగిపోయింది. సంఘర్షణలు చెలరేగగలవనే ఉద్దేశ్యంతో ఇక్కడ ముమ్మరమైన భద్రతా ఏర్పాట్లు చేసారు. కీలక ప్రాంతాల్లో సరిపొద్దు భద్రతాధికారి, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం, బీహార్ మిలిటరీ పోలీసు ధనాతికి చెందిన పారా మిలిటరీ సిబ్బందిని నియమించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

డాక్టర్ భవాని - సప్తగిరి,సత్యం, ప్రశాంత్,గంగ,అమరావతి,మేనక, ద్వారకామాయి,శ్రీరమణ,సురేష్, షాడియేటర్,సంధ్యార్త, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్), శ్రీనివాస(రామచంద్రాపురం)
ఇంటింటిదీపావళి - తారకరామ, శోభన,వెంకటాద్రి,శ్రీదేవి
పాపకోసం - శాంతి,మనోహర్,మీరా, రాజాడీలక్స్,సుష్మ,నవరంగ్, రామచంద్ర,కోణార్క,శీష్‌మహల్, గోకుల్,జ్యోతి(రామచంద్రాపురం)
పద్మావతికళ్యాణం - వెంకటేశ,అంజలి, మీరాడీలక్స్,రాఘవేంద్ర, ఆరాధన,రాజధాని,లక్ష్మీకళ
మలుపు - దీపక్, గీత(రామచంద్రాపురం)
లక్ష్మీదుర్గ - సంధ్య35
పుట్టింటిపట్టుచీర - ఓడియన్
నవయుగం - సుదర్శన్35, శ్రీనివాస(ఉప్పల్)
అల్లుడుగారు - సుభాష్
బాలచంద్రుడు - అప్సర
సాహసమట్టం - తారకరామ
భొబ్బిలిరాజా - సుదర్శన్70, రాజేశ్వర్, రామ్
మామాశ్రీ - శ్రీనివాస,రాధిక
కొడమసింహం - దేవి70
మగాడు - సంధ్య70
పున్నమినాగు - జియా(మల్లేపల్లి)
జగదేకవీరుడుఅతిలోకసుందరి- స్వాప్నిక
కొండవీటిదొంగ - బాలాజి
20వ శతాబ్దం - విజయలక్ష్మి
ముద్దులమేనల్లుడు - యశోధర
సీతాకోకచిలుకలు - లైట్‌హౌస్

హిందీ

జమాయిరాజా - రామకృష్ణ35, మంజు,శ్యామ్,మిలన్, తిరుమల,విమల్,షమ
అగ్నికాల్ - పరమేశ్వరి, అజంతా,సూరజ్
ప్రతిబంధ్ - రామకృష్ణ70,నటరాజ్
డాగ్ - జమ్బుల్
ఆషిఖి - వెంకటరమణ
ఘాయల్ - సంతోష్
దిల్ - సప్న,అల్కా,నర్తకి
సైలాబ్ - శివ
వాన్ - లత
ఆన్ - ప్యాలెస్
పాప్‌కిదునియా - మహేశ్వరి
ఇల్జామ్ - యాదగిరి
జిందగాని - రీగల్

ఇంగ్లీషు

దిమార్నింగ్ అవ్టర్ - స్కైలైన్, లాంచా,కమల్
రెయిన్‌మాన్ - సంగీత్ 70
షాపోలిన్ టెంపుల్ - షాలిమార్
దిమాన్‌విత్ దిగోల్డెన్‌గన్ - సూర్య70
షాపోలిన్ వెర్సస్‌నింజా- ఆనంద్
దిబల్లాడ్ ఆఫ్‌నరయము - సూర్య35
ప్రేయర్ ఫర్ దిడైయింగ్ - కుమార్70
హాట్ ఫర్ స్టూల్ - స్టైలింగ్, రాజ్యలక్ష్మి(ఉప్పల్)
బెడ్‌రూమ్"ఎ"స్ - పద్మావతి

ఉదయంఆటలు

తెలుగు

పద్మావతికళ్యాణం - సుభాష్,సురేష్
డాక్టర్‌భవాని - సుహేశ్వరి, రామకృష్ణ35
బాలచంద్రుడు - మనోహర్
మామాశ్రీ - సంధ్య70
పుట్టింటిపట్టుచీర - నటరాజ్, మేనక, వెంకటాద్రి
నవయుగం - సీపక్,ప్రశాంత్
మధురమీనాక్షి - రామచంద్ర
పాపకోసం - సుదర్శన్35
మలుపు - సంధ్య35,అంజలి
జగదేకవీరుడుఅతిలోకసుందరి-ఓడియన్, వెంకటరమణ
అల్లుడుగారు - శాంతి,కోణార్క
ఇంటింటిదీపావళి- సప్తగిరి,అజంతా
అంజలి - మంజు
కన్యదానం - విమల్
భొబ్బిలిరాజా - అమరావతి, రాఘవేంద్ర, సత్యం
ఇద్దరూఅసాధ్యులే - బాలాజి
లక్ష్మీదుర్గ - శ్రీనివాస,రాజేశ్వర్
మైడియర్ మార్తాండ - పరమేశ్వరి

హిందీ

డాగ్ - శోభన
ప్రతిబంధ్ - కుమార్70,దేవి70
అగ్నికాల్ - సప్న
ఆషిఖి - ఆనంద్
శేషనాగ్ - సంతోష్
ఇన్సాఫ్‌కాతరాజు - రాజాడీలక్స్

ఇంగ్లీషు

లాసెస్ - సంగీత్70

అనంతపురం జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ బహావుద్దీన్

కాంగ్రెస్ కార్యదర్శిగా బహావుద్దీన్

అనంతపురం, అక్టోబరు 22: అనంతపురంజిల్లా యువజనకాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శిగా శ్రీ కె.ఎస్.ఎస్.ఎం. బహావుద్దీన్‌ను రాష్ట్ర యువజనకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి.సుధీర

'రాజీపడి ఇరాక్‌ను మన్నించం'

బుష్ స్పష్టీకరణ

వాషింగ్‌టన్, అక్టోబరు 22: కువాయిట్‌పై ఇరాక్ జరిపిన దురాక్రమణ 'ఏదో ఒకటి రాజీ కుదుర్చుకొని మన్నించటం జరుగదని అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జి బుష్ పేర్కొన్నారు.

ఇటాలియన్- అమెరికన్ నాయకులతో సమావేశం సందర్భంగా శ్రీ బుష్ పైవిషయం చెప్పారు. ఆ తర్వాత ఆయన ఇరాక్‌కు సోవియెట్ నేత గోర్బచేవ్ దూతను కూడా కలుసుకున్నారు.

ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ నుంచి ఏ సందేశాన్ని తాము తీసుకురాలేదని, సోవియెట్ రాయబారి శ్రీ ఎవ్‌జెనీ ప్రిమకోవ్ చెప్పారు. శ్రీ బుష్‌తోనూ, ఆయన సలహా దార్లతోను, వైట్‌హౌస్‌లో, శ్రీ ప్రిమకోవ్ సంభాషణలు జరిపారు. విదేశాంగమంత్రి శ్రీ జేమ్స్ ఎ. బేకర్ కూడా ఉన్న ఆ సమావేశం వివరాల గురించి మాత్రం ఎవరూ ఏమీ వెల్లడించలేదు.

'నేను వార్తాహరుడను కాదు. కాబట్టి శ్రీ సద్దాం హుస్సేన్‌నుంచి, నేను అందించే సందేశం నా వద్ద ఏమీ లేదు' అని శ్రీ హుస్సేన్ నుంచి ఏమయినా సందేశం తెచ్చారా అని అడిగిన పత్రికల వారికి శ్రీ ప్రిమకోవ్ స్పష్టీకరించారు. అయితే, శ్రీ గోర్బచేవ్ నుంచి ఏమయినా తెచ్చారా? అని అడగ్గా శ్రీ ప్రిమకోవ్ 'అవును, సంభాషణలు' అని అన్నారు.

ఇటాలియన్- అమెరికన్ నాయకులతో సమావేశంలో శ్రీ బుష్ ఇట్లా అన్నారు.

'ఏదో రాజీ చేసుకొని, సద్దాం ఆక్రమణ చర్యను మన్నించే ప్రశ్నే లేదు. నేను తొలి దఫా సైనికులను పంపిన రోజు ఎంత కృతనిశ్చయం వున్నానో, ఇప్పుడూ అదే కృతనిశ్చయంతో ఉన్నా. కువాయిట్ సంక్షోభం హుస్సేన్‌ను పూర్తిగా తొలగించి వూరుకోవటం ద్వారా హుస్సేన్‌ను మన్నించటం జరుగదు. కువాయిట్‌లో న్యాయం, చట్టబద్ధమైన పరిపాలకులను పునః ప్రతిష్ఠించకుండా వుండడం కూడా జరుగదు.

ముఖ్యమైన అంశం ఏమిటీ అంటే సద్దాం హుస్సేన్ స్థిరోపచా పరదోపచా అన్నట్టు తిష్ఠవేసి వుండటం అనేది అనుమతించబడదు?

కువాయిట్ నుంచి సేనలను ఇరాకీ సేత ఉపసంహరించుకోవాల్సిన్దిగా ఆయనకు (అంటే శ్రీ సద్దాం హుస్సేన్‌కు) ప్రతిపలం ముట్టచెప్పే ఒప్పందం ఏదీ కుదుర్చుకోటం జరుగదని, శ్రీ బేకర్‌ను కలుసుకున్న దరిమిలా, సోవియెట్ దూత శ్రీ ప్రిమకోవ్ చెప్పారు.

'సైనిక సంఘర్షణలు తలెత్తకుండా నివారించాలి. అయితే, జరిపిన చర్యలను, ఇరాక్‌కు ఏదో లాభం చేకూర్చలం అనేది జరుగదు' అని, ఆయన స్పష్టం చేశారు.

శ్రీ ప్రిమ్‌కోవ్, శ్రీ బేకర్‌ను కలిసిన మాట హస్తవమేనాని, కొత్త విషయం ఏదీ లేదని, అమెరికన్ అధికార్లు చెప్పారు.

ఇరాక్ 'కువాయిట్‌ను విధ్వంసం, విచ్ఛిన్నం చేసినద'ని, శ్రీ బేకర్ పునరుద్ఘాటించారు.

అందుకు ఇరాక్ నుంచి పరిహారం రాబట్టాలనే ప్రతిపాదన ఒకటి మిగతా ప్రతిపాదనలతో పాటు, పరిశీలనలో వుంది. యుద్ధ నేరస్థునిగా శ్రీ సద్దాంపై అంతర్జాతీయ విచారణ జరపాలనే అంశం కూడా పరిశీలిస్తున్నారు.

వివాదాస్పద స్థలంలో పూజలు చేసుకోవచ్చు

న్యూఢిల్లీ, అక్టోబరు 22: రామజన్మభూమి- బాబ్రీ మసీదు వివాదాస్పద స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు శుక్రవారం రాత్రి జారీ చేసిన ఆర్డినెన్స్ తదనంతర చర్యలలో భాగంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల వ్యవహారాలను చూసే వ్యక్తిగా ఫైజాబాద్ డివిజనల్ కమిషనర్ శ్రీ మధుకర్‌గుప్తాను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

స్వాధీనం చేసుకున్నంత మాత్రాన వివాదాస్పద స్థలంలో ప్రార్థనలు, పూజలు చేసుకునే హక్కునకు ఆటంకం ఏర్పడదని అధికార ప్రతినిధి వివరించారు. ఇందుకు సంబంధించిన అంశాలను ఆర్డినెన్స్‌లోని ఏడవ సెక్షన్‌లో పొందుపరిచామని అధికారప్రతినిధి చెప్పారు. త్వరితంగా విచారణ జరిపి తీర్పు చెప్పేందుకు వీలుగా వివాదాలను సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి త్వరలో నివేదించగలరని ఆయన తెలిపారు. కేసు విచారణకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. వివాదాస్పద స్థలం స్వాధీనానికి సంబంధించి జారీ చేసిన ఉత్తర్వులలోబాటు రాజకీయ పరిష్కారం సాధించేందుకు ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్, ఆయన మంత్రివర్గ సహచరులు సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. సామరస్య పరిష్కారాన్ని సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించేందుకు ఈనెల 22న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రధానమంత్రి ఏర్పాటు చేశారు. అదేరోజు మధ్యాహ్నం పాలంటరీ సంస్థల ప్రతినిధులను, మేధావులను కలుసుకుని వారి అభిప్రాయాలను కూడా ప్రధానమంత్రి తెలుసుకుంటారు. మత నాయకులతో ప్రధానమంత్రితోబాటు హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ సుబోద్ కాంత్ సహాయ్ కూడ చర్చలను కొనసాగించారు.

ప్రస్తుతానికి ఇదే ఉత్తమ పరిష్కారం

న్యూఢిల్లీ, అక్టోబరు 22: రామజన్మభూమి- బాబ్రీమసీదు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం రూపొందించిన త్రిసూత్ర పథకం పట్ల మాజీ ఉపప్రధానమంత్రి శ్రీ దేవీలాల్ హర్షం ప్రకటించారు. అయోధ్య వివాదానికి ఇప్పటికి సాధ్యమైన ఉత్తమ పరిష్కారం ఇదేనని శ్రీ దేవీలాల్ అభిప్రాయపడ్డారు.

ఈ రాజీ సూత్రానికి లోబడ్డాటును అందించాలని అన్ని పక్షాలవారికి శ్రీ దేవీలాల్ విజ్ఞప్తి చేశారు.

అరుగురు ముస్లిం మేధావులు కూడా ఈ పరిష్కారంపట్ల హర్షం ప్రకటిస్తూ ఇది అపూర్వమైనదని పేర్కొన్నారు. మౌలానా అబ్దుల్ హసన్ అలీ నక్వీ, మౌలానా హమీదుద్దీన్, మౌలానా సలంక్యాస్సీ తదితరులు ఒక ప్రకటన చేస్తూ సంప్రదింపుల ద్వారా మాత్రమే వివాదం పరిష్కారం కావలసి ఉన్నదని పేర్కొన్నారు. ఈ అభిప్రాయాన్ని సాధించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆర్డినెన్స్ వ్యక్తం చేస్తున్నదని వారు పేర్కొన్నారు.

ముఖ్యమైన పరిణామం

లక్నో, అక్టోబరు 21: అయోధ్యలో వివాదాస్పద ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలని, హైకోర్టు ముందున్న కేసులను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ముఖ్యమైన పరిణామమని వృద్ధ కమ్యూనిస్టు నాయకులు శ్రీ జడ్.ఎ. అహ్మద్ అభివర్ణించారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలను సడలించేందుకు ప్రభుత్వ నిర్ణయం ప్రాతిపదికా వుండగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అలాగే అఖిల భారత షియా ముస్లింల సంఘం అధ్యక్షులు శ్రీ అక్బర్ వజీహుల్ హసన్ మరొక ప్రకటన చేస్తూ ప్రభుత్వ నిర్ణయం సహేతుకమైనదేనని చెప్పారు. మత సామరస్యతను పెంపొందించేందుకు ఈ చర్య దోహదం చేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న అరెస్టులు

వివాద పరిష్కారానికి కేంద్రం రూపొందించిన త్రిసూత్ర పథకంతో నిమిత్తం లేకుండా బి. జె.పి., విశ్వ హిందూ పరిషత్, బజ్రంగ్‌దల్, శివసేన కార్యకర్తల అరెస్టులను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉన్నది. ఇప్పటి వరకు మొత్తం 15వేల మందిని అరెస్టు చేశారు. తాజాగా అరెస్టయిన వారిలో బి.జె.పి. శాసనసభ్యుడు శ్రీ మస్తరామ్ ఉన్నారు. కాగా రాష్ట్ర రాజధాని లక్నోలో అన్ని విద్యా సంస్థలను నవంబర్ రెండవ తేది వరకు మూసివేశారు.

రామాంతపూర్‌లో రైస్‌మిల్లుల కాలుష్యం ఆపాలి

ఉప్పల్, అక్టోబరు 22: స్థానిక రైలుమిల్లుల వల్ల కాలుష్యం ఏర్పడుతోందని, రామాంతపూర్ పరిధిలో గల శారదానగర్ నివాసులు తెలియపరిచారు.

గాలి పీచినప్పుడల్లా మిల్లులోని వడ్లపొట్టు ఎగిరి కాలనీ సర్వత్రా వ్యాపించి కాలుష్యానికి కారణమౌతోందని, మిల్లు యజమానులకు ఎన్నిసార్లు తెలియపరిచినా పట్టించుకోవడంలేదని, ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి కూడా తెచ్చినా లాభం లేకపోయిందని స్థానికులు ఆరోపించారు. ఈ నిర్లక్ష్యానికి కారణమేమిటో బోధపడడంలేదని వారు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఈ కాలుష్య నివారణకు సత్వరచర్యలు తీసుకొని ప్రజలకు తోడ్పడాలని అధికారులను స్థానికులు కోరారు.

యూనివర్శిటీలలో రాజకీయాలు

హైదరాబాద్, అక్టోబరు 22: రాష్ట్రంలోని ఆరు ప్రధాన యూనివర్శిటీలలో మార్పుల పేరుతో రాజకీయాలను జొప్పించడం శోచనీయమని అ.భా. విద్యార్థి సమాఖ్య రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ మదన్ ఒక ప్రకటనలో తెలిపారు. "యూనివర్శిటీల్లో ఏర్పాటుచేసిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను రద్దుచేసి దానిస్థానే పాలకమండలి ఏర్పాటుచేసి రిజిస్ట్రార్‌ను ఇష్టమొచ్చినప్పుడు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. తమ తమ రాజకీయాలకు వత్తాసు పలకని రిజిస్ట్రార్‌ను తొలగించవచ్చు. తమ కిష్టమైనవారిని నియమించవచ్చు. ఇది యూనివర్శిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడమే అవుతుంది. సెనేట్ సిండికేట్‌లకు ఎన్నికలు జరపాలని గతం నుంచి సమాఖ్య ఆందోళన చేస్తున్నది. కాని ప్రభుత్వం నామినేట్ పద్ధతిని అనుసరిస్తున్నది. వెంటనే సెనెట్ సిండికేట్లకు ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరపాలని నామినేట్ పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రప్రభుత్వం చేసిన అప్రజాస్వామ్య నిర్ణయాలను విరమించుకోవాలి" అని ఈ ప్రకటనలో వివరించారు.

విజ్ఞానజగత్తులో బొమ్మలఅవసరం

హైదరాబాద్, అక్టోబరు 22: దినదినం సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి బొమ్మల అవసరం ఎంతైనా ఉందని పశ్చిమజర్మనీకి చెందిన ప్రొఫెసర్ డబ్ల్యు.బర్గర్ చెప్పారు.

రాజధాని నగరంలోని అదర్శనగర్‌లో స్థాపించిన బి.ఫం.బిర్లా సైన్స్ సెంటర్‌లో 2 రోజులపాటు ఏర్పాటుచేసిన బొమ్మల విజ్ఞానశాస్త్రం "టాయ్స్ అండ్ ది సైన్స్" అనే అంశం మీద ప్రసంగిస్తూ ప్రొ.బర్గర్ పైవిధంగా చెప్పారు.

బిర్లా సైన్స్ సెంటర్‌లోనున్న రామన్ రూమ్‌లో ఈ చర్చా గోష్ఠి జరిగింది. సమావేశానికి నగరంలోని వివిధ సాంకేతిక రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరైనారు.(కం)

రైల్వేరిజర్వేషన్ సౌకర్యాల పెంపుదల

సికింద్రాబాద్, అక్టోబరు 22: సికింద్రాబాద్ రైల్వే రిజర్వేషన్ కార్యాలయంలో ప్రయాణీకుల సమస్య అను పరిష్కరించి మెరుగైన నిరీతిలో సౌకర్యాలు కల్పించటానికి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ పరిధి ఇచ్చారని దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజరయినా ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. సుందరేశన్ తెలిపారు.

"కార్పోరేట్ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్" నిర్వహించిన ఒక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు.

రిజర్వేషన్ కార్యాలయంలో నిబంధనల మేరకు రాత్రి 8 గంటల వరకు టికెట్లు ఇవ్వటంవల్ల ఆ తరువాత వచ్చిన ప్రయాణీకులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నదన్నారు. టికెట్లు రిజర్వేషన్ చేసుకునే నిబంధనలను సడలించాలని తమ సంఘం కోరగా అధికారులు దానికి అంగీకరించినట్లుగా చెప్పారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం కార్యాలయంలో కుర్చీలు, బెంచీలు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరగా దానికి అధికారులు హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు.

రైల్వే వర్క్‌షాపులో వివిధ పనుల నిర్వహణకు కొనుగోలుచేసిన లక్షలాది రూపాయల యంత్రాలు నిరుపయోగంగా పడివున్నాయనీ వాటిని వెంటనే ఉపయోగించాలనీ కోరినట్లు చెప్పారు. అదే విధంగా వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలనువెంటే భర్తీచేయాలని కోరినట్లుగా శ్రీ సుందరేశన్ తెలిపారు. (కం)

నిర్మల్‌లో సద్భావనాయాత్ర 24న

నిర్మల్, అక్టోబరు 22: నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సద్భావనాయాత్ర ఈనెల 24వ తేదీ జరుగుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ.భీంరెడ్డి తెలిపారు.

ఈ సద్భావనాయాత్రలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పి.నర్సారెడ్డి, గిరిజనశాఖ మంత్రి శ్రీ కె.భీంరావు, విధానపరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ముకాపిర్‌షా జిల్లా కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు, మండలాధ్యక్షులు పాల్గొంటారని ప్రజలు విరివిగా పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎక్సైజ్ అధికారుల దౌర్జన్యం

సూర్యాపేట, అక్టోబరు 22: రామకోటి తండాలోని పేదలంబాడీలపై 'ఎక్సైజ్' అధికారులు దాడిచేసి బీభత్సం సృష్టించారని తండాకు చెందిన శ్రీయుతులు గదన్సు, డేవిడ్, శ్రను, జామానాయక్‌లు ఒక ప్రకటనలో ఆరోపించారు. దొంగసారా కాస్తున్నామనే నెపంతో ఇళ్ళమీద దాడిచేసి సామానులు చిందరవందరచేసి కొంతమంది కొట్టారని వారు తెలిపారు. ఎక్సైజ్ అధికారుల దౌర్జన్యం నుంచి తమను కాపాడవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బి.జె.పి. తప్పుకుంటే..

మద్రాస్, అక్టోబరు 22: నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి భారతీయ జనతాపార్టీ మద్దతును ఉపసంహరించుకున్న పక్షంలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ లోక్‌సభను సమావేశపరచి సమస్యను పరిష్కరించి పరిష్కరించగలరని ఉపరితల రవాణాశాఖామంత్రి శ్రీ కె.పి. ఉన్నికృష్ణన్ అన్నారు.

స్థానిక ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో శ్రీ ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ సైద్ధాంతికంగా ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నది, లేదిది అనే అంశం సభలోనే వెల్లడికావలసి ఉంటుందని ఆయన అన్నారు. ఏ అంశాల మీదలంగా ప్రభుత్వం తన మెజారిటీని కోల్పోయిందీ, ప్రభుత్వంతో ఎవరెవరు ఉందీ అనే విషయాలు ప్రజలకు తెలియడం అవసరమని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం బహుముఖ సంక్షోభాన్ని ఎదుర్కొంటుందనే విషయాన్ని ఆయన అంగీకరిస్తూ ఈ సంక్షోభాన్ని కారణంగా తీసుకొని ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల విచారం వ్యక్తం చేసారు. బి.జె.పి. చేసిన హెచ్చరిక గుణాత్మక తత్వం గురించి తనకు పూర్తిగా తెలియదని ఆయన అన్నారు. వారు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినప్పుడు మేము ఎలువంటి ఒప్పందం చేసుకోలేదని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతు అందించే విషయంలో కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ నిజాయితీ పూర్వకమైన ప్రకటనలు చేయడంలేదని శ్రీ ఉన్నికృష్ణన్ విమర్శించారు. శ్రీ వి.పి. సింగ్ పైదొలగాలని వాంఛిస్తుంటే శ్రీ గాంధీ ఇందుకు అనుగుణంగా ఖచ్చితమైన ప్రకటన చేయాలని ఆయన సూచించారు.

శ్రీ వి.పి. సింగ్ లేని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతు ఇవ్వగలదని శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ప్రకటన గురించి శ్రీ ఉన్నికృష్ణన్ ప్రస్తావిస్తూ నేషనల్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీకి ఎవరు నాయకుడుగా ఉండాలి అనే విషయాన్ని సూచించవలసింది శ్రీ రాజీవ్‌గాంధీ కాదని అన్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడు గానూ కొనసాగాలని, అదే సమయంలో ప్రభుత్వంలో ఉండాలని కోరుకొంటున్నట్లుంది అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ అద్వానీ రథయాత్ర అయోధ్యకు సాగకుండా కేంద్రం అడ్డుకొంటుందా అని విలేకరులు ప్రశ్నించగా పరిస్థితిని సమీక్షించిన తరువాత ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవలసింది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమేనని ఆయన సమాధానం చెప్పారు.

సంబూద్రి ఆరోపణ

బాబ్రీమసీదు - రామజన్మభూమి వివాదం విషయంలో కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వం కూలిపోతే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయనే దృష్టితో వ్యవహరిస్తున్నారని సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఆరోపించారు.

శనివారం రాత్రి త్రివేండ్రంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్ పైవిధంగా అన్నారు. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీ ఈనెల 17వ తేదిన జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిందని ఆయన విమర్శించారు.

భారతీయ జనతా పార్టీ ఓట్లపై దృష్టితో హిందువులలో మత తత్వాన్ని రెచ్చగొడుతోందని ఆయన విమర్శించారు. సాధారణంగా మత సామరస్యం వెల్లివిరిసే కేరళ రాష్ట్రంలో కూడా శ్రీ అద్వానీ రథయాత్ర పుణ్యమా అని మత సంఘర్షణల నీలినీడలు సోకుతున్నాయని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

పెనుకబడిన తరగతుల వారికి బీహార్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న విధంగా రిజర్వేషన్లు అమలు పరచడం ద్వారా అగ్రకులాలలో వ్యాపించిన భయాందోళనలను పారద్రోలేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రధానికి సూచించారు.

అగ్రకులాలకు చెందిన యువతలో చెలరేగిన భయాందోళనలను వినియోగించుకొని రాజకీయ లబ్ధిపొందేందుకు కాంగ్రెస్ (ఐ) పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. రిజర్వేషన్ అనుకూల వాదులను వీధులలోకి పోరాటాలు నిర్వహించవలసిందిగా పిలుపు ఇవ్వడం ద్వారా కేంద్ర మంత్రులు శ్రీ రామవిలాస్‌పాశ్వాన్, శ్రీ శరద్‌యాదవ్ అగ్నికి ఆజ్యం పోసారని ఆయన అన్నారు.

మండల్ కమిషన్ నివేదిక అమలు జరిపే విషయంలో కాంగ్రెస్ (ఐ) అధ్వర్యంలోని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌లో విభేదాలు ఉంటే ఫ్రంట్‌లోని భాగస్వామ్య పక్షాలు విడిపోయి స్వతంత్రం శక్తిగా రాజకీయ కార్యకలాపాలు కొనసాగించాలని శ్రీ నంబూద్రిపాద్ సూచించారు.

కమ్యూనిస్ట్ ఉద్యమానికి అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో ఏర్పడిన ఫ్రంట్ ఈ లక్ష్యసాధనలో విఫలమైందని, దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ చెప్పుకో తగిన శక్తిగా రూపొందిందని ఆయన అన్నారు.

ప్రజల చేతిలో హంతకుల హతం

కలకత్తా, అక్టోబరు 22: బర్ద్వాన్ జిల్లా భిలాంబోరాలోని ఒక మురికివాడలో నివసిస్తున్న వ్యక్తిని కొందరు దుండగులు కాల్చివేయగా, చుట్టుప్రక్కల ప్రజలు ఈ దుండగుల వెంటపడి పట్టుకొని తీవ్రంగా కొట్టడంతో నలుగురు హంతకులు మృతిచెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

పుకార్లనమ్మద్దుశాంతినిపరిరక్షించండి

ఆదోని, అక్టోబరు 22: రెండు మతాలకు చెందిన వారికి గతంలో ఇక్కడ ఘర్షణలు జరిగాయనీ, ఇప్పుడుకూడా ఘర్షణలు జరుగుతాయని పుకార్లు వ్యాపిస్తున్నాయనీ, పుకార్లని ప్రజలు నమ్మకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని జిల్లా ఎస్పీ శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శాంతిభద్రతల విషయమై ప్రముఖుల అభిప్రాయం తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

నేడు జరిగిన సమావేశానికి కర్నూలు జిల్లాకలెక్టరు శ్రీ కుట్టి అధ్యక్షతన వహించారు. రామజన్మభూమి, బాబ్రీ మసీదులను పురస్కరించుకొని ఇక్కడ హింసాత్మక చర్యలు జరుగకుండా నిరోధించాలని, అందుకు పట్టణ ప్రముఖుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి సమావేశం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

1977-78లో ఇక్కడ ఇరువర్గాల వారికి ఘర్షణలు జరిగాయని, పుకార్లు వ్యాప్తి నిరోధించాలని, శాంతిని పరిరక్షించాలని అందుకుగాను పట్టణంలో పీస్ కమిటీ పునరుద్ధరించాలని, ఈ విషయంలో అందరూ సహకరించి శాంతిభద్రతలు కాపాడాలని ఎం.ఎల్.ఎ. శ్రీ రాయచోటి రామయ్య అన్నారు.

మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ ఎస్.ప్రకాష్‌జైన్ మాట్లాడుతూ గతంలో జరిగిన ఘర్షణలు ఉద్దేశపూర్వకంగా జరుగలేదని, అనుకోకుండా జరిగాయని అన్నారు. గతంలో ఏ ప్రదేశాల్లో ఘర్షణలు జరిగాయో అక్కడ పోలీసు పికెట్సు ఏర్పాటు చేయాలని, సంచార పోలీసు దళాలు గస్తీ తిరగాలని, ఎమర్జన్సీ పెట్రోల్సు స్టేషనలో ఏర్పాటు చేయాలని, పోలీసులు ముందుజాగ్రత్తలు తీసుకొని పుకార్లు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆయన కోరారు.

గతంలో 2 సార్లు జరిగిన మతకలహాలు ప్రజలు మరచిపోయారని, అయోధ్యలో ఏదో జరుగుతుందని, అది ఇక్కడకూడా జరుగుతుందని వివరీతమైన పుకార్లు పుట్టాయని, ప్రముఖులతో కూడిన శాంతియాత్ర జరపాలని, ప్రతి వార్డులో కౌన్సిలర్ యువకుల నందరిని కూడకట్టుకొని 'హిందూముస్లింభాయీ' అను నినాదాలతో ఊరేగింపు జరపాలని, ఇది ఈ నెలాఖరువరకు కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. దేవదాస్ అన్నారు.

పుకార్లు వ్యాప్తి చెందకుండా అల్లర్లు జరుగకుండా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో డి.ఎస్.పి.తో చర్చించడం జరిగిందని, పీస్ కమిటీ ఏర్పాటు చేయాలని, పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రతిదినం ఉదయం సమావేశమై పరిస్థితి సమీక్షించాలని, సంఘటన ఎంత చిన్నదైనా తృటిలోనే తుంచివేయాలని మాజీ ఎం.ఎల్.సి. శ్రీ బి.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

పుకార్లు బడుగువర్గాలనుండి వస్తున్నాయనీ, వాటిని అణచటానికి కఠినంగా వ్యవహరించాలని, పట్టణంలోని ప్రముఖులందరు పాదయాత్ర చేస్తూ ఉద్రేకాలోనుకాకుండా మతసామరస్య పరిరక్షణ చేయాలని మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

సాధారణ పుకారులు మూసివేయించాలని మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ పాల్కి అన్నారు. ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ మాజీచైర్మన్ శ్రీ విట్టా కిష్టప్ప, పట్టణ డిపిఐ కన్వీనర్ శ్రీ రతన్‌సింగ్ సి.పి.ఐ. పార్టి నాయకుడు శ్రీ లక్ష్మారెడ్డి, శ్రీయుతులు జమీల్ అహ్మద్, పి.ఎస్.రాధాకృష్ణ, అడ్వకేటు, నరసింహులు, భగవాన్‌సింగ్, దేవరాజ్, బి.నీలకంఠప్ప, దేవిశెట్టి ప్రకాష్, బి.రామాంజనేయులు ప్రసంగించారు.

జవహర్‌నగర్ హౌసింగ్ సొసైటీ

మౌలాలి, అక్టోబరు 22: నగర శివార్లలోనున్న అనేక హౌసింగ్ సొసైటీలకు అదర్శంగా మౌలాలి పరిసరాలలోనున్న జవహర్‌నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నిలవబడిన అస్థితిలో ఇకముందు కూడా నిలవాలని సొసైటీ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి అన్నారు.

'జవహర్‌నగర్‌లో మంజీరా నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి పైవిధంగా అన్నారు.

"రాజకీయాలకు, కుల, మతవర్గాలకు అతీతంగా కాలనీలో అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను పెద్దసంఖ్యలో అమలుపరచటం జరిగింది. ఇకముందు జరుగబోయే ఏ అభివృద్ధి పథకాలైనా మా చేయూత ఎప్పుడైనా ఉంటుంది.

జవహర్‌నగర్ సొసైటీని 1964 సంవత్సరంలో ప్రారంభించాం. ఈ కాలనీలో కమ్యూనిటీహాలుకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంఖుస్థాపన గావించారు" అని వివరించారు.

మా సొసైటీ అభివృద్ధికి మల్కాజ్‌గిరి మునిసిపల్ చైర్మన్ శ్రీ జి.సూర్యనారాయణరెడ్డి ఎంతగానో చేయూతనిస్తున్నారని సొసైటీ ప్రధానకార్యదర్శి శ్రీ కృష్ణప్రసాద్ చెప్పారు.

వార్డు కౌన్సిలర్ శ్రీ జి.హనుమంతరావుగౌడ్, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ శ్రీ నర్సింగరావు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ అయూబ్, సొసైటీ సభ్యులు, ప్రముఖులు, ప్రజలు అధికసంఖ్యలో ఈ సమావేశానికి హాజరైనారు. (కం)

రాయలసీమ ఉద్యోగుల సంఘం

నంద్యాల, అక్టోబరు 22: రాయలసీమ ఉద్యోగుల సంఘం నంద్యాలశాఖ అధ్యక్షులుగా శ్రీ ఎం.కొండయ్య, అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ ఉమాశంకర్, కార్యదర్శిగా శ్రీ బి.శంకరనాయక్, జాయింట్ సెక్రటరీ శ్రీ వై.సి.ఎల్లారెడ్డి, కోశాధికారిగా శ్రీ దేకయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీ ఎం.రామకృష్ణ, శ్రీ శ్రీనివాసులు, శ్రీ జి.రంగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సందర్భంగా అధ్యక్షులు శ్రీ [illegible] వారాన్ని ప్రాంతాల బదిలీ చేయించుకొని వెళ్ళిపోవాలని కొంపన్న యెడల తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసివస్తుందని ఆయన హెచ్చరించారు.

నెల్లూరు సోమశిల ప్రాజెక్టు కార్యాలయంలో పని చేయుచున్న సీమ ఉద్యోగులను ఆ ప్రాంతపు ఉద్యోగులు గూండాలతో కొట్టించడాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించిందని ఇదే పరిస్థితి ఉద్యోగులపై కూడా ఇదే పరిస్థితి ఇంకా కొనసాగితే ఇక్కడ వున్న ఇతర ప్రాంతపు ఉద్యోగ

విశ్వదర్శన

శక్తి పెంచుకున్న శ్రీలంక సైన్యం

1987లో ఎల్.టి.టి.ఇ.తో యుద్ధం చేయలేక ఆ పనిని భారతదేశానికి అప్పగించిన శ్రీలంక ప్రభుత్వానికి ఇప్పుడు దిన్భ్రాంతి గొలిపే యుద్ధ పరికరాలు ఉన్నాయి.

"ఈలం రెండవ యుద్ధం" గత వారం ఐదవ నెలలోకి ప్రవేశించగా ప్రభుత్వ దళాలలో ఊగిసలాట లేని సూచనలు కనిపిస్తున్నాయి. ఎల్.టి.టి.ఇ. ఆత్మరక్షణా యుద్ధానికి సిద్ధమైనట్లు కనపడుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

జూన్ 11న ఎల్.టి.టి.ఇ. తిరిగి యుద్ధం ప్రారంభించేనాటికి శ్రీలంక దగ్గర మొత్తం 60 వేల సైనిక బలం ఉంది. రాపిడ్ డెవలప్‌మెంట్ ఫోర్సుతో సహా 46వేలమందితో పదాతిదళం, 6వేల మందితో వైమానిక, నౌకాదళాలు ఉన్నాయి. స్పెషల్ టాస్క్‌ఫోర్స్, రిజర్వు పోలీసులతో సహా మొత్తం 40 వేల మంది పోలీసులు ఉన్నట్లు అంచనా వేశారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న ఆరు ఇన్‌ఫాంట్రీ పటాలాలు (5 వేల మంది), 15 వేల మందితో సహా శ్రీలంక సైనిక శక్తి అక్టోబర్ నివరనాటికి 1 లక్ష, 20 వేల మంది కాగలదు. 1984 మార్చిలో మూడు రక్షణ దళాలు కలిపి 16వేల 5 వందల మంది, 14 వేల 5 వందల మంది పోలీసులు మాత్రమే ఉన్నారు.

ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో 3 వేల మంది ఎల్.టి.టి.ఇ. గెరిల్లాలతో పోరాడటానికి శ్రీలంక ప్రభుత్వానికి 60 వేల మంది సైనికశక్తి అవసరమైంది. ఇది మాటల్లో సూత్రమే. ఇదికాక శ్రీలంక దళాలు అదునాతన ఆయుధాలు, మందుగుండు సంపాదించుకున్నాయా?

శ్రీలంక తన సైనిక శక్తిని పెంపొందించుకోగా 1988 చివరి వరకు శ్రీలంక అధ్యక్షుడిగా ఉన్న శ్రీ జయవర్ధనే భారతదేశంపై ఎక్కువగా ఆధారపడి సైనిక ఆధునీకరణను నిర్లక్ష్యం చేశారు.

యుద్ధ వాహకాలుగా మార్చిన బెల్-412 హెలికాప్టర్ లపై శ్రీలంక వైమానిక దళాలు ఆధారపడి ఉన్నాయి. కాని ఎల్.టి.టి.ఇ. దగ్గర 12.7 ఎం.ఎం. బ్రోయింగ్-50 భారీ యుద్ధ పిరంగులు ఉన్నాయి. భారత శాంతి దళాలు శిక్షణ ఇచ్చిన తమిళ సేనలో ఆర్మి నుండి వీటిని ఎల్.టి.టి.ఇ. కైవసం చేసుకుంది. 2 వేల మీటర్లకు దిగువన ఎగరడానికి సాహసించిన హెలికాప్టర్‌లను, యుద్ధవాహనాలను ఈ బ్రోయింగ్ కూల్చివేయగలదు.

ఈ బ్రోయింగ్‌లను ఎదుర్కోవడానికి శ్రీలంక దళాలకు అమెరికాలో తయారైన కోబ్రా హెలికాప్టర్‌ల వంటి వాహనాల అవసరం ఉంది. బెల్ హెలికాప్టర్‌లు మరి కొన్నింటిని శ్రీలంకకు అమ్మకానికి నిరాకరించిన అమెరికా కోబ్రాలను అమ్మ జూపింది. వీటి ఖరీదు ఎక్కువగా ఉండడంవల్ల శ్రీలంక కొనుగోలు చేయలేకపోయింది.

దాంతో శ్రీలంకకు ఇటలీలో తయారైన మంగస్టాలను కొనుగోలు చేయడం తప్ప వేరే మార్గం లేదు. ఇజ్రాయిల్‌లో తయారైన దోవా, సూపర్ దోవా యుద్ధనౌకలు (12) శ్రీలంక సైనిక శక్తి పెరగడంతో గుర్తించదగ్గ పాత్ర వహించాయి.

అయితే గల్ఫ్‌లో ఏర్పడ్డ సంక్షోభం విదేశాలు నుంచి మందుగుండు సామగ్రి తెచ్చుకోవడం శ్రీలంక కష్టమైంది. రక్షణ సామగ్రి ఎక్కడ దొరికితే అక్కడ కొనడానికి శ్రీలంక ప్రయత్నిస్తోంది.

ఇదిలా ఉండగా విజయం సాధించినట్లు పేర్కొన్న శ్రీలంక దళాలు జాఫ్నా కోటను ఖాళీ చేయగా ఆ ప్రకటనతో విభేదించినా ఎల్.టి.టి.ఇ. ఆ కోటపై రణం పతాకాన్ని ఎగురవేసింది.

మాస్కోలో ఇళ్ళ కొరత!

మాస్కోలో ఇళ్ళ కొరత ముష్టి యుద్ధాలకు దారి తీస్తోంది. గృహవసతి మరింత ఉత్తమంగా వుండాలని కోరుతూ నిరుపేద కుటుంబాలవారు నిరాహారదీక్షలు చేస్తున్నారు. సహనానికి మారుపేరయిన రష్యన్లు ఇళ్ళ సమస్య విషయంలో ఓరిమిని కోల్పోతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం సిబ్బంది కోసం మాస్కోలో అధునాతనమయిన వసతులతో బ్రహ్మాండమయిన భవనాన్ని నిర్మించారు. అందులో ఒక ఫ్లాట్‌ను నికొలాయ్ గ్రిత్‌సుక్ అనే కార్మికునికి మాస్కో సిటి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కేటాయించింది. అదే ఫ్లాట్‌ను ఒక్సాబ్రిస్కీ జిల్లా మండలివారు అలెగ్జాండర్ సెదిన్‌కిన్ అనే ఉపాధ్యాయునికి కేటాయించింది. ఈ అధునాతన అపార్ట్‌మెంట్‌ల భవనం జిల్లా మండలి పరిధిలోని ప్రదేశంలో వుంది. సెదిన్‌కిన్, తన కుటుంబ సభ్యులతోను, జిల్లా మండలిసిబ్బందితోను అపార్ట్‌మెంట్‌కు తరలి వచ్చాడు. గడ్డపలుగుతో ఫ్లాట్ తలుపులు తీసి లోనికి ప్రవేశించాడు. సెదిన్‌కిన్ ఆయన మద్దతుదారులు 20మంది కలిసి ఫ్లాట్‌లో ఉన్న మంచాలను, పరుపులను పుస్తకాలను బయటకు గిరాటు వేశారు.

భవనం సంరక్షకురాలు సెదెజ్జి కోజ్లోవ్ స్కాయా ఇలాంటి రౌడీయిజాన్ని తాను ఎన్నడూ చూడలేదని గోలపెట్టింది. యింతలో నికొలయ్‌గ్రిత్ సుక్ తన పత్రాలతో వచ్చాడు. ఆ పత్రాలను మాస్కో సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ జారీ చేసింది. గిర్తిసుక్, సెదిన్‌కిన్ పోట్లాటకు దిగారు. అది కొట్లాటగా మారింది.

సెదిన్‌కిన్ అనుచరుల దాటికి గ్రిత్‌సుక్ తట్టుకోలేకపోయాడు. పోలీసులు వచ్చారు. ఉభయుల దగ్గర ఉన్న అధికార పత్రాలను చూశారు. 'ఈ విషయంలో మేము చేయగలిగింది ఏమీ లేదు! మీకు మీరే తేల్చుకోండి!' అని వాళ్ళు వెళ్ళిపోయారు. గ్రిత్‌సుక్ కూడా సెదిన్‌కిన్ మాదిరిగా వేదవాడే! అతడు, అతడి భార్య, ఇద్దరు పిల్లలు అంతకు ముందు సామాజిక గృహం (మూడు, నాలుగు కుటుంబాలు కలిసి వుండే యిల్లు)లో వుండేవారు. కొత్తభవనంలో ఫ్లాట్ కేటాయింపు జరిగినాక, కొద్దిరోజుల క్రితమే యిందులోకి వచ్చారు. తాను మాత్రం ఫ్లాట్‌లో నుంచి కదిలేది లేదని సెదిన్‌కిన్ మొండికేశాడు! అతడి భార్య వేరేచోటుకు వెళ్ళిపోదాం అంటున్నా వినడం లేదు. గ్రిత్‌సుక్ తాను కోర్టుకు వెడతానంటున్నాడు.

-వి. ఆర్.

సైన్స్-టెక్నిక్

ప్రమాదాలను నివారించుకునే విధానాలు

చిన్నచిన్న దెబ్బలు ఎన్నో తగులుతూ ఉంటాయి. ఈ విషయంలో పిల్లలూ, పెద్దలూ అని పెద్దగా తేడా ఏమీ లేదు. పెన్సిళ్లు చెక్కేటప్పుడు,

Fig. 1



Fig. 2

కూరగాయలు కోసేటప్పుడు, మేకులు కొట్టేటప్పుడు, ఆటలు ఆడేటప్పుడు దెబ్బలు తగలడం సర్వసాధారణం. అయితే ఒక్కోసారు పెద్ద దెబ్బలు కూడా తగిలి ప్రాణాంతకమైన పరిస్థితులకు దారితీయవచ్చు.

ప్రథమ చికిత్స చేసిన వెంటనే డాక్టర్‌ను సంప్రతించడం చాల అవసరం. చిన్నదెబ్బైనా అలక్ష్యం చేయరాదు. ఉదాహరణకు త్రుప్పుపట్టిన ఇనుపకడ్డీవల్ల గాయమైతే సెప్టిక్ అవడానికి చాల అవకాశం ఉంటుంది. ఇటువంటి సందర్భాలలో డాక్టర్ సలహా అవసరం. ఆంటిబయాటిక్ ఇంజెక్షన్లవల్ల సెప్టిక్ కాకుండా కాపాడుకోవచ్చు.

రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు గురించి చెప్పనే అక్కరలేదు. రాళ్ళూరప్పలు తగిలి కిందపడి దెబ్బలు తినవచ్చు. ముళ్లు, గాజుపెంకులు వంటివి గ్రుచ్చుకుని గాయాలు కావచ్చు. సోడాసీసాలు విసరడంవల్ల, బాంబులు పేలడంవల్ల దెబ్బలు తగలవచ్చు. అనుకోని విధంగా దొమ్మీ జరిగి కత్తిపోట్లకు గురికావడమో, సైకిల్‌చైన్లచేత దెబ్బలు తినడమో జరగవచ్చు. సైకిల్, మోపెడ్, కారు, బస్సు - వీటివల్లనైనా ప్రమాదం రావచ్చు. చిన్నదెబ్బ తగలడం మొదలుకుని ప్రాణం పోయేంత దెబ్బవరకు తగిలే అవకాశం ఉంది. అనుకోని అగ్నిప్రమాదం కూడా రోజుమీదే జరగవచ్చు. ట్రాఫిక్ నిబంధనలను అందరూ ఖచ్చితంగా పాటించినట్లైతే ప్రమాదాలు జరిగే శాతాన్ని బాగా తగ్గించవచ్చు. బండి అదుపులో లేకపోవడం అంటే బ్రేకులూ గట్రా సరిగా లేకపోవడం ఒక ప్రధానమైన కారణమైతే, డ్రైవర్ కంట్రోల్‌లో లేకపోవడం అంటే తప్పతాగి ఉండడం మరో ప్రధానమైన కారణం. గట్టి జాగ్రత్తలు తీసుకుంటే సమయపాలన పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు.

రైలుప్రమాదాలు, నౌకా ప్రమాదాలు, విమాన ప్రమాదాలు - ఇవన్నీకూడా చాలమటుకు అశ్రద్ధవల్లనే జరుగుతూ ఉంటాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఈ బెడద నుంచి పూర్తిగా తప్పుకోవచ్చు. అనుకోనివిధంగా బాంబు పేలుళ్లు జరిగితే అది వేరే విషయం.

మొత్తంమీద చెప్పాచ్చేదేమిటంటే అత్యధిక శాతం ప్రమాదాలు అజాగ్రత్తవల్ల, అశ్రద్ధవల, అలక్ష్యంవల్ల, అతివేగంవల్ల జరుగుతున్నాయని చెప్పుకతప్పదు. అందుకే వేగనిరోధకాలను రంగంమీదికి తీసుకురావలసివచ్చింది. "టైమ్ ఈజ్ ప్రెసస్. బట్ లైఫ్ ఈజ్ మోర్ ప్రెసస్" అని చెప్పవలసివచ్చింది. అయినప్పటికీ ఎవరూ ఏమీ పట్టించుకోవడంలేదు. "నోస్మోకింగ్" అనే బోర్డులోని మాటను ఎంతమంది పాటిస్తున్నారు? డ్రైవర్ సిగరెట్ తాగుతూ ఉంటే కండక్టరే తాగితూలుతూ ఉంటే ఎలాగ?

ప్రమాదం జరిగాక కాలో, చెయ్యో పోగొట్టుకున్నాక పరితపించి ప్రయోజనం లేదు. ప్రాణం పోయిందో పరితపించడానికి కూడా అవకాశం ఉండదు. ప్రాణాన్నిమించిన విలువైన వస్తువు, ఈ ప్రాణాన్ని మించి దేశానికి సేవచేసే వస్తువు మరొకటి లేదన్న నగ్నవాస్తవాన్ని తెలుసుకోవడం ముఖ్యం. యుద్ధరంగంలో వీరజవానులు ప్రాణాలు వదిలితే సంతృప్తికాని తప్పతాగి బస్సును ప్రమాదానికి గురిచేసి ఎంతోమందిని చంపి తాను చస్తే ఎవరిని ఉద్ధరించినట్లు? ఏమి సాధించినట్లు? ఎంతోమందికి కడుపుకోతను, ఆత్మీయులకు గుండె కోతను, తన స్వంత భవిష్యత్తుకే ఊచకోతను కలిగించినట్లు అవుతుంది. ఇది దేశ ప్రగతికి ఎంత అవరోధాన్ని కలిగిస్తుందో వేరుగా చెప్పనక్కరలేదు.

క్రీడలవల్ల ప్రమాదాలు

ఇకపోతే క్రీడలు ఆడేటప్పుడు కూడా చాల జాగ్రత్తా ఉండాలి. ఏ క్రీడలవల్ల ఎటువంటి ప్రమాదాలు రావడానికి వీలున్నాయో తెలుసుకుని తగిన ప్రొటక్షన్స్‌ను వాడడం ఉత్తమం. క్రికెట్‌కు వెళ్లేటప్పుడు ధరించవలసిన సరంజామా అంతా ఉండాలి. ఏమాత్రం అశ్రద్ధ చేసినా ఫ్రాక్చర్ కావడం మొదలుకుని ప్రాణందాకా పోవచ్చు. అలాగే సాకర్, రగ్బీ ఆటలప్పుడూ ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. తగిన జాగ్రత్తలు అవసరం. ఒక్కోమారు అనుకోకుండానే రాకెట్లవల్ల, బ్యాట్లవల్ల, హాకీ, టెన్‌బాల్ స్టిక్కులవల్ల ప్రమాదాలు ముంచుకునిరావచ్చు. ఇదే విధంగా అథ్లెటిక్స్‌వల్ల కూడా అంటే పరిగెత్తడంవల్ల, దూకడంవల్ల, జరుపులు ఎత్తడంవల్ల, హర్డిల్స్ దాటటంవల్ల ఎన్నో ప్రమాదాలు కలుగవచ్చు. వాటర్ స్పోర్ట్స్‌వల్ల కలిగే ప్రమాదాలు కూడా చిన్నవికావు. ప్రాణాంతకమైనవి. స్విమ్మింగ్, డైవింగ్, రోయింగ్, సర్ఫింగ్, యాకింగ్, కనోయింగ్ వాటర్ స్కెయింగ్, ఫిషింగ్ మొదలైన జలక్రీడలన్నీ ప్రమాదకరమైనవే. కాబట్టి ఎంత జాగ్రత్తగా ఉంటే అంతమంచిది. ముందస్తుగా ఎంత శ్రద్ధ తీసుకుంటే అంతమంచిదని గమనించాలి.

వింటర్ స్పోర్ట్స్‌వల్ల కూడా ప్రమాదాలు కలగవచ్చు. స్కెయింగ్‌వల్ల, స్కేటింగ్‌వల్ల ఎంత అపాయమో అందరికీ తెలిసిన విషయమే. ఇక మౌంటనీరింగ్ గురించి చెప్పనక్కరలేదు. ఏమాత్రం పొరపాటు జరిగినా కపాలమోక్షమే దర్శనమిస్తుంది.

జాగ్రత్తగా ఉండాలి

ఈ క్రీడలలో ప్రమాదాలు జరిగినప్పుడు స్ప్రెయిన్, స్ట్రెయిన్, క్రాంప్, పాక్చర్ వంటివి మొదలుకుని షాక్ తగలడం, స్పృహ కోల్పోవడం, జీవచ్ఛవం కావడం, ప్రాణాలు పోవడందాకా జరగవచ్చు. విపరీతమైన ఎక్సర్‌సైజ్‌లవల్ల ఒళ్లు పేడెక్కడం, తలనొప్పి రావడం, శీఘ్రవాతం సంభవించడం, విరేచనాలు వాంతులు అవడం జరగవచ్చు. అంతేకదా అనే నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది. తగిన జాగ్రత్తలు అత్యవసరం.

కాబట్టి ప్రమాదాలు రాకుండా నివారించుకోవడమే ఉత్తమమైన పద్ధతి. అందుకోసం తీసుకోవలసిన జాగ్రత్తలు అన్నీ తీసుకోవాలి. ఇందులో ఏమాత్రం అశ్రద్ధకూడదు.

-డాక్టర్ బాబు

విశాల భారతం

అండమాన్ జైలుపై రూపకం

ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఖైదు చేయబడిన పోర్ట్‌బ్లెయిర్‌లోని కలపాణి జైలుపై భారత పర్యాటక అభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.సి.) ఒక కార్యక్రమం రూపొందించింది. జైలర్ డేవిడ్ బారీ కర్కశత్వానికి గురై అమరవీరు లనుభవించిన చిత్రవధలను ఈ సౌండ్ అండ్ లైట్ కార్యక్రమం మరొకసారి మనముందుంచుతోంది. ఈ కార్యక్రమాన్ని జైలు ఆవరణలో శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నారు. బ్రిటీషర్ల చేతిలో చిత్రహింసలపాలైన, మరణించిన అనేకమంది త్యాగధనుల అనుభవాలకు సజీవంగా నిలిచిన ఈ జైలు ప్రస్తుతం జాతీయ స్మారక చిహ్నంగా వుండి సినీనటుడు ఓమ్‌పురి, రంగస్థల నటుడు మనోహర్ సింగ్‌ల మధ్య సంభాషణల రూపంలో అమరవీరుల గాథలను చిత్రించింది. ఈ కార్యక్రమాన్ని కొద్దిరోజుల క్రితమే పూర్తిచేశారు. ప్రధాని ప్రారంభించాల్సిన దీనిని ఆయనకు కుదరకపోవడంతో ఈ జైలులో శిక్ష అనుభవించిన ఒక ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడితో ప్రారంభింపజేస్తున్నారు. వీర సావర్కర్, బరీంద్రకుమార్ ఘోష్, ఉల్లాస్కర్ దత్తుబాబా, పృథ్వీసింగ్ ఆజాద్, భాయి పర్మా వంటి ప్రముఖులు ఈ సెల్యులర్ జైలులో ఖైదు చేయబడ్డారు. వీరిలో చాలామంది అనేక ఏళ్ళు ఈ జైలులో గడపగా, కొద్దిమందిని ఉరితీశారు.

దేశభక్తులపై జరిగిన అత్యాచారాలు, అమానుషాలను చూసి సజీవంగా ఇప్పటికే ఆవరణలో నిలిచివున్న చెట్టుకు, అమరవీరుల ఉమ్మడి స్ఫూర్తికి మధ్య సంభాషణల రూపంలో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. చెట్టు అత్మకు ఓమ్‌పురి సంభాషణలు పలికారు.

మహారాష్ట్రలో 10 పెగాకర సేవవాలంటీర్లు

అయోధ్యలో నిర్మించనున్న రామమందిరానికి కరసేవ జరిపేందుకు గాను భారతీయ జనతా పార్టీకి చెందిన కార్యకర్తలు, మద్దతుదార్లు పదిమేలమందికి పైగా వాలంటీర్లుగా సమాదయ్యారట. బొంబాయి బి. జె. పి. శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కిరిట్ సోమయ్య ఈ విషయం చెప్పారు. సోమనాథ్ - అయోధ్య రథయాత్రకు ప్రజల నుంచి వస్తున్న పెద్ద యెత్తున మద్దతుకు కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని, అయోధ్యవైపు వెళ్లే రైళ్లు, బస్సులను రద్దుచేయటం వంటి ప్రజాస్వతికేక, అప్రజాస్వామిక చర్యలకు ఇప్పుడు పూనుకుంటున్నదని ఆయన ఆరోపించారు. ఇంతకు ముందే రైల్వే మంత్రిత్వశాఖ వారణాసి ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేసింది. ఏదో ఒక సాకుతో రానున్న రోజులలో బొంబాయి నుంచి అయోధ్య వెళ్లే ఇతర రైళ్లను కూడా రద్దుచేయనున్నారు. సున్నితంగా సాగుతున్న రథయాత్ర విషయంలో జోక్యమేదైనా చేసుకుంటే బొంబాయిలో తీవ్రపరిణామాలు సంభవిస్తాయని శ్రీ సోమయ్య అన్నారు. బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అద్వానీని అరెస్టు చేస్తే పార్టీ కార్యకర్తలు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మద్దతు సమీకరణకుగాను సోమవారం నుంచి బి.జె.పి. సమీకరణ వారం పాటిస్తుంది. యు.పి.లో బి.జె.పి. కార్యకర్తల అరెస్టులను ఆయన ఖండించారు.

ఇదిలా ఉండగా రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటి చైర్మన్ శ్రీ సూర్యభాన్ వవాడనే ఆలయ నిర్మాణాన్ని అనుమతించవలసిందిగా కోరుతూ ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌కు ఒక లేఖ వ్రాశారు.

కాగా రామజన్మభూమి - బాబ్రీ మసీదు వివాదానికి సంబంధించి యథాతథస్థితి పరిరక్షణపై కోర్టు ఆదేశానికి కట్టుబడి ఉండేందుకు విశ్వహిందూపరిషత్ అంగీకరించిందంటూ స్థానిక దినపత్రికలలో ప్రకటనలు ప్రచురించిన ప్రభుత్వ చర్యను వి.హెచ్.పి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. పి. దీక్షిత్ విమర్శించారు. 1989 సెప్టెంబరు 27 న జరిగిన ఒప్పందం శిలాపూజకు సంబంధించినవి మాత్రమేనని ఆయన చెప్పారు. ఇది ప్రభుత్వ తప్పుడు సమాచారం. అందించటం అని, ప్రజలను తప్పుత్రోవ పట్టించేదని ఆయన ఆరోపించారు. జాతీయ చిహ్నం బాబ్రీ మసీదు - రామజన్మభూమిని చేసే ప్రతిపాదన మొత్తంగా హిందువులకు ఆమోదయోగ్యం కాదని శ్రీ దీక్షిత్ చెప్పారు. జాతీయ చిహ్నం అంటే దేశానికి, సమాజానికి గర్వకారణమైన చిహ్నం అని, కాని రాముని జన్మస్థలంలో మసీదు జాతీయ అవమానానికి చిహ్నం తప్ప జాతి గర్వకారణం కాదని ఆయన విమర్శించారు. అందువల్ల హిందూ సమాజం ఎన్నడూ దానిని అంగీకరించదన్నారు. దీనిని ఏదైనా ఉత్తర్వుద్వారా బలంగా నమ్మింపజూస్తే వ్యతిరేకించాలని ఆయన అన్నారు. సగౌరవంగా మసీదును వేరేచోటికి తరలించే ప్రతిపాదన పరిషత్ ప్రతినిధివర్గం పూర్తిగా ఆమోదిస్తుందని ఆయన చెప్పారు.

మహారాష్ట్రలో పెచ్చరిల్లిన కులకక్షల కొట్లాటలు

దేశంలోని అనేక ప్రాంతాలలో మాదిరిగానే, మహారాష్ట్రలో కూడా కులఘర్షణలు పెచ్చరిల్లుతున్నాయి. ఏదో ఒక సాకుతో ఈ ఘర్షణలు జరగడం, మరణాలు సంభవించడం పరిపాటియిపోయింది. ఇటీవల నాగపూరు జిల్లాలోని మఖర్‌దోడ్డా అనే గ్రామంలో ఇరువర్గాలమధ్య ఘర్షణ జరిగి ఒక వ్యక్తి మరణించగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మరణించిన వ్యక్తి యువకుడు. ఇతని పేరు రమేష్ హోలేలాల్. ఇతను వెనుకబడిన కులానికి చెందినవాడు. అగ్రవర్ణానికి చెందిన ఒక యువతిపై అత్యాచారం జరపడానికి ఈ యువకుడు ప్రయత్నించాడన్న ఆరోపణ రాగా, యువతి తరువారు వెనుకబడిన కులాలపై దాడులు జరిపారు. అప్పుడు పెద్దయెత్తున ఘర్షణ జరిగింది. దాడిచేసిన నేరస్థులను పోలీసులు అరెస్టుచేసిన దరిమిలా అగ్రకులాల వారు, ఆ గ్రామంలోని అంబేద్కర్, బుద్ధుని విగ్రహాలను ధ్వంసం చేశారు. విగ్రహాలను ధ్వంసం చేసింది శివసేన వారని పోలీసులు చెప్పారు. యువతిపై అత్యాచారానికి ప్రయత్నించిన వారిని శిక్షిస్తామని ఈ శివసేన మద్దతుదారులు రమేష్‌ను, అతని సోదరుని చితకబాదారు. వీరిద్దరినీ ఆసుపత్రిలో చేర్చగా, రమేష్ మరణించాడు. రమేష్‌ను హత్యచేశారన్న అభియోగంపై కుణలిక్ రఘుత్, బంధువకోడే అనే వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు వార్త తెలియగానే 500 మంది హారణాయుధాలు చేతబట్టి నియోబౌద్ధుల ఇళ్లపై దాడిచేసి రాళ్లు రువ్వారు. అంబేద్కర్, బుద్ధ విగ్రహాలను ధ్వంసం చేశారు. అదనపు పోలీసు బలగాలను ఆ గ్రామానికి తరలించారు.

సర్వేషన్లపై

కాజీ జరిమాన్ మున్సిఫ్ జాన్ తీర్పు

సుప్రీంకోర్టును గౌరవించండి

యావద్భారతదేశం నేడు రిజర్వేషన్ల కార్చిచ్చుతో దహనమైపోతోంది. రిజర్వేషన్ల ముసుగులో పాలకులు పదవులను పదిలం చేసుకొనే నేపథ్యంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుచున్నారు. 19వ శతాబ్దంలో షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు 22.5% రిజర్వేషన్లు కేటాయించింది. 20వ శతాబ్దం అంచును దాటుకొని 21వ శతాబ్దపు పాలమేరలోకి వెళుతున్న ప్రస్తుత తరుణంలో తిరిగి వెనుకబడిన తరగతులవారికి 27% రిజర్వేషన్లను కల్పించి వెనుకటి శతాబ్దానికి నెట్టవద్దు. ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌గారు 10 సంవత్సరములు తరువాత రిజర్వేషన్లు అవసరంలేదని చెప్పిన మాట ఈనాడు నాయకులు మరచారా? నేడు మన పాలకులు ఆయన మాటలకు విలువ నివ్వడం అంటే యదేనా? ప్రతి 5 ఏండ్లకు ఒకసారి మారే ప్రతి ప్రభుత్వం 10 సంవత్సరములపాటు రిజర్వేషన్లు పెంచుకొంటూ పోవడమేనా? దేశంలోని 52% వెనుకబడిన తరగతుల ప్రజలు తమస్థితి పుంటారనుకొని 59.5% రిజర్వేషన్లు చేసి మండల్ కమిషన్ సిఫార్సులు అమలుచేయడం శోచనీయం. ఈనాడు దేశంలో రెండు వేల కులాలు వున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అగ్రకులాల్లో పేదవారు వున్నారని, వెనుకబడిన తరగతులలో ధనికులూ వున్నారని గ్రహించలేదా?

ఏకపక్ష స్వార్థపూరిత నిర్ణయంతో ప్రొఫెసర్ రాయబర్మన్, డాక్టర్ శ్రీనివాసులు వారలు మండల్ కమిషన్ నిర్ణయాలు గైకొన్నట్లు ప్రకటించడం విచారకరం. వాస్తవానికి మండల్ కమిషన్ తయారుచేసినవారిలో ఒక్క 'మండల్' తప్ప మిగతావారంతా వెనుకబడిన వర్గాలకు చెందినవారన్న విషయం అందరూ గమనించదగ్గ విషయం.

వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్లు కల్పించమని రాజ్యాంగంలో పొందుపరచిన మాటలు ప్రభుత్వానికి గుర్తున్నాయి కానీ, అదే రాజ్యాంగంలో కుల, మత, జాతి బేధం లేని రాజ్యమే లౌకిక రాజ్యమని, ఇది ప్రజాస్వామ్యానికి మూలస్థంభమన్న విషయం అగ్రకులములోని పేదవారికి, వెనుకబడిన కులములోని పేదవారికి మరియూ మూడవదైన ప్రతిభను కూడా గుర్తిస్తూ, జాతి-మత విచక్షత లేకుండా అన్ని వర్గాలవారికి వర్తింపచేయడం ఎంతేని అవసరం.

ఈనాడు యువతీయువకులు రిజర్వేషన్లకు అనుకూలురూ, వ్యతిరేకులూ అవే రెండు వర్గాలుగా చీలిపోయి బంద్‌లు, రాస్తారోకోలు నిర్వహిస్తూ, ప్రభుత్వం (మన) అన్నులకు ఎనలేని నష్టంచేస్తూ మనలను, మనమే పాడుచేసుకుంటూ వున్నామన్న విషయాన్ని గ్రహించి, ఎటువంటి ఆత్మహత్యలకు పాల్పడక, దేశ విద్రోహశక్తులకు చేయూతనివ్వక, శాంతియుతంగాను, ప్రస్తుతం మండల్ కమిషన్ నిచేదిక అమలుపై సుప్రీంకోర్టు నిలుపుదల ఆదేశం మేరకు అత్యున్నత న్యాయస్థానాన్ని గౌరవించి చర్చలద్వారా రిజర్వేషన్ల సుడిగుండం నుండి బయటపడగలరని నా ఆశాభావం.

-అమ్మినేని క్రిష్ణప్ప చౌదరి
పుట్టపర్తి

తగని నిర్ణయం



మండల్ సిఫారస్ మేరకు మన ప్రధానిగారు తీసుకున్న నిర్ణయంవల్ల భారతదేశంలో తల ఎత్తిన ఉద్రిక్త పరిస్థితి అంతా ఇంతాకాదు!

పూర్తిగా ఈ విధానం రద్దుచేసి నిజమైన నాయకులు ఎవరైనా ఉంటే ధైర్యంతో వారికి ఉన్న ఆస్తులను సమాజపరంచేసి త్యాగం చేసేవారు స్వాస్థ్యవాదం అని వ్రాసి ఉన్న కాగితాలను రాజ్యాంగంనుండి వెతికించి బయటకు తీస్తే అంతకంటే కావలసినది ఏమీ లేదు.

వేణు,
కారంపూడి.

ఈ పద్ధతి మార్చాలి

ఆధునికంగా ఎంతో అభివృద్ధిచెంది 21వ శతాబ్దంలోకి ప్రయాణిస్తున్న మనం యింకా అనాగరికులలాగ కులాలపేరిట, మతాలపేరిట కొట్టుకోవడం సిగ్గుచేటు.

మనం ఎన్నుకున్న నాయకులు తమ స్వార్థంకోసం కులతత్వాన్ని రెచ్చగొడుతూ, మండల్ నివేదికను అమలు పరుస్తున్నారంటే కులంపేరిట, మతం పేరిట మారణహోమాలు సృష్టించి రాజ్యాంగ నిర్మాతలు కలలోకూడా వూహించని దుష్ట సంస్కృతికి శ్రీకారంచుట్టడం సిగ్గుచేటు.

రిజర్వేషన్‌ల వలన విద్యార్థులు రెండువర్గాలుగా (అనుకూల, వ్యతిరేకులుగా) చీలి కొట్టుకుచేబడులు ఆర్థిక ప్రాతిపాదికమీద రిజర్వేషన్‌లు కావాలని ప్రభుత్వంమీద డిమాండ్‌చేస్తే ఎంతో ఉత్తమంగా వుంటుంది.

రెండువర్గాలలోనుకూడ ధనవంతులు, పేదవారుకూడా వున్నారు కనుక అన్ని కులాలోను ఆర్థిక స్తోమత లేనివారిని గుర్తించి వారికి రిజర్వేషన్‌లు కల్పించవలసిన అవసరం ఎంతైనావుంది. రిజర్వేషన్‌కి వ్యతిరేకంగా కొందరు, అనుకూలంగా కొందరు ఆందోళనలు జరిపి, తన్నుకుంటే నాయకులు తమ ప్రయోజనాని) అవసరాలను నెరవేర్చుకుంటున్నారు. అందువలన అందరుకలసి ఈ పద్ధతిని మార్చాలని కుల ప్రాతిపదికపై కాకుండా "ఆర్థిక ప్రాతిపదికపై" రిజర్వేషన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చాలామంచిది. పూర్తిగా కులవ్యవస్థను నిర్మూలించడానికి యువత కృషిచేయాలి. అపుడే దేశం ముందడుగువేస్తుంది.

- కె. విజయ
నర్సీపట్నం

చర్చా వేదిక

కులప్రాతిపదిక తగదు

సామాజిక, ఆర్థిక, విద్యా ప్రాతిపదికలపై రిజర్వేషన్లు ఎప్పుడూ సమర్థనీయమైనవే. కాని కులతత్వంపై రిజర్వేషన్లను సమర్థించరాదు. నేడు దేశంలో ఉద్రేకాలతో, ఆవేశ కావేశాలతో అలజడులు జరగటానికి ఇదే కారణము. ఈ రిజర్వేషన్ సమస్యను, దాని పూర్వాపరాలను, అందిమిడియున్న ప్రమాదాలను తెలుసుకోకుండా మన దేశయువత ఈ అలజడులకు లోనై భావి జీవితంలో కలుగు ఆపార నష్టానికి గురియగుచున్నారు. ఈ సమస్యను జటిలమైనదైనా రాజకీయ నాయకుల కుయుక్తుల వల్ల దేశానికి, యువత భావికి గూడా ప్రమాదమైనదిగా తయారైంది. ఈ విషయాన్ని విమర్శనాత్మకముగా చూడవలసి యున్నది.

మండల్ కమిషన్ దేశంలో గల జిల్లాలలో 405 జిల్లాలు పర్యటించి సామాజికంగా, ఆర్థికంగా, విద్యావరంగా వెన

ఒరులేనుని మొనరించిన నరవర యుక్తియము తన మనంబున కగు దా
నొరులకు నది సేయుటకి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

సద్భావన

మొన్న కర్నాటకను ఒక 'మావు' చూసి వెళ్లిన రాజీవ్ గాంధీకి నిన్న ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టిన రాజీవ్ గాంధీకి ఎంతో తేడా కనుపించింది. కర్నాటక పరిణామాల ప్రేరణతో బలప్రదర్శనకు, బాహాటమైన నిరసనకు సిద్ధపడిన మన రాష్ట్రంలోని అసమ్మతి వర్గానికి కాంగ్రెస్ అధ్యక్షుని వైఖరి గొంతులో వచ్చి వెలక్కాయ మాదిరిగా బొత్తిగా మింగుడు పడి ఉండదు. వీరేంద్రపాటిల్ పట్ల దురహంకారంతో వ్యవహరించినందుకు రాజీవ్‌గాంధీని లోకమంతా చీవాట్లు పెట్టింది. వాటితో ఆయన తల బొప్పి కట్టి ఉండాలి. అందుకే సద్భావనా యాత్రకై మన రాష్ట్రానికి వచ్చిన రాజీవ్‌గాంధీ నిజంగానే సద్భావం తొణికిసలాడుతూ వ్యవహరించారు. పాచికలను జేబులో నుంచి బయటకు తీయకుండా జాగ్రత్తపడ్డారు. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి ఢోకా ఉండదని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. సందేహాతీతంగా స్పష్టపరిచారు. దీని అర్థం డాక్టర్ చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పీఠంలో పదవీకాలం పూర్తి అయే వరకూ నిరాఘాటంగా కొనసాగనిస్తారని కాకపోయినా, ప్రస్తుతానికి అసమ్మతి నప్పలుడక వని మాత్రం భావించవచ్చు. త్వరత్వరగా సంభవిస్తున్న జాతీయ రాజకీయ పరిణామాల దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్‌లో కీచులాటలను ప్రోత్సహించడం హితవు కాదని కూడా రాజీవ్‌గాంధీ భావించి ఉండవచ్చు. కారణం ఏది అయినప్పటికీ డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి మరోసారి గండం తప్పింది. ఇది ఎంతో సంతోషదాయకమైన అంశం.

డాక్టర్ చెన్నారెడ్డికి రాజీవ్‌గాంధీ అభయహస్తం చాచడం ఇది తొలిసారికాదు. ఇంతకుముందు కూడా ఒకటి, రెండుసార్లు రాష్ట్రానికి వచ్చినప్పుడు మాజీ ప్రధాని ఇలాగే చెన్నారుకు అభయం పలికారు. ఆ మాటను అలాగే నిలబెట్టుకొంటూ వచ్చారు. చెన్నారెడ్డి ప్రభుత్వం కుత్తుకపై అసమ్మతి కత్తి మాత్రం అప్పటికీ ఇప్పటికీ అలాగే వేళ్లాడుతూ ఉంది. అంతేకాదు ఈ కత్తి గతంలో కంటె ఇప్పుడు మరింత పదునుదేరింది. దీనిని బట్టి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం పట్ల అధిష్ఠానవర్గానికి హృదయపూర్వకమైన ప్రేమాభిమానాలు లేవని భావించడానికి ఆస్కారం కలుగుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికీ బలంగానే ఉన్న ప్రతిపక్షానికి సందు ఇవ్వరాదనే దృష్టితో, విధిలేని పరిస్థితులలోనే డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం మద్దతును పొడిగించుకొంటూ పోతున్నదని అనుకోవలసి వస్తున్నది. ఈ అర్థ మనస్కమైన అండదండలను అధిష్ఠానవర్గం ఎంత కాలం ఇస్తుందో, బుద్ధిమార్చుకొని చిత్తశుద్ధితో దన్ను నిలిచే వైఖరిని సంతరించుకుంటుందో లేక ఏదో ఒక ముహూర్తాన చెన్నా సర్కారుకు తాను కట్టిన ఆ మూడు ముళ్లూ పుటుక్కున తెంపివేస్తుందో వేచి చూడాలి.

రాజీవ్‌గాంధీ మరొకసారి మరింత స్పష్టంగా చెన్నారెడ్డికి అభయం ప్రకటించిన సమయంలోనే అధిష్ఠానవర్గానికి అసమ్మతి వర్గం తన గొంతును మరింత బిగ్గరగా వినిపించిందని వార్తలు చెబుతున్నాయి. దీనిని ఆంతరంగిక ప్రజాస్వామ్యమని కాంగ్రెస్ నాయకత్వం మనంగా చెప్పుకోవచ్చు. ఇదే విధమైన ప్రజాస్వామిక నిరసన రాజీవ్‌గాంధీ నాయకత్వం ఎడల వ్యక్తమైతే అధిష్ఠానవర్గం సహించగలుగుతుందా? సహించజాలదు. అందుచేత అధిష్ఠానవర్గం తాను ఇవ్వదలచినన్నాళ్లూ చిత్తశుద్ధితో మద్దతు ఇవ్వడం రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటర్లకు నైతం అదే మాదిరిగా క్రమశిక్షణ నేర్పడం పద్ధతి అవుతుంది. అంతేగాని ఒక చేత్తో అసమ్మతి కుంపటిని ఎగసన దోయడం, ఇంకో చేత్తో చెన్నారెడ్డి ప్రభుత్వానికి అభయ'హస్తం' చాచడం ద్వంద్వ ప్రమాణాల కిందికి వస్తుంది. అసమ్మతిని క్షమించేదిలేదనీ, ముఖ్యమంత్రితో చర్చించి వివాదాన్ని పరిష్కరించుకొని అసంతృప్తిని విడనాడుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని రాజీవ్‌గాంధీ చేసిన హెచ్చరిక ఆచరణ రూపం ధరిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అంతకుమించిన మేలు ఇంకొకటి ఉండదు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కూడా నిర్ణయాలలో పట్టు విడుపులు ప్రదర్శిస్తున్నారు. సబ్సిడీ బియ్యం విషయంలో ఆయన వైఖరిలో మార్పు ఇందుకు తాజా తార్కాణం. అసమ్మతి వర్గం పట్ల పగను, ద్వేషాన్ని కాక ప్రేమను, ఆదరాన్ని ప్రదర్శించి వారిని తన వెంట నడిపించుకుపోయే విజ్ఞత ఆయనలో ఇంకా లోపించలేదని ఆశించవచ్చు. ఎలాగైతేనేమి రాష్ట్ర కాంగ్రెస్‌లో పొరపొచ్చాలు సమసిపోయి సామరస్య సద్భావనలు వెల్లివిరిసే రోజు చేరువలోనే ఉందని ఎదురు చూద్దాము.

రాష్ట్ర రాజధానిలో రాజీవ్‌గాంధీ జరిపిన సద్భావనయాత్ర కాంగ్రెస్‌కు, రాజీవ్ నాయకత్వానికి రాష్ట్రంలో తగ్గని జనాదరణను మరొకసారి రుజువు పరచింది. కొద్ది మాసాల క్రితం రాజీవ్‌గాంధీ రాష్ట్రంలో పర్యటించినప్పుడు కూడా ప్రజలు ఇలాగే తండోపతండాలుగా ఆయనను తిలకించారు, ఆలకించారు. ప్రజలు అధికసంఖ్యలో పోజరుకావడమే వలుకుబడికి గీటురాయి అయితే రాజీవ్‌గాంధీకి రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు మెండుగా ఉన్నాయని ఈ సద్భావనయాత్ర మరోసారి రుజువు చేసిందని భావించవచ్చు.

ఈ యాత్ర ఏ సద్భావన కోసమైతే జరుగుతున్నదో అది ఈ సమయంలో ఏ మాత్రం వర్ధిల్లినా హర్షించదగిన అంశమే. దురదృష్టవశాత్తూ ఇదే గగనకుసుమం అవుతున్నది. భిన్నమతాల మధ్య సామరస్య సౌభ్రాతృత్వాలకు అప్పుడప్పుడూ భంగం వాటిల్లడానికి కారణం వారి మధ్య సద్భావన లేక పోవడం కాదు. రాజకీయ శక్తులు స్వీయ ప్రయోజనాల కోసం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి వారి మధ్య గల సద్భావనను కొల్లగొట్టడమే అందుకు ప్రధాన కారణం. క్రూరమైన ఈ స్వీయ ప్రయోజనాల వేట ఆపితే సద్భావన యాత్రల అగత్యమే ఉండదు.

ప్రపంచరాజ్యాలన్నింటికీ తలపడుతున్న ఇరాక్ నియంత ఆంతర్యం ?

ఆగస్టులో ఇరాక్ కువైట్‌పిద బండెత్తి దురాక్రమణ ఆరంభించిన తత్తరిపాటుగా దాదాపు ప్రపంచం అంతటా డీజిల్, పెట్రోల్, కిరోసిన్ వంటి ఇంధన తైలాల ధరలు ఎన్నడూ కని విని ఎరుగని రీతితో పెరిగిపోతున్నాయి. చాలా దేశాలలో లీటరు తైలాలకు కిలుకులు పర్చి ఉంది. ఇపుడు భారత ప్రభుత్వం 25 శాతం గల్ఫ్ సుంకాన్ని విధించాల్సి వచ్చింది. పైగా త్వరలో వాటికి రేషనింగ్ పెట్టవలసి రావచ్చుననే ఆందోళన కూడా కలుగుతోంది.

అభివృద్ధి చెందుతున్న దేశాలకే గాక- ప్రపంచ రాజ్యాలన్నింటికీ ఆర్థిక భారాన్ని అధికాధికంగా పెంచే ఇరాక్ చర్యల్ని ఐక్యరాజ్య సమితిలోని దేశాల్లో 99 శాతం ఏకకంఠంతో నిరసించాయి. యుద్ధోన్మాదానికి లోనైన ఇరాక్‌పై దిగ్బంధాలు అమలు జరుపుతు ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులూ చేరకుండా చూస్తున్నయ్.

అయినా సరే- ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ అణుమాత్రమయినా, తన దురాక్రమణ పంథా మార్చుకోకుండా, కొనసాగిస్తున్నాడు.

యుద్ధ శక్తులూ, బలగాలూ ఇరాక్ కంటె-ఆ పరిసరాల్లో తన శత్రు దేశాలకే ఎన్నోరెట్లు ఎక్కువగా వున్నా సద్దాం మొండివైఖరిని వదలకుండా ఉండడానికి కారణం ఏమిటి?

ప్రపంచ రాజకీయ విశ్లేషణలో అనుభవజ్ఞులు ఇందుకు మూడు కారణాల్ని చెబుతున్నారు.

ఒకటి : నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాల దిగ్బంధం ఎంత కష్టనష్టం అయినా జరుగుచుండలే నిండా వాటిని దాచిపెట్టుకోగలడనే ధీమా.

రెండవ : తమకంటె అనేకరెట్లు బలగాలులున్నాకనే- అమెరికా, దాని మిత్ర రాజ్యాలతో యుద్ధం చేయవలసి వచ్చినా సరే- అంతిమంగా తమ లక్ష్యం నెరవేరగలదన్న నమ్మకం.

మూడు : ఒకవేళ అంతిమ పరిస్థితులు యుద్ధం జరిగిపోలు సందికి ఒడింబడినా- కువైట్ మాత్రం తను భూభాగంగా మిగిలి ఉరుతుందనే విశ్వాసం. ప్రస్తుతం ఈ కారణాల్ని సమర్థించే ఉదాహరణలు చాలానే వున్నవంటున్నారు.

ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని అనుసరించి మిగిలిన అన్ని దేశాలూ నిత్యావసరాల సరఫరాను ఆపేసినా- లిబియా, యెమెన్, ఉత్తర కొరియా, వియత్నాంలు విమానాలలో ఆహార పదార్థాలు వగైరా కొంతైనా పంపుతూనే వుంటాయన్న భావం కలుగుతూ వుంది.

న్యాయం, నాగరికత, సభ్యత తెలిసిన దేశాలన్నీ వెలిపేసినా ఇరాక్ సుదీర్ఘ కాలం ప్రతిఘటించగలనని భావించడానికి మరో కారణం కూడా వుంది. భూజల, వాయు మార్గాలన్నీ బంధించిన అమెరికా మిత్ర రాజ్యాలకు ప్రతిగా గత 33 శాతం కమిషన్ ముట్టవచ్చు. ఈ ఇంధన తైలాల్ని ఇరాన్ మామూలు రేట్లకంటె తక్కువకే (బేరల్ 30 డాలర్లు) అమ్మే అవకాశం కూడా వుంది.

అంతేగాక పూర్వం ఇరాక్ - ఇరాన్ రాజ్యాల మధ్య ఈ తైలాల సరఫరా కోసం నిర్మించిన 40 కి.మీ. పైపులైను ద్వారా; లారీ టేంకర్ల ద్వారా కూడా ఈ చాటుమాటు వ్యవహారం సాగవచ్చు.

ఈ దొంగదోవ పద్ధతిలో ఇరాక్ అనేక దేశాలకు ఇందన తైలాల్ని అమ్మి, ఆహారాది నిత్యావసర పదార్థాలను దండిగా సంపాదించుకొనవచ్చునన్నా అనుభజ్ఞులు ఊహిస్తున్నారు.

మిగతా దేవటి సంచికలో

-సోల్మన్ రాజు శ్రీ పొగిరావు



ఆయిల్ స్మగ్లింగ్‌కు ఇరాక్ ఉపయోగిస్తున్న ఖరగ్ ద్వీపంలోని చమురు తరలింపు కేంద్రం

డాక్టర్ మర్కటరావ్

ఈ పత్రికలు ఎవరివో అనవలసి వచ్చినందుకు క్షమించండి ? ఇది వాస్తవమే! ఒక పాప కాలపు బాండేజీ కదుతున్న కోతిని, దగ్గర వుండి నేర్పుతున్న సర్కసును, చిరు సర్కసులు నిర్వహిస్తున్న పాపను గమనించారు గదా! బ్రిటన్‌లోని కొన్ని చిన్న ఆస్పత్రులలో సర్కస్ పాపల దారుణంగా వుంది. డెబ్బలు తగిలిన పేషంటులకు రోజువారీ శుభ్రం చేసి బాండేజీ కట్టే సిబ్బందికి తగినంతమంది దొరకకపోవడంతో డాక్టర్లకు ఒక అమోఘమైన ఆలోచన వచ్చింది. దీని ప్రకారం పేరిజాతి కోతులకు శిక్షణ ఇచ్చి ప్రయోగాలు జరపగా సత్ఫలితాలు వచ్చాయి. బాల బాలికలకు ఈ వైద్యసేవలు చేయడం అన్ని విధాల సంతృప్తి కలగడమే కాదు పిల్లలకు కూడా ఆనందంగా వుంది. ఫొటోలో వున్న పాపను చూడండి! ఆస్పత్రుల నిర్వహణలో ఈ ప్రయోగ ఫలితాలు గొప్పవులువున్ను లిఖాయి. తర్వాత తర్వాత ఈ మర్కటపైద్యులు ఏవి బాధ్యతలను తీసుకుంటాయో? డార్విన్ కనుక బ్రతికివుంటే ఈ పరిణామం గురించి ఏం చెప్పేవాడో?

వెయ్యివిజయాలు సాధించిన జాకీలు

గుర్రపు పందెములలో గుర్రం ఎక్కి (గుర్రం ఎక్కడం అంటే పేరేగా అర్థం చేసుకోవద్దు సుమండీ) దాన్ని పరుగెత్తించేవాళ్లను జాకీలు అంటారు. ఈ గుర్రపు పందెములలో పి. శంకర్, పాండు భాడే, ఎం. జగదీష్, కరణ్‌సింగ్, షమ్ముచవాన్, వసంతషిండే, రాబ్ సేకార్నర్ అనే జాకీలు ఒక్కొక్కరు వెయ్యి విజయాలు సాధించారు.

భాగవత ప్రవచనాలు-41

సమర్పణమహిళకుసహజగుణం

ఉత్తర అలా దీనంగా వేడుకుంటున్న వేళలోనే కృష్ణదేవుడు జరుగుతున్నది ఏమిటన్నది గ్రహించుకున్నాడు. 'ఇదీ అశ్వత్థామ' వనే. అపాండవం కావాలని అతడు ప్రయోగించిన దారుణాస్త్ర ప్రభావమిది. ఇదిగో పాండవులను కూడా ఈ అస్త్రప్రభావం చుట్టుముడుతూ సాగనున్నది. ఇక దీనిని పాగనివ్వకూడదు. అనుకుంటూ తన వైష్ణవ తేజాన్ని ప్రసరింపజేసి అశ్వత్థామ విడిచిన అస్త్రప్రభావాన్ని రూపుమాపి వేశారు.

పాండవులు తెప్పరిల్లారు. విలవిలలాడుతున్న ఉత్తరకు ప్రశాంతత చిక్కుతోంది. గర్భస్థ శిశువునకు ఒకానొక దివ్యరూపం తనను అక్కున చేర్చుకుంటున్న అనుభూతి కలిగింది. అగ్నిగుండం లాంటి ఆ గర్భం, ఇప్పుడా శిశువునకు దేవుని సన్నిధిగా, ఒక గర్భగుడిగా రూపుచెందింది. శిశువు ఆ తేజస్సులో నేడ తిరుతున్నాడు.

వ్యాసాది మహర్షులందరూ శ్రీకృష్ణుని దివ్యకరుణా విశేషానికి తమ తమ మనస్సులతోనే అంజలి ఘటిస్తున్నారు. : 'అర్జునుని నిలబెట్టిన ఆ దేవుడే, ఆ అర్జునుని మనుమడైన ఈ శిశువును కూడా నిలబెట్టుదున్నాడు కదా! అవును. దరమయుద్ధం చేయడానికి అతను, ధర్మసంస్థాపన చేయడానికి ఇతను ఈ పాండవులు అదృష్టవంతులు. దైవానికి అనుగుణంగా జీవితాలను నడపాలి - అన్న దీక్షను స్వీకరించిన ధన్యజీవులు వీళ్లు. జీవితాలనుండి, తమ జీవితాలనుండి అసురు పీడేమి కోరుకోవడంలేదు. ధర్మబద్ధంగా జీవించి దేవుని కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నదే వీరి తపన. అందుకే, శ్రీకృష్ణుడు వీరిని, వీరి కుటుంబాలనూ ఇంతగా దగ్గరకు తీసుకున్నాడు. అసలు వీరి కోసమే రగిలినట్లుగా అన్నంతగా దగ్గరకు తీసుకున్నాడు. నడుస్తున్న ఈ దృశ్యాలు ఈ సృష్టి పథలోనే అపురూపమయినవి'-అనుకుంటూ అంజలి ఘటిస్తున్నారు.

శ్రీకృష్ణుడు ఉత్తరపైపు చూస్తూ, 'తృప్తిగా ఉందా? ప్రశాంతత చిక్కింది కదా! హాయిగా ఉన్నావుగా? బిడ్డను గూర్చిన నీలెంగ ఇక తొలిగిందికదా!'.. అన్నట్లుగా ఒక చిరునవ్వు నవ్వాడు. వెన్నెల లాంటి చిరునవ్వది. అమృత స్పర్శను అందించే చల్లని చిరునవ్వది. ఆచిరునవ్వుకు ఉత్తరముఖం మరింత విప్పారింది. వెన్నెలకు కలువలా విప్పారింది. అవును అతడి చిరునవ్వు అలాంటిది. చీకుచింతల నుండి ఈ వలకులాగి, ఎటువంటి వారినైనా సవ్వించగలిగిన చిరునవ్వది. అనవ్వు ఎప్పటికప్పుడు క్రొత్తగానే ఉంటుంది. క్రొత్త క్రొత్త శుభాలను అందిస్తూనే ఉంటుంది. ఉత్తరే కాదు అక్కడున్నవారందరూ ఆ నవ్వుచేత ఆకట్టుకోబడి అలా ఉండిపోయారు. 'శిష్టులను ఇట్టే ఆకట్టుకుంటుంది. దుష్టులను ఇట్టే ఆటకట్టిస్తుంది. ఈనీ చిరునవ్వు'- అనుకుంటూ అందరూ మురిసిపోతున్నారు.

ఈ ఘట్టాన్ని రచించిన వ్యాసుడు ఆ ఘట్టం లోనికి ఇంకా అలా చూస్తూనే ఉన్నాడు. అందరూ కృష్ణుణ్ణే చూసి మురిసిపోతూ ఉంటే, కృష్ణుడు ఉత్తరను చూసి మురిసిపోతున్నట్లుగా వ్యాసునికి గోచరించింది. పులకిస్తున్న తనువుతో అతడా శ్రీకృష్ణుని 'మురిపంలోనికి మరింతగా తన చూడ్కులను నారించాడు.

-'ఈ ఉత్తర ఎంతటి భాగవతమూర్తి' దావానలం, అశ్వత్థామ అస్త్రంనుండి వెలువడిన దావానలం తననూ, తన గర్భాన్ని దారుణంగా చుట్టుముట్టి దహించివేస్తూ ఉంటే, ఆమె అంటుంది కదా! 'తండ్రీ! ఈ దావానలం నాగర్భస్థ శిశువును దహించి వేస్తూ ఉన్నది. అతడు తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నాడు.' అని అహో ఏమి ఆస్థితి! దావానలం ఆమెను దహించడం లేదా? ఆమెను దహించిన తరువాతనే కదా అది ఆమె బిడ్డను దహించగలుగుతుంది? కానీ, ఆమెకు తనను దహిస్తున్న సంగతి గమనికకు రావడంలేదు. ఆమె దృష్టి అంతా ఆ బిడ్డపైనే. ఆబిడ్డ ఎలా బ్రతికి బట్టకడతాడనే! ఓహో! తనను గూర్చినాక. తన బిడ్డను గూర్చి మాత్రమే ఆలోచిస్తున్న ఈ మాతృమూర్తి ఎంతటిది! పైగా ఆ బిడ్డను కూడా ఆమె తన బిడ్డగా కాక, పాండవ వంశాంకురంగా దర్శిస్తూఉన్నది. ఆ వంశాన్ని నిలబెట్టడం కోసమే ఈ బిడ్డ తనలో రూపుదిద్దుకుంటున్నాడని, అంతబాధలో కూడ గమనించగలిగిన ఆ తల్లి ఎంతటిది! శ్రీకృష్ణుడు ఉపదేశించిన నిష్కామస్థితికి ఈ తల్లి ఒక విశిష్టమైన ఉదాహరణగా గోచరిస్తూ ఉన్నది. మానవ జాతికి 'బ్రతుకును మామూలుగా గాక, ఇలా బ్రతకండి' అని ఉపదేశిస్తున్నది. ఈమెను చూస్తూ ఈమెలా బ్రతకగలగాలేగాని, మానవ జీవితం ధన్యమైపోదూ!

ఇంకొక చిత్రం! బాధతో దగ్గరయిన వేళ రక్షించమని కోరుతూ నీచెల్లెలి కోడలను అని చమువు చూపింది. మళ్లీ అంతలోనే 'వందలాది బ్రహ్మాండభాండాలను లీలగా, అవలీలగా నీకుక్షిలో దాచ్చిన వాడవు. అలాంటి నీకు ఒక స్త్రీ గర్భాన్ని రక్షించడం అన్నది ఏమంత పని ప్రభూ!' అంటూ ఆతడికి నమస్కరించింది. బంధువుగా దగ్గరవుతూనే, బ్రహ్మాండ భాండాలను ధరించిన సర్వాంతర్యామిగా శ్రీకృష్ణుని దర్శించగలిగిన ఆమె సంస్కారం ఎంతటి దివ్యమైనది. బంధువు అనగానే ఎంతటి వాళ్లకైనా ఒక పొరకప్పుతుంది. ఇక అతడిని బంధువుగా చూడటం తప్ప, అంతకుమించి చూడలేని స్థితి ఒకటి ఏర్పడుతుంది. అలాంటి స్థితికి అతీతంగా నిలచి పాండవులకు తగిన కోడలుగా వెలుగు గలిగిన ఈమె ఎంతటి దన్యురాలు! ఈమెలా మానవులు తమ బంధుత్వాలను సద్వినియోగం చేసికోగలిగితే, ఈమె ఎలాంటి రక్షణ పొందగలిగిందో అలాంటి రక్షణ అనుక్షణం పొందగలుగుతారు. ఇన్ని విధాలుగా దివ్యత్వాన్ని ప్రకటిస్తున్న, ఇన్ని విధాలుగా మానవత్వాన్ని పరిమళింపచేస్తున్న ఉత్తరను చూసినపుడు, ఉత్తరలో తనను చూసుకుంటున్నప్పుడు ఆ కృష్ణదేవునికి ఆమె యెడల మురిపెం కలగడంలో ఆశ్చర్యమేముంది!

దర్శనం ఇలా కొనసాగుతూ ఉండగా, వ్యాసభగవానుడు పులకితగాత్రుడై పోతున్నాడు. విడ్డూ! ఉత్తరా! నీవు ధన్యురాలివమ్మా? ధన్యురాలివి-అంటూ పొరలి పొరలి దీనంగా వేడుకుంటున్న వేళలోనే కృష్ణదేవుడు జరుగుతున్నది ఏమిటన్నది గ్రహించుకున్నాడు. 'ఇదీ అశ్వత్థామ' వనే. అపాండవం కావాలని అతడు ప్రయోగించిన దారుణాస్త్ర ప్రభావమిది. ఇదిగో పాండవులను కూడా ఈ అస్త్రప్రభావం చుట్టుముడుతూ సాగనున్నది. ఇక దీనిని సాగనివ్వకూడదు. అనుకుంటూ తన వైష్ణవ తేజాన్ని ప్రసరింపజేసి అశ్వత్థామ విడిచిన అస్త్రప్రభావాన్ని రూపుమాపి వేశారు.

పాండవులు తెప్పరిల్లారు. విలవిలలాడుతున్న ఉత్తరకు ప్రశాంతత చిక్కుతోంది. గర్భస్థ శిశువునకు ఒకానొక దివ్యరూపం తనను అక్కున చేర్చుకుంటున్న అనుభూతి కలిగింది. అగ్నిగుండం లాంటి ఆ గర్భం, ఇప్పుడా శిశువునకు దేవుని సన్నిధిగా, ఒక గర్భగుడిగా రూపుచెందింది. శిశువు ఆ తేజస్సులో నేడ తిరుతున్నాడు.

వ్యాసాది మహర్షులందరూ శ్రీకృష్ణుని దివ్యకరుణా విశేషానికి తమ తమ మనస్సులతోనే అంజలి ఘటిస్తున్నారు. : 'అర్జునుని నిలబెట్టిన ఆ దేవుడే, ఆ అర్జునుని మనుమడైన ఈ శిశువును కూడా నిలబెట్టుదున్నాడు కదా! అవును. దరమయుద్ధం చేయడానికి అతను, ధర్మసంస్థాపన చేయడానికి ఇతను ఈ పాండవులు అదృష్టవంతులు. దైవానికి అనుగుణంగా జీవితాలను నడపాలి - అన్న దీక్షను స్వీకరించిన ధన్యజీవులు వీళ్లు. జీవితాలనుండి, తమ జీవితాలనుండి అసురు పీడేమి కోరుకోవడంలేదు. ధర్మబద్ధంగా జీవించి దేవుని కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నదే వీరి తపన. అందుకే, శ్రీకృష్ణుడు వీరిని, వీరి కుటుంబాలనూ ఇంతగా దగ్గరకు తీసుకున్నాడు. అసలు వీరి కోసమే రగిలినట్లుగా అన్నంతగా దగ్గరకు తీసుకున్నాడు. నడుస్తున్న ఈ దృశ్యాలు ఈ సృష్టి పథలోనే అపురూపమయినవి'-అనుకుంటూ

అన్నారేమో 'స్త్రీలు సేవాధ్యయనం చేయకపోయినా కొంచెమున్నిగిపోయేదేమి లేదని! వేదాలు ఏ స్థితిని ఉపదేశిస్తున్నాయో, ఆ స్థితిలో వారు నిరంతరం జీవిస్తున్నప్పుడూ, ఎవించగలిగినప్పుడూ వారికి వేదాధ్యయనం చేయకపోతే మాత్రం నష్టమేమిటట!' త్యాగమువలన మాత్రమే అమృతత్వం లభిస్తుంది. అని ఉపదేశిస్తున్నది వేదం! త్యాగంవలన ఎలాంటి అమృతత్వం అనుభవానికి వస్తుందో స్త్రీ జాతిలో ఎక్కువమంది, అందునా భారతీయ గృహిణులలో ఎక్కువమంది అనాదిగా నిరంతరం అనుభవిస్తూనే వస్తున్నారు కదా!

పురుషుడు తనవికాసిని తాను పొందడంలో ఆనందాన్ని అనుభవిస్తాడు. స్త్రీ తనదైనది తనకు తగినవారికి సమర్పించుకోవడంలో ఆనందాన్ననుభవిస్తుంది. పురుషుడు పొందడంలో ఆనందాన్ననుభవిస్తూ వుంటే, స్త్రీ సమర్పణ చెందడంలో పారవశ్యాన్ని పొందుతూ ఉన్నది. ఇక్కడొక చిత్రమున్నది. పురుషుడు కూడా పూర్ణత్వాన్ని పొందాలి అంటే, పొందడం అనేస్థితి నుండి, సమర్పణ చెందడమనే స్థితికి ఎప్పటికైనా ప్రయాణించక తప్పదు. ఈ సత్యాన్ని మనిషిస్తూనే పెద్దలంటారు కదా! 'దైవాన్ని చేరటానికి మానవుడు స్త్రీగా రూపొందక తప్పదనే.' 'ఈ సృష్టిలో అతడొక్కడే పురుషుడు మిగిలిన అందరూ స్త్రీలే -' అన్న పెద్దల మాటలోని అంతరార్థమిదే కదా!

-డాక్టర్ మోపిదేవికృష్ణస్వామి

(క్లుప్తీకరణ : కందర్ప)

ఇక టీవి కమ్ విసిఆర్

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలన్ని ఎలక్ట్రానిక్స్ రంగంలో విపరీత స్థాయిలో పోటీలు పడుతున్నాయి. సాంకేతిక రంగంలో ఉన్నతస్థానానికై పెంపర్లాడుతున్నాయి. టీవి ఆగమనంతో సాంకేతిక శాస్త్రంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ప్రారంభంలో 12, 16, 20, 27 అంగుళాలు ఇప్పుడు 13 అంగుళాల నిడివితో మానిటర్‌లు గల టీవీలు తయారై మార్కెట్‌కు విలుతున్నాయి. అమెరికా వారి సాంకేతిక సహకారంతో 'పొనా సోనిక్' అనే జపనీస్ కంపెనీవారు ఇటీవల 'పివి-ఎమ్ 2027 పి ఓ ఎమ్ బివో ' అనే సాంకేతిక పదజాలంతో ఒక టీవి కమ్ విసిఆర్‌ను తయారుచేశారు. దీనిలోని మానిటర్ సైజు 27 అంగుళాలు. ఉత్పత్తి స్థాయి ధర (కంపెనికి గిట్టుబాటైన రేటు, టాక్సులు, ఇతర డ్యూటీలు ఏమీ లేకుండా) పదివేల రూపాయలు. ఇందులో కార్డ్‌లెస్ రిమోటు కూడా వుండటం గొప్ప విశేషం. ఈ టీవి కమ్ విసిఆర్ రిమోటు ద్వారా నడుస్తుంది. రెండింటికి సంబంధించిన వైర్లు అన్నీ ఒకదానికొకటి కలుపబడి వుంటాయి. ఇది సుస్పష్టంగా, రమణీయంగా చిత్రాన్ని ప్రదర్శించడమే కాకుండా, శబ్ద తరంగాలను కూడా మరింత శ్రావ్యంగా వినిపింపజేస్తుంది. దీనిని పూర్తిగా ఫైబర్‌తో తయారు చేశారు.

ఇందులో క్యాసెట్‌ను పెట్టి టీవీలో వచ్చే ప్రోగ్రాములనుకూడా మన వరోక్షంలో టైమర్‌ను సెట్‌చేసి అతి చక్కగా రికార్డు చేసుకోవచ్చు. ఇతర వి.సి.ఆర్.ల ద్వారా కలిగే రకరకాల సమస్యలు ఏవీ మన దరిచేరవు. ఇందులో ఓ కెమేరా, టీవి రికార్డరు, గ్రామఫోన్ రికార్డులు, ఓ గడియారం అమర్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాదు. కనీసం 5 నుండి 10 గంటలవరకు బ్యాటరీతో (విద్యుచ్ఛక్తి అంతరాయం కలిగినప్పుడు) నడిచేటట్లు రూపొందించలోతున్నారు.

- శ్రీవాసవ్య

బలవన్మరణాలు సమస్యలను పరిష్కరించవు

బెదిరింపుకై ఆరంభమైన ఈ 'బలవన్మరణాల' ద్వారా సమస్యకు పరిష్కారం ఎన్నటికీ జరగదు. ఈ 'బలవన్మరణాల' ద్వారా నిరూపించేది కేవలం ద్వేషం, అసూయ, అక్కసు, అన్నింటికి మించి మూర్ఖత. తాత్కాలిక ఆవేశాలకులోనై 'పిరత్వం' ఆపాదించుకొని చేసుకొనే ప్రయత్నాన్ని 'మద్యలో సాటి వారు కాపాడకపోరులే' అనే ధీమాతో 'అగ్నికి ఆహుతి' చేసుకుంటుంటే, మిగిలిన జనం కేవలం వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందనే భయంతో స్రేక్షకుల్లా మిగిలిపోతారు. పూర్తి 'ఆహుతి' అనంతరం, ఆ పేరున విధ్వంసం విపరీతంగా చేస్తారు. ఈ విధంగా 'బలవన్మరణాలు' వారి కుటుంబాలకు తీర్చలేని శోకాన్ని మాత్రమే మిగులుస్తాయి మనవా సమాజానికి ఒనగూడే మేలు ఏమీ ఉండదు. ఈ 'బలవన్మరణాలు' ద్వారా సామాజిక, ఆర్థిక, సమస్యలు తీరేటట్లైతే ఈపాటికి దేశం ఎప్పుడో బాగుపడే వుండేది.

ఈ దేశంలో ఆకలి, నిరుద్యోగం, వరకట్నం లాటి సామాజిక సమస్యలకు తట్టుకోలేక 'బలవన్మరణాలు' ఎన్నో జరిగాయి. ఆ మధ్య కాలంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు, చారిత్రక కట్టడమైన 'చార్మినార్' పై నుండి ఉమ్మడిగా దూకి 'బలవన్మరణం' పొందారు. మరి వారి చర్యకు ఫలితంగా సమాజంలో ఆ సమస్యలు పరిష్కారం కలేదుకదా! కనుక ఈ తరహా 'బలవన్మరణాలు'కు పెనుకవున్న ఉద్యమకారులను, చట్టాన్ని రక్షకులుగా మిగిలిన ప్రోత్సాకులను, 'మాత్యా నేరం' క్రింద శిక్షించాలి. ప్రతికుండి సమస్యలను పరిష్కరించుకోలేని మానసిక దుర్బలురు 'బలవన్మరణాలు'ను ఆశ్రయిస్తుంటారు. వాటి పట్ల జనావలి జాలి చూపిస్తే, ఆ తరహా మిగిలిన మానసిక బలహీనులు గూడా అదే మార్గాన్ని అనుసరిస్తుంటారు.

కనుక తల్లిదండ్రులు, తమ పిల్లలు ఈ తరహా మానసిక బలహీనులు గాకుండా కుటుంబంలో 'శిక్షణా చికిత్స' ప్రారంభించండి. 'బలవన్మరణాలు' ఈ సమాజంలో లేకుండా చూడండి. సామాజిక సమస్యల సదవగాహనతో పరిష్కరించే మార్గాలను అనుభజ్ఞులుగా మీ పిల్లలకు చూపించే బాధ్యతను మరువకండి.

కె. నళినీమోహన్‌కుమార్
హైద్రాబాద్

ఉపాధ్యాయులపట్ల ఉదాసీనత

ఈ నాటి విద్యావ్యవస్థకు పట్టిన తెగులును నివారించాలంటే చాలకాలము ఒకే పాఠశాలలో తిష్టవేసి ఉపాధ్యాయులను వెంటన

దేవస్థానంభూమిని అక్రమంగా అమ్ముకుంటున్నారు

ఉప్పల్, అక్టోబరు 22: దేవాలయ ఆస్తులను కాపాడవలసిన దేవాదాయశాఖవారే ప్రభుత్వాన్ని మోసగించి స్వార్థంతో రామంతపూర్‌లోని దేవస్థాన ఆస్తులను అక్రమంగా విక్రయిస్తున్నారని ఉప్పల్ కలాన్ మున్సిపల్ కౌన్సిలర్ (మాజీచైర్మన్) శ్రీ ఎం.సందయ్య శనివారంనాడు ఆరోపిస్తూ ఒక వినతిపత్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి విన్నవించారు.

రామంతాపురంలోగల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి చెందిన సర్వే నం. 216 దాదాపుగా అరు ఎకరాలు వుందని, ఈ భూమిని గృహనిర్మాణ నిమిత్తమై దేవాదాయశాఖ ఉద్యోగులకు గృహనిర్మాణానికి అతి తక్కువ ధరకు ప్రభుత్వం అమ్మిందని తెలిపారు. తర్వాత ఆ భూమిని జి.ఓ.ఎం.ఎస్.నెం.48, తేది 16-1-85 ద్వారా ప్రభుత్వం పట్టాగా భూగరిష్ఠ పరిమితినుండి మినహాయింపు జారీ చేస్తూ ఈ భూమిని పది సంవత్సరాల పరకు ఇతర వ్యక్తులకుగాని, ఇతర సహకార గృహనిర్మాణసంస్థలకుగాని, బదలాయించటం, లేదా విక్రయించటం జరుపరాదని, ఇట్టి స్థలంలో మనారు సంవత్సరాల లోపల గృహనిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం నిబంధనలు విధిస్తూ ఆదేశించిందని తెలిపారు.

కనీస గృహవసతి కల్పించండి అని దేవాదాయశాఖ ఉద్యోగులు ప్రభుత్వాన్ని అభ్యర్థించి సంవత్సరంపుల్లద్వారా రూ. 20 కొన్న చదరపు గజం భూమిని కొన్నారని, 81 ప్లాట్లుగా విభజింపబడిన రంగారెడ్డిలో ఇంతవరకు కనీసం 10 గృహాలైనా కట్టలేదని, నిదానపనతికి ఉపయోగించుకోవలసిన భూమిని లాభార్జననిమిత్తమై రూ. 500 లకు చదరపు గజం చొప్పున అమ్ముకుంటున్నారని, ప్రభుత్వ ఆదేశాలను సహితం ఈ భూమిని కొన్న దేవాదాయశాఖ ఉద్యోగులు ఖాతరు చేయడం లేదని శ్రీ సందయ్య ఆరోపించారు. ఈ పట్టణపరిధిలోని విక్రయవ్యవహారం గత తెలుగుదేశం ప్రభుత్వహయాంలో జరిగిందని, అప్పటినుండి ప్రభుత్వపరకు అది అలాగే కొనసాగుతోందని ఆయన విమర్శించారు.

ఇట్టి భూమిపై నిర్బంధించిన ఆదేశాలను, నిబంధనలను ఉల్లంఘించిన దేవాదాయశాఖ ఉద్యోగులపై చిహ్నగా జరిపించి తగు చర్య తీసుకోవాలని, చట్టవ్యతిరేక విక్రయాన్ని రద్దుచేసి, భూమిని దేవస్థాన అధీనం చెయ్యాలని ముఖ్యమంత్రికి, సంబంధిత అధికారులకు శ్రీ సందయ్య విజ్ఞప్తి చేశారు.

—మాజీ ఛైర్మన్

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఎస్‌ఆర్)

మెటీరియల్ మేనేజ్‌మెంట్ డివిజన్
జి.ఎస్.ఐ కాంప్లెక్స్, బండ్లగూడా, పి.వో, నరూర్‌నగర్, హైదరాబాద్-500035

ఈ క్రింది ఐటం కొరకు సీలువేసిన టెండర్లు డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఎస్‌ఆర్), జి.ఎస్.ఐ. కాంప్లెక్స్, బండ్లగూడా పి.వో, నరూర్‌నగర్, హైదరాబాద్-500035 వారిచే కోరబడుచున్నవి.

1. Tender No. 62/90: High pressure, Hose - $1\frac{1}{2}$" &1" x 10 meters long. qty. regd. 8 Nos. each, Estimated cost Rs. 48,000/-. Earnest money Rs. 2400/-.
2. Tender No. 63/90: High Pressure deliveg Hose- $1\frac{1}{4}$ x 10 meters long. Qty regd. 24 Nos. each. Estimated cost Rs. 70,000/-. Earnest money Rs. 3500/-.
3. Tender No. 64/90: Section Hoses:
   Size: 1. 5" x 7.5 mts. Qty. reqd. 8 Nos.
   2. " x 7.5" mts. qty. reqd. 16 Nos.
   3" x 7.5 mts. qty. reqd. 16 Nos.
   అంచనా ఖరీదు రు.70,000/-. ధరావత్తుసొమ్ము రు.3500/-

పూర్తి వివరాలు కలిగిన స్పెసిఫికేషన్లతోపాటు టెండరుఫారంను నెట్టు ఒక్కింటికి రు.20/-లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (క్యాష్)-జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎస్‌ఆర్) హైదరాబాద్-1 వారి పేర్న తీసిన క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించి డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఎస్‌ఆర్), జి.ఎస్.ఐ. కాంప్లెక్స్, బండ్లగూడా, పి.వో. నరూర్‌నగర్, హైదరాబాద్-35 వారి నుండి 29-11-90 నాటి వరకు పొందవచ్చును.

'TENDER FOR SUPPLY OF HOUSES' అని పైన వ్రాసి సరిగా పూర్తి చేసి సంతకం చేసి ధరావత్తుసొమ్ము (వస్తువులఖరీదులో 5 శాతం) క్రింద హైదరాబాద్ నక్షగల ఏదేని జాతీయ బ్యాంకుల్లో చెల్లింపబడులాగున ఒక బ్యాంకు డ్రాఫ్టుతో సీలువేసిన టెండర్లు అందుకొనబడును. ఆఖరుతేది 30-11-90 ప.11-00 గం.లు. టెండరు అదేరోజు మ. 2-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. సీలువేయని అసంపూర్తి మరియు ధరావత్తుసొమ్ము క్రింద బ్యాంకు డ్రాఫ్టు జతచేయకుండా అందుకొనబడిన టెండర్లు తిరస్కరించబడును.

ఏ కారణములు తెలుపకుండా టెండర్లలోని నిబంధనాలను మార్చుటకు ఏదేని లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు తెరువు తేదీని పొడిగించుటకు ఈ డిపార్టుమెంట్ హక్కు రిజర్వు చేసుకొనివున్నది.

జాతీయ చిన్న తరహా పరిశ్రమలసంస్థ లేదా ప్రభుత్వ చిన్నతరహా పరిశ్రమలు లేదా ఎన్ఎస్ఎస్ లేదా ఎస్ఎస్ఎస్ క్రింద రిజిష్టరు ప్రభుత్వయూనిట్లు ధరావత్తు సొమ్ము దాఖలు పరచనవసరంలేకుండా మినహాయింపబడినవి. కాని ఆ సంస్థలు ఈ ఖచ్చితమైన ఐటంలకుగాను వారు ఎస్ఎస్ఐసి/ఎస్ఎస్ఐసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఫొటోస్టాట్ కాపీ జతపరచవలసియుండును. ఎస్ఎస్ఐసి/ ఎస్ఎస్ఐతో సంబంధం లేకుండా అన్ని సంస్థలు టెండరు షెడ్యూలు కొనుగోలు చేయవలసి యుండును.

davp 445/(61)/90

OIL & NATURAL GAS COMMISSION
Nurture the quality culture

Krishna-Godavari Project,
RAJAHMUNDRY

No. CE/206/Advt/90-91/dt. 19-10-1990

టెండరు నోటీసు

ఈదిగువ తెలిపిననపనులు నిర్వహించుటకు రిజిష్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి.డబ్ల్యు.డి. "8" ఫారములో సీల్డు ఐటం రేటు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేర్లు	కాల పరిమితి (నెలలలో)	టెండరు జారీచేయు తేదీ	టెండరు స్వీకరించు ఆఖరు తేదీ	టెండరు తెరచు తేదీ
ఎ. అంచనా విలువ బి. ధరావతు సొమ్ము సి. సెక్యూరిటి డిపాజిట్ డి. టెండరు ఫీజు		సా.4 గం.ల వరకు	సా.3 గం.కు	సా.3.30 గం.కు
1 2	3	4	5	6
1. తూర్పుగోదావరి జిల్లా,కేనసపల్లి-1 డ్రిల్ సైటువద్ద మెయిన్‌పొండేషన్ నిర్మాణము మరియు లోపల ఎటిష్టం చేయుట. ఎ) రు. 1319216/- బి) రు. 32981/- సి) రు. 73461/- డి) రు. 100/-	1½ నెలలు	23.10.90 నుండి 12.11.90 వరకు	14.11.90	14.11.90
2. తూర్పుగోదావరి జిల్లాలోని మండపేట-హెచ్ డ్రిల్ సైటువద్ద టాయిలెట్ బ్లాకులు,కెమికల్ షెడ్డు, సెడిమెంటేషన్ టాంకునిర్మాణం మరియు యితర సివిలు పనులు (షార్టు టెండరు) ఎ) రు. 307810/- బి) రు. 7696/- సి) రు. 22891/- డి) రు. 50/-	1 నెల	23.10.90 నుండి 29.10.90 వరకు	31.10.90	31.10.90
3. తూర్పుగోదావరి జిల్లా,కేనసపల్లి డ్రిల్ సైటు నెం.1వద్ద షెడ్డులు నిర్మాణము మరియు యితర సంబంధిత సివిలు పనులు. ఎ) రు. 469176/- బి) రు. 11730/- సి) రు. 30959/- డి) రు. 50/-	1 నెల	23.10.90 నుండి 5.11.90 వరకు	7.11.90	7.11.90

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను చీఫ్ ఇంజనీరు (సివిల్) ఓ.ఎన్.జి.సి.,రాజమండ్రి-533103వారి ఆఫీసు నుండి ప్రతిపనికి పై తెలిపిన టెండరు ఫీజును ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి వారి పేర్న క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా జాతీయ బ్యాంక్‌పై క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అర్హతగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, సన్‌కంట్రాక్ట్ క్లియరెన్స్ సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు సేవర్లకోసం పంపే దరఖాస్తుతో జతపర్చాలి. పోస్టులో టెండరు సేవర్లు పంపబడవు.

సింగరేణిసంస్థనష్టాలపాలైనా కార్మికులశ్రేయస్సుకుకృషి

రామగుండం, అక్టోబర్ 22: అడ్డరింగా ఎంతగానో నష్టపోయిన సింగరేణి సంస్థ పరిస్థితిని ఇతర సంస్థలకు జరుగుతున్న నష్టాలను, కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టియందుంచుకొని ఇప్పటికైనా తమ విజ్ఞప్తులను అర్థం చేసుకొని సమ్మె మాని విధులకు హాజరై సంస్థలను అరికట్టడానికి కృషి చేయాల్సిందిగా రామగుండం డివిజన్ సింగరేణి జనరల్ మేనేజర్లు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

గోదావరిఖని, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్లు శ్రీ టి.గోపాలరావు, శ్రీ డి.పి.గర్గ్, శ్రీ కె.ఆర్.సి.రెడ్డిలు పాల్గొన్నారు.

గత నెల నుండి సింగరేణి గనుల్లో సమ్మె మూలంగా సంస్థ ఇప్పటికే 70 కోట్ల రూపాయలను నష్టపోయిందని, ఆర్థిక పరిస్థితి నక్రమంగా లేని కారణంగా ఈ నెల పదకొండున కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా (లాభాల బోనసు) చెల్లించలేదని, కార్మికులు విధుల్లో చేరితే బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైతే సంస్థకు ఆదాయం రాగలదని, అందువల్ల కార్మికులు విధుల్లో చేరిన కొన్నిరోజుల్లోనే ఎక్స్‌గ్రేషియా చెల్లించే ఏర్పాట్లు చేయగలమని వారు తెలిపారు.

గోదావరిఖనిలోని 35 వేల మంది సింగరేణి కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలంటే దాదాపు ఐదున్నర కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని, ప్రస్తుతం అంత డబ్బు తమ వద్దలేదని, కార్మికులకు చెల్లించాల్సింది ఎక్స్‌గ్రేషియా మాత్రమేనని, దీనిని లాభాల బోనసు అనడం సబబుకాదని, గత సంవత్సరం సంస్థ 35 కోట్ల రూపాయల నష్టాన్ని పొందిందని, ఇటీవల కాలంలోనే రెండేండ్లను మినహాయిస్తే అన్ని ఆర్థిక సంవత్సరాలలో సంస్థకు అపారమైన నష్టాలు వచ్చాయని, అయినప్పటికీ ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తూనే ఉన్నామని, నష్టాలు వచ్చినా చెల్లించే దానిని లాభాల బోనసు అని ఎలా అంటారని వారు అన్నారు.

కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి సంవత్సరం నవంబరు నెలాఖరులోపు ఈ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. కాని నవంబర్ 30 వరకు ఈ సమ్మె ఇలాగే కొనసాగితే చట్టవ్యతిరేకమైనప్పటికీ తాము ఎక్స్‌గ్రేషియా చెల్లించలేమని, తమ తప్పును ఒప్పుకొని ప్రాధేయపడడం తప్ప ఈ విషయంలో తాము ఏమి చేయలేమన్నారు. డబ్బు అందగానే ఎక్స్‌గ్రేషియా చెల్లించడం మాత్రం ఖాయమన్నారు.

—యాజమాన్యం

హరిజనులకు అన్యాయంచేస్తున్న మహానంది యం.ఆర్.ఓ.

నంద్యాల, అక్టోబర్ 22: హరిజనులకు కేటాయించిన ఇండ్లస్థలాలను వారికివ్వకుండా కడుపులు కొట్టటానికి మహానందిమండల రెవెన్యూ అధికారి ప్రయత్నిస్తున్నాడని మహానంది మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. డేవిడ్ విలేఖర్ల సమావేశంలో తెలిపారు.

గాజులపల్లె గ్రామానికి చెందిన 147 మంది యస్.సి. లకు 1987లో ఇండ్ల స్థలాలపట్టాలివ్వడం జరిగిందని అప్పటి నుండి ఇంతవరకు ఎవరెవరికి ఎంతెరత యివ్వాలోపొద్దులు చూపలేదని వారివారికి కేటాయించియిస్తే వారు ఇళ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగానున్నారని ఎన్నోమార్లు వారు అధికార్లచుట్టూ తిరిగినా వారిని పట్టించుకున్న నాథుడేలేడని శ్రీడేవిడ్ తెలిపారు. కాగా 3 నెలల క్రితం కేటాయించినస్థలంలో వారు గుడిసెలు వేసుకోలేదు కావున వారిపట్టాలు ఎందుకు రద్దుచేయకూడదన్న నోటీసును రెవెన్యూ అధికార్లు హరిజనులకు పంపారని ఆయన తెలిపారు. ఆ నోటీసు తీసుకొని వారందరూ నంద్యాల ఆర్.డి.ఓ.ను కలిసి ఇంతవరకూ పొద్దులు చూపలేదు పొద్దులు చూపండే తాము ఎక్కడ గుడిసెలు నిర్మించుకోవాలని పొద్దులు చూపితే వెంటనే గుడిసెలు నిర్మించుకుంటామని తెలుపగా వెంటనే ఆర్.డి.ఓ. వారి పట్టాలు రద్దు చేయొద్దని హరిజనుల స్థలాలను హరిజనులకే వుంచాలని వారు తీసికెళ్ళిన వినతిపత్రంపైనే మహానంది యం.ఆర్.ఓ. వారి పట్టాలు రద్దుచేయొద్దని హరిజనుల స్థలాలను హరిజనులకేవుంచాలని వారు తీసికెళ్ళిన వినతిపత్రంపైనే మహానంది యం.ఆర్.ఓ. "ఎండార్సు" చేసి పంపడం జరిగిందని శ్రీడేవిడ్ తెలిపాడు. అయితే మహానంది యం.ఆర్.ఓ., ఆర్.డి.ఓ. ఉత్తర్వులను కూడలెక్కచెయ్యకుండా వారి పట్టాలను రద్దుచేసి బ్రహ్మపురంకు చెందిన యస్.టి.లకు కేటాయించడం జరిగిందని శ్రీ డేవిడ్ తెలిపారు.

ప్రస్తుతం ఈ హరిజనులు రైల్వేస్థలంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రస్తుతం రైల్వేవారు వారిని ఖాళీచేయమని వత్తిడి తెస్తున్నారని వారు ఎక్కడికి పోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలోనున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జవహర్ స్కీము క్రింద ఆహరిజనులకు ఈ ఇండ్లస్థలాలను కేటాయించడం జరిగిందని పొద్దులు చూపించి ఎవరిస్థలం వారికి ఏర్పరచకుండా యివ్వకపోవడం రెవెన్యూ అధికార్లతప్పేనని, వారికి స్థలం చూపించకుండా వారు ఎలా గుడిసెలు వేసుకుంటారని శ్రీ డేవిడ్ రెవెన్యూ అధికార్లను ప్రశ్నిస్తున్నారు. హరిజనులపట్టాలు రద్దు చేసి హరిజనుల కడుపుకొట్టడానికి ప్రయత్నిస్తున్నాడని కావున వెంటనే హరిజనులస్థలాలు వారికేవుంచి, యస్. టి. లకు వారి స్థలం వారికే కేటాయించాలని శ్రీ డేవిడ్ డిమాండ్ చేశారు.

ఓపెన్‌వర్సిటీ ద్వితీయసంవత్సరం డిగ్రీఫలితాలు ప్రకటించండి

అనంతపురం, అక్టోబరు 22: ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ సంవత్సరం డిగ్రీ పరీక్షా ఫలితాలు ప్రకటించవలసిందిగా నేషనల్ మజ్దూర్ యూనియన్ సహాయకార్యదర్శి శ్రీ టి.వి.రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్షలు జరిగి ఆరు నెలలు గడిచినా ఇంతవరకూ ఫలితాలు ప్రకటించకపోవడంపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఫలితాలు వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు.

మేడాపురంలో పశువైద్యశిబిరం

ధర్మవరం, అక్టోబరు 22: (నవవార్త) మేడాపురం గ్రామంలో యీనెల 14న పశుసంవర్ధకశాఖ, కెనరాబ్యాంకు (మేడాపురం) వారి ఆధ్వర్యంలో పశువైద్య చికిత్సాశిబిరం జరిగింది.

ఈ శిబిరంలో 57 గొర్రెపోతు అవులు, గేదెలకు మరియు 120 విధద వ్యాధులుగల పశువులను పరిశీలించి చికిత్స జరిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సంయుక్తసంచాలకులు (అనంతపురం) డాక్టర్ పి.రామకృష్ణ, సహాయసంచాలకులు (ధర్మవరం) డాక్టర్ జె.సి.నాగయ్య, పశువైద్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మేడాపురం సర్పంచ్ శ్రీ ఎరికలప్ప, శ్రీ జె.శ్రీరాములు తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

రిజర్వేషన్లమద్దతుకు 'సమచైతన్యసమితి'

హన్మకొండ, అక్టోబర్ 21: రిజర్వేషన్ పరిరక్షణ కొరకై రిజర్వేషన్ అనుకూలవర్గం వరంగల్ జిల్లా స్టేషన్‌ఘనపూర్‌లో సమావేశం అయి 'సమచైతన్య సమితి' ఏర్పరుచుకొన్నట్లు జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శ్రీ ప్రభాకర్ చెప్పారు.

అధ్యక్షులుగా శ్రీ జి.పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీ వి.శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా శ్రీ సి.హెచ్.ప్రభాకర్, సహాయకార్యదర్శులుగా రమణ, ఉదయశంకర్, కోశాధికారిగా శ్రీ ప్రభాకర్, టి.కొమరయ్య ఎన్నికయ్యారు.

కాకతీయ పాస్ట్ ప్యాసింజర్‌కు చర్లపల్లివద్ద బోగికి నిప్పంటించడాన్ని సమచైతన్యసమితి జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ చిక్కుడు ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.

ఇది మానవతకు చెరగని మచ్చ అని మానవుడు మరల రాతియుగంలోకి మళ్లుతున్నాడా అని ప్రభాకర్ ప్రశ్నించారు. సంఘటనను సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, దోషులను శిక్షించాలని చనిపోయినవారికి 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

తాడిపత్రిలో వికలాంగుల సంక్షేమశిబిరం

తాడిపత్రి, అక్టోబరు 22: ఈనెల 27వ తేదీన బాలుర పాఠశాల ఆవరణలో వికలాంగుల శిబిరం నిర్వహిస్తున్నట్లు వికలాంగుల సంక్షేమసంఘం అధ్యక్షులు శ్రీ ఎన్.ప్రసాద్ తెలియజేశారు. జిల్లాకు చెందిన నిపుణులైన ప్రత్యేక వైద్యబృందం ఈ శిబిరాన్ని సందర్శిస్తారని ఆయన తెలిపారు. ఈ వైద్యులు వికలాంగులను గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేస్తారని అక్కడే ఉపాధి కల్పనాకేంద్రం వాళ్ళు రిజిస్ట్రేషన్ చేసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు కూడా అక్కడే దరఖాస్తులు ఇస్తారని వీరికి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఉపకారవేతనాలు మంజూరు చేస్తుందని శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

వికలాంగులకు కృత్రిమ అవయవాలు అవసరమైతే డాక్టర్లబృందం సిఫార్సు చేస్తుందని ఈ సిఫార్సులతో కూడిన దరఖాస్తులను అక్కడే స్వీకరిస్తారని ఆయన తెలిపారు.

ఈ శిబిరం తాడిపత్రి, యాడికి, యల్లనూరు, పుట్లూరు, పెద్దపప్పూరు మండలాలలోని వికలాంగులకు మాత్రమే వర్తిస్తుందనీ వీరు మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీ ప్రసాద్ తెలిపారు.

ఈ శిబిరానికివచ్చే వికలాంగులకు రోటరీక్లబ్ ఉపాధ్యక్షులు డా.కె. రామసుబ్బయ్య భోజన వసతి కల్పిస్తారని శ్రీ ప్రసాద్ తెలిపారు.

అక్టోబర్ 27వ తేదీ శనివారం పోలీస్ స్టేషన్ చెనుకవైపువున్న బాలుర పాఠశాలకు హాజరై వికలాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా శ్రీ ప్రసాద్ కోరారు.

బెల్‌గ్రేడ్‌లో నెహ్రూ విగ్రహం

బెల్‌గ్రేడ్, అక్టోబరు 22: యుగోస్లావియాలో నెహ్రూ శత జయంత్యుత్సవాల సందర్భంలో భాగంగా నవ భారత నిర్మాత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కాంస్య విగ్రహాన్ని గురువారం ఇక్కడ ఆవిష్కరించారు.

శ్రీలంకవిమానం కూల్చివేత

కొలంబో, అక్టోబరు 22: శ్రీలంక విమానదళానికి చెందిన హెలికాప్టర్‌ను ఎల్.టి.టి.ఇ. "పులులు" కూల్చివేశాయి. ఉత్తరజాఫ్నాలో ఎక్కువ ప్రాంతాలను భద్రతాదళాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి.

"అనంత" జిల్లా కరువుపై నివేదిక

ధర్మవరం, అక్టోబరు 22: (నవవార్త) అనంతపురం జిల్లాలో వర్షాభావంతో వేసిన పంటలు ఎండిపోయి పంట చేతికందగలదన్న ఆశలేదని, కరువు తీవ్రత అధికంగా ఉందని, కరువు విషయమై అనంతజిల్లా కలెక్టరు ప్రభుత్వ దృష్టికి తేవటం జరిగిందని నివేదికలు కూడా పంపారని అనంత జాయింట్ కలెక్టరు శ్రీ రోశయ్య ధర్మవరంలో తెలిపారు.

ఆయన ధర్మవరం వచ్చినప్పుడు, విలేఖర్లు కరువు విషయాన్ని ప్రస్తావించగా ఆయన మాట్లాడుతూ తొలకరి వర్షాలు పడటంతో జిల్లా రైతాంగం ఎంతో ఆశతో ఉన్నదంతా వెచ్చించి అప్పులు చేసిన వేరుశనగకాయలుకొని ప్రకృతిపై గంపెడంత ఆశతో వున్నదంతా భూమిలో వేశారని, అయితే ప్రకృతి కరుణించక రైతాంగాన్ని వెన్నుపోటు పొడవటంతో జిల్లా రైతులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు.

అయితే యీ నెల మొదటివారంలో కురిసిన వర్షాలవల్ల కేవలం పశుగ్రాసం లభించగలదేమోగానీ రైతుల పెట్టుబడి ఏ మాత్రంరానందున రైతులు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని జాయింట్ కలెక్టరు ఆవేదన వ్యక్తపరచారు. జిల్లాలో నున్న కరువుపై ప్రభుత్వానికి నివేదికలు పంపటం జరిగిందని, కరువువనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం గలవని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

దేవరస్-వి.పి. చర్చల మాట వట్టిదే

న్యూఢిల్లీ, అక్టోబరు 22: అయోధ్య వివాదంపై తమ నాయకుడు బాలాసాహెబ్ దేవరస్‌కు ప్రధానికి మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు వచ్చిన వార్తలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్. ఎస్. ఎస్.) ఖండించింది.

శుక్రవారం ఆర్. ఎస్. ఎస్. సర్కార్యవాహ హెచ్. వి. శేషాద్రి ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. రేడియో, టెలివిజన్ వార్తల్లో సంప్రదింపులు జరుగుతున్నాయని పేర్కొనడాన్ని ఆయన పూర్తి నిరాధారమైన వార్తగా కొట్టివేశారు.

శ్రీ దేవరస్ గత మూడు రోజులనుండి రాజధానిలో ఉన్నారని అయితే ఆయన, ఏ కేంద్రమంత్రితోను ఇంతవరకు ఎక్కడా కలవలేదని శ్రీ శేషాద్రి చెప్పారు. కావాలని ఇచ్చిన తప్పుడు సమాచారంవల్ల రేడియో, దూరదర్శన్‌లు క్షమాపణ చెపుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పెట్రోలుపై సర్ఛార్జీ పర్మనెంట్!

బెంగుళూరు, అక్టోబరు 22: సమీప భవిష్యత్‌లో గల్ఫ్ సంక్షోభం పరిష్కారమైనప్పటికీ పెట్రోలియం ఉత్పత్తులపై విధించిన 25 శాతం గల్ఫ్ సర్ఛార్జీ కొనసాగుతుందని కేంద్రమంత్రి శ్రీ గురుపాదస్వామి సూచించారు.

బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమం అమలు

వివిధ దేశాధినేతలు ప్రధానమంత్రులు న్యూయార్క్‌లో సెప్టెంబర్ 29, 30 తేదీలలో సమావేశమై బాలల సమస్యలు చర్చించి వారి స్థితిగతులు మెరుగుపరచడానికి దశసూత్ర కార్యక్రమం రూపొందించారు. బాలల మనుగడకు సంబంధించి ఈ నిర్ణయం ఒక మైలురాయిగా చెప్పవచ్చు: దీనికి సంబంధించి చెలువడిన ప్రకటన 'బాలలకు ఒక 'మాగ్నకార్టా'గా వర్ణించవచ్చు.

బాలల హక్కులకు, వారి రక్షణకు అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వాలని దేశాధినేతలు నిశ్చయించారు. బాలల ఆరోగ్యం పెంపొందించడానికి, గర్భిణులు ఆరోగ్యం కాపాడడానికి, శిశుమరణాలు బాగా తగ్గించడానికి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో కృషిజరగాలని తీర్మానించారు.

బాలలకు ఎయిడ్స్‌నివారణ ఆహారం ఇవ్వడం ఆకలి, కరువు నివారించడం ద్వారా వారి ఎదుగు సక్రమంగా జరిగేట్లు చూడాలని నిర్ణయించారు. వయోపరిమితి, ప్రతిపత్తి పటిష్టం చేయాలని అవిద్య నిర్మూలన కార్యక్రమాలు సాగించడానికి. జాతి విచక్షతకు గురైన బాలలను, విదేశీయుల ఆక్రమణలో అవస్థలు పడుతున్న బాలలను ఆదుకోవాలని నిర్ణయించారు.

పరిసరాల పరిరక్షణ, సాయుధ సంఘర్షణల నివారణ ద్వారా బాలలు ప్రశాంత వాతావరణంలో జీవించడానికి కృషిచేయాలని సమావేశం నిశ్చయించింది. ఐదేండ్లలోపు వయసుగల బాలలకు పౌష్టికాహార లోపం సగానికి సగం తగ్గించి వారికి బలవర్ధక ఆహారం లభించేట్లు చూడడం లక్ష్యంగా దేశాధినేతలు ప్రకటించారు.

ప్రపంచవ్యాప్తంగా దారిద్ర్యంపై పోరాటం సాగించడం ద్వారా పిల్లల తక్కువ సంక్షేమానికి చేయవచ్చు అధినేతలు అభిప్రాయపడ్డారు. ప్రాథమికవిద్య బాలలలో కనీసం 80శాతం మందికి లభించాలని, మంచినీరు- పారిశుద్ధ్య వసతులు కల్పించాలని, సమాజంలో నిరక్షరాస్యత సగానికి సగం తగ్గించాలని సమావేశం తీర్మానించింది.

ఈ కార్యక్రమం 1990 దశకంలో పూర్తిగా అమలు జరిపి లక్ష్యాలు సాధించాలని నిర్ణయించారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టరు జనరల్ శ్రీ హిరోషినిజిమా ఈ సమావేశానికి ముందు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రపంచం నేడు ఒక ముఖ్య కేంద్రానికి చేరుకున్నదని చెప్పారు.

యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ జేమ్స్ గ్రాంట్ సమావేశంలో మాట్లాడుతూ ఇదివరకెన్నడూ బాలల గురించి ఇంత శ్రద్ధగా చర్చించిన సందర్భం ఏదీ లేదన్నారు. ఎయిడ్స్ కార్యదర్శి శ్రీ డిక్యులర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ప్రతిదించాలన్నారు. మానవాళి భవితవ్యం నిర్దేశించడంలో క్షణం పాల్గొనాలని సూచించారు.

తెలుగునాడునూతన ట్రేడ్‌యూనియన్ నాయకుడు

హన్మకొండ, అక్టోబరు 22: వరంగల్ జిల్లా తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కమిటీకి అధ్యక్షుడుగా శ్రీ బి. తామస్‌రెడ్డి ఎంపిక అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

చీటికిమాటికీ సమ్మెచితికిపోతున్నరైతన్న

సూర్యాపేట, అక్టోబరు 22: వ్యవసాయ మార్కెట్ కమిటీ మెరుపుసమ్మెలు జరగకుండా నివారించి రైతాంగాన్ని కష్టాల బారినుంచి కాపాడవలసినదిగా మొరపెట్టుకుంటున్నారు.

ఇటీవల మూసీ ఆయకట్టు రైతులు వేరుశెనగ విత్తనాలకోసం మార్కెట్ యార్డ్‌కు వచ్చారు. రైతాంగం విత్తనాలుకోసం నాణ్యమైన వేరుశెనగకాయల్ని ఎన్నిక చేసుకోగా, వ్యాపారులు అకాయల్ని ఇవ్వటానికి తిరస్కరించారు. ఇరువర్గాల మధ్య పెద్ద ఘర్షణ జరిగింది.

ఈ విషయమై యార్డ్ అధికారుల్ని పాత్రికేయులు సంప్రదించగా రైతులకు వారికి అవసరమైన విత్తనాల్ని కొనుగోలు స్వేచ్ఛ వుందని తెలిపారు. యార్డ్‌లో రైతు అన్యాయానికి బలైపోతున్నాడు. హామాలీ, తాడుమనిషి, డబ్బా పోసే మహిళ, కమీషన్‌దారు, అమ్ముకందారు వీరందరూ చీటికీమాటికీ సమ్మెలు

25 ఉదయం వి.హి.పి.కి రాహుకాలం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రభుత్వ భవితవ్యం మూడు నాలుగురోజుల్లో తేలిపోగలదని పరిశీలకులు భావిస్తున్నారు. అధికారంలో కొనసాగటానికి ఆఖరి ప్రయత్నంగా మూడుసూత్రాల ప్రాతిపదికపై ప్రభుత్వం జారీచేసిన అర్డినెన్స్‌ను విశ్వహిందూపరిషత్ బాబ్రీమస్జిద్ కార్యాచరణసంఘమూ కూడా తిరస్కరించటమే యిందుకు కారణం. ఈ అర్డినెన్స్‌పై అంతో ఇంతో అనుకూలభావాన్ని వ్యక్తం చేసింది ఒక్క బి.జె.పి. మాత్రమే. ఈ అర్డినెన్స్‌ను సరియైన పద్ధతిలో తీసుకున్న ఒక చిన్న చర్య అని బి.జె.పి. అభివర్ణించింది. అయోధ్య సమస్య పరిష్కారంలో ఇదొక ముందడుగు అనీ, అసలు సమస్య యింకా పరిష్కారం కావలసివుందనీ శ్రీ అద్వానీ అన్నారు.

ఈ అర్డినెన్స్‌ను గురించి ఆలోచించుకొని అనుకూలాభిప్రాయం వ్యక్తం చేసే అవకాశాన్ని శ్రీ అద్వానికియిచ్చే నిమిత్తం అద్వానీని అరెస్ట్ చేయవలదని ఆఖరుక్షణంలో ప్రధాని బీహార్ ముఖ్యమంత్రిని కోరటం, శ్రీ లల్లూప్రసాద్ యాదవ్ అందుకు సమ్మతించటం జరిగింది. అదే విధంగా శ్రీ అద్వానీ ధన్‌బాద్ చేరకముందే కర్నాటక వద్ద రైలును ఆపుచేసి అరెస్టుచేయటానికి రూపొందించిన పథకానికి ఆఖరి క్షణంలో స్వస్తి చెప్పారు. అద్వానీ రథయాత్ర ప్రారంభమైంది. అద్వానీ! గాడా అర్డినెన్స్‌పై ప్రధాని ఆశించిన మేరకు కాకుండా కొంతవరకూ అనుకూలత్వక్కడాన్ని వ్యక్తంచేసారు. అందుతో ప్రధానికి మరికొంత గడువు లభించిందని పరిశీలకులు భావించారు. అయితే అర్డినెన్స్‌ను వివాదంలో ప్రధానభూమికలు నిర్వహిస్తున్నవి.హెచ్.పి., బాబ్రీమస్జిద్ కార్యాచరణ సంఘమూ కూడా తిరస్కరించాయి. ప్రధానికి సన్నిహితుడైన ఇమాం అబ్దుల్లా బుఖారీ ఈ అర్డినెన్స్‌ను ముస్లింలకు వెన్నుపోటుగా అభివర్ణించారు. ఈ అర్డినెన్స్‌ను అమలుచేస్తే దేశంలో వక్ఫ్ ఆస్తులకు యిక రక్షణ వుండదని ముస్లిం నాయకులు అభిప్రాయపడ్డారు. విశ్వహిందూ పరిషత్ దృష్టిలో ఈ వివాదం ఆస్తులకు సంబంధించినది కాదు. విశ్వాసానికి సంబంధించినది. శ్రీరాముడు జన్మించిన స్థలమని హిందువులు విశ్వసిస్తున్న స్థలం భవితవ్యాన్ని కోర్టుకు వదలివేసి మరోస్థలాన్ని రామాలయ నిర్మాణానికి అప్పగించే అర్డినెన్స్ అర్థరహితమని వి.హెచ్.పి. అభిప్రాయం. వివాదస్థలాన్ని ప్రభుత్వం ఎలాగూ స్వాధీనం చేసుకుంది కాబట్టి వివాదం అంతరించిందనీ, ప్రభుత్వం యిప్పుడు స్థలాన్ని రామాలయ నిర్మాణానికి యిస్తే సమస్యే వుండదనీ బి.జె.పి. నాయకుల అభిప్రాయం.

అనాలోచితమైన, ఎవరినీ సంతృప్తిపరచని ఈ అర్డినెన్స్ జారీచేయటం ద్వారా కొరివితో తలగోక్కోవటం జరిగిందని గ్రహించిన ప్రధానమంత్రికి తానుఇంతకాలంగా నమ్ముకున్న ముస్లింల ఓటు చేజారిపోతుందేమోనన్న ఆందోళన అధికమైంది.

అందుతో అర్డినెన్స్‌కు సంబంధించి ప్రభుత్వం ప్రతిష్టకోసం ప్రాకులాడదనీ పునఃపరిశీలనకు సిద్ధంగా వుందనీ అధికారప్రతినిధి వివరించారు. ముస్లిం నాయకుల దృష్టిలో పునఃపరిశీలన అంటే ఉపసంహరణ మాత్రమే. బి.జె.పి. దృష్టిలో ఉపసంహరణ అంటే పరిష్కారమార్గంలో వెనుకంజ, ప్రభుత్వానికి ముందునుయ్యి వెనుక గొయ్యి పరిస్థితి ఏర్పడింది.

ఈలోపున బీహార్‌లో అద్వానీ రథయాత్ర జయప్రదంగా ముందుకు సాగుతున్నది. అనేకప్రాంతాల్లో ముస్లింలు స్వైతం పెద్దసంఖ్యలోవచ్చి రథానికి స్వాగతం పలకటం విశేషం. మతకల్లోలాలకు అవకాశంగల బీహార్ జిల్లాలలో రథయాత్ర రక్తపాతానికి దారితీయగలదని, జనతాదళ్ నాయకులు చెబుతున్నమాటల్లో నిజంలేదనీ అద్వానీ పర్యటన అఖండవిజయం సాధించటమే ఇందుకు నిదర్శనమనీ బి.జె.పి. నాయకులు అంటున్నారు. అద్వానీని ఆదిలోనే అరెస్ట్ చేయటానికి అన్ని ఏర్పాట్లూ పకడ్బందీగా చేసిన శ్రీ లల్లూప్రసాద్‌యాదవ్ ఇప్పుడే రథయాత్ర ఇంతవరకూ ప్రశాంతంగా జరగటం చూచిన తరువాత తన రాష్ట్రంలో వుండగా అద్వానీని అరెస్ట్ చేయరాదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

అద్వానీ రథం ఈ నెల 24వ తేదీ సాయంత్రం 28వ జాతీయరహదారిన ప్రయాణించి దియోరియా వద్ద ఉత్తరప్రదేశ్‌లో అడుగుపెట్టవలసి వుంది. అయితే ముఖ్యమంత్రి ఆదేశంపై ఈ పరిహద్దుపై అనేక వరుసల అడ్డంకులు నిర్మించారు. పాలిమేరల్లో భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేశారు. అద్వానీ రథం ఏ పరిస్థితిలోనూ ముందుకు సాగజాలని పరిస్థితి కల్పించారు.

ఇదంతా గమనించిన బి.జె.పి. నాయకులు అద్వానీ పర్యటన కార్యక్రమంలో కొద్దిమార్పు చేశారు. అద్వానీ ఉత్తరప్రదేశ్‌లో 24వ తేదీ సాయంత్రం కాక 25వ తేదీ ఉదయం ప్రవేశించటమే ఆ మార్పు. ఈ మార్పుకు ఎంతో ప్రాధాన్యత వుందని పరిశీలకులు భావిస్తున్నారు. అద్వానీ అరెస్ట్, తదనంతర పరిణామాలు వీకటిమరుగున జరగటం బి.జె.పి.కి ఇష్టంలేదనీ, అందువల్లనే ఉత్తరప్రదేశ్ ప్రవేశముహూర్తాన్ని సాయంత్రం నుంచి మరునాటి ఉదయానికి మార్చటం జరిగిందనీ అనుకుంటున్నారు. సమస్య పరిష్కారానికి ఈనెల 30 వరకూ అంటే ఆఖరుక్షణం వరకూ అవకాశాలు వున్నా బీహార్ ముఖ్యమంత్రివలె ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రధాని కోరికను మన్నించవలసిరానీ 25 ఉదయం శ్రీ అద్వానీని అరెస్టు చేయటం, ఆ వెంటనే బి.జె.పి. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించే లేఖను రాష్ట్రపతికి అందచేయటం జరుగవచ్చని అభిజ్ఞవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 25వ తేదీన అద్వానీని అరెస్ట్ చేయకుండా వుండటానికి శ్రీ ములాయం సింగ్ యాదవ్‌ను ప్రధాని సమ్మతింపచేయగలిగితే సమస్య పరిష్కారానికి మరో అయిదురోజుల గడువు లభించవచ్చునుకుంటున్నారు.

రంగులతో ముస్తాబవుతున్న ముఖ్యమంత్రి నూతన కార్యాలయ భవనం

కాంగ్రెస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

మార్కెటింగ్ కమిటీలకు తాత్కాలిక నియామకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22: వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల పదవులకు తాత్కాలికంగా ఎవరినైనా నామినేట్ చేసి, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టికి చెందిన శాసనసభ్యులు సర్వశ్రీ ఎం. కోదండ రెడ్డి, పులి వీరన్న, ఆవుల మోహనరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇవాళ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కర్నాటకపరిషత్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం తీసికున్న నిర్ణయాన్ని వారు హర్షించారు.

గతంలో మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తన అల్లుడైన శ్రీ చంద్రబాబునాయుడికి మంత్రులందరినీ తాబేదార్లుగా చేయదలిచి కర్నాటక పరిషత్‌ను ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. రైతులకు ఈ పరిషత్ వలన మేలు జరుగకపోగా కీడే హెచ్చుగా జరిగిందని వారు చెప్పారు. ఈ కారణంగానే తమ ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ ద్వారా రైతులకు మేలుచేయాలన్న సదుద్దేశంతో కర్నాటక పరిషత్‌ను రద్దు చేసిందని వారు పేర్కొన్నారు.

రైతాంగానికి 5 హెచ్.పి.ల వ్యవసాయ మోటారు పంపులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో సమంజసమైనదని వారు శ్లాఘించారు.

ఇది ఇలావుండగా రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం విషయంలో మాజీప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు చేసి ఆరోపణ హాస్యాస్పదంగా ఉన్నదని వారు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులరాజకీయ అవగాహనకు ఈ ఆరోపణ ఒక నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు.

కువైట్ ఆసుపత్రులజోలికి పోలేదు

కువైట్, అక్టోబర్ 22: ఆక్రమిత కువైట్ ఆసుపత్రులలో వైద్యసామాగ్రిని తాము స్వాధీనం చేసుకొన్నట్లు వచ్చిన వార్తలను ఇరాకీ సైన్యం సీనియర్ అధికారి ఒకరు నిర్ద్వంద్వంగా ఖండించారు. ఇక్కడి ఆసుపత్రిలో సాధారణ సర్వీసులన్నీ యథాతథంగా సాగుతున్నాయని అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ అబ్బాస్ ఆదివారం చెప్పారు.

ప్రజల అవసరానికి మించి వైద్యసామాగ్రి స్థానిక ఆసుపత్రులలో ఉన్నప్పటికీ దానిని ఎక్కడకూ తరలించలేదని ఆయన వివరించారు.

కరసేవలో కాంగ్రెస్ ఎం.పి.

నాగపూర్, అక్టోబర్ 22: కాంగ్రెస్(ఎ) విధానాలను వ్యతిరేకిం[illegible] పార్లమెంట్ సభ్యుడు శ్రీ బన్వారీలాల్ పురోహిత్ ఇక్కడి విశ్వహిందూపరిషత్ కార్యకర్తదళానికి నాయకత్వం వహించి అయోధ్యలోని రామాలయ నిర్మాణం కార్యక్రమంలో పాల్గొనను న్నారు.

విశ్వహిందూపరిషత్ విదర్భ విభాగం అధ్యక్షుడు శ్రీ చంద్రకాంత్‌భాయ్‌దక్కర్ ఈ విషయాన్ని తెలియచేస్తూ శ్రీ పురోహిత్ నాయకత్వంలోని కరసేవికుల దళం ఇక్కడినుంచి వచ్చే బుధవారం అయోధ్యకు బయలుదేరుతుందని ఆయన తెలిపారు.

అక్టోబర్ 30 నాటికి విదర్భ ప్రాంతం నుండి 15,000 మంది కార్యకర్తలు అయోధ్యకు బయలుదేరివెళతారని ఆయన తెలిపారు.

అయోధ్య వివాదాస్పద స్థలంలో రామాలయం నిర్మించేందుకు చేస్తున్న వి.హెచ్.పి. డిమాండ్‌కు శ్రీ పురోహిత్ మద్దతునిస్తున్నారని, తమ పార్టీ ఆయన మద్దతును వ్యతిరేకించలేదని శ్రీ దక్కర్ తెలిపారు.

చమురు కొరతవున్న దేశాలకు ఐ.ఎం.ఎఫ్. సహాయం

వాషింగ్టన్, అక్టోబర్ 22: అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ విధానాలను వమ్ముచేయకుండా అనేకదేశాలు, పెరిగిన పెట్రోల్ ధరలను అభిలషణీయమైన పద్ధతిలో అమలుపరుచుకుంటున్నాయని ద్రవ్యనిధిసంస్థ ఆ దేశాలను ప్రశంసించింది. ఈ ప్రశంసలో భారతదేశాన్ని పేర్కొనలేదు.

ఇలాంటి విధానాలను అమలుపరచడం ఎంతో సున్నితచర్య అని, కష్టతరమైనదని ఐ.ఎం. ఎఫ్. మేనేజింగ్ డైరెక్టర్ మిచెల్ కామ్‌డెసస్ అన్నారు. భారతదేశం ఇటీవలే పెట్రోలు డీసెల్ ధరలను 25శాతం పెంచిందని ద్రవ్యసమతూకానికి ఐ.ఎం.ఎఫ్.ని త్వరలో కోరవచ్చునని గతనెలలో భారత ఆర్థికశాఖ మంత్రి శ్రీ మధుదండావతే ఇక్కడకు వచ్చినప్పుడు ద్రవ్యనిధిసంస్థ నిబంధనలను కొన్నిటిని విమర్శించారని కామ్‌డెసస్ తెలిపారు.

ఐ.ఎం.ఎఫ్. విధానాలను విమర్శించే వారు పైకిమాత్రమే అలా విమర్శిస్తారనిగానీ నిజంగా వారికి విమర్శించే ఆసక్తి వుండదని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక సర్దుబాట్ల పద్ధతులను మరోసారి పరిశీలిస్తామని ఇంతకుముందున్న తప్పుడు విధానాలను ఏమన్నా వుండాయని కూడా పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐ.ఎం.ఎఫ్. అందించే సహాయం అతి ముఖ్యమైందని, పరస్పరం సహకరించుకునే దేశాలకు అన్ని విధాలా సహకరిస్తామని కామ్‌డెసస్ తెలిపారు. గత నెలలో జరిగిన ఐ.ఎం.ఎఫ్, ప్రపంచబ్యాంకు వార్షిక సమావేశంలో సభ్యత్వవిషయంలో తాము భారత ఆర్థికమంత్రిని ఎంతో ప్రోత్సహించామని ఆయన అన్నారు. 1970లో చేసిన తప్పులను తిరిగి చేయకూడదని ఆయాదేశాలు తెలుసుకోవాలని అప్పటి పరిస్థితిలో చమురుధరలు పెంచి ద్రవ్యోల్బణం సంభవించే పరిస్థితులు తెచ్చుకున్నారని, రుణభారాన్ని పెంచుకున్నారని ఐ.ఎం.ఎఫ్. డైరెక్టర్ తెలియచేశారు. త్వరలో చమురు సంక్షోభంతో వున్న ఆయా దేశాలతో చర్చించి, అవసరమైన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. 1993 వరకు నిదుల పరిస్థితిని బట్టి అవసరమైన సభ్యత్వ దేశాలన్నిటికి సహాయం అందిస్తామని పెంచిన ద్రవ్య మొత్తాలను కూడా త్వరలో అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

హైకోర్టులోహరికృష్ణ దరఖాస్తులుకొట్టివేత

(స్టీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, అక్టోబర్ 22: 'ఆప్యాన్' హోటల్‌లో చోరీ జరిగినట్లు చెప్పబడుతున్న సంఘటనకు సంబంధించి హోటల్ యజమాని శ్రీ ఎన్.హరికృష్ణ, శ్రీ రమణయ్య, శ్రీ లక్ష్మీకాంతరెడ్డి దాఖలు చేసిన మూడు దరఖాస్తులను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ భాస్కరరావు కొట్టివేశారు. నాల్గవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ జారీ చేసిన సమన్లు కొట్టివేయాలని ఆ దరఖాస్తులలో వారు కోరారు.

దరఖాస్తుదారులు తమ అభ్యంతరాలను మేజిస్ట్రేట్ ఎదుట చెప్పవచ్చని న్యాయమూర్తి సూచించారు.

23నుంచి ప్రజానాట్యమండలి మహాసభలు

హైదరాబాద్, అక్టోబర్ 22: ప్రజానాట్యమండలి హైదరాబాద్‌శాఖ వార్షికోత్సవాల సందర్భంగా 23 నుంచి 25 వరకు నాటకోత్సవం నిర్వహిస్తారు. 150 మంది కళాకారులు పాల్గొంటారు. 25న ఊరేగింపు, బహిరంగసభ జరుగుతాయి.

ఉద్యోగినులసమస్యలపై సదస్సు

హైదరాబాద్, అక్టోబర్ 22: ఉద్యోగినుల సమస్యలపై 23, 24 తేదీలలో ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సదస్సు జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి సదస్సు ప్రారంభిస్తారు.

పాండిచ్చేరిలోకాంగ్రెస్ నాయకునిఅరెస్ట్

పాండిచ్చేరి, అక్టోబర్ 22: పాండిచ్చేరి శాసనసభలో కాంగ్రెస్(ఐ) ఉపనాయకుడు శ్రీ పి.కన్నన్‌తోసహా 885 మందిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. పాండిచ్చేరిలో శాంతి భద్రతల పరిస్థితిని అదుపుచేయడంలోను, ధరల పెరుగుదలను అరికట్టడంలోను డి.ఎం.కె. మిశ్రమప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా అసెంబ్లీ ముందు పికెటింగ్ జరపడానికి ప్రయత్నించడంతో వీరిని అరెస్టు చేశారు.

లావా ప్రవాహం ఇల్లు దగ్ధం

కైమూ, అక్టోబర్ 22: కిలావియా వాల్కనో నుంచి ప్రవహిస్తున్న లావా వల్ల ఆదివారంనాడు మరో ఇల్లు దగ్ధమైపోయింది. కలనా తీర ప్రాంతంలో మొత్తం ఏడు గృహాలు మాత్రమే ఉండగా దగ్ధమైపోయిన గృహాలలో ఇది నాలుగవది కాగా గత గురువారం నుంచి తీరప్రాంతం వైపుగా ప్రవహిస్తున్న లావావల్ల గృహం దగ్ధంకావడం ఇదే ప్రథమం. 1983 జనవరి నుంచి లావా ప్రవహిస్తూనే ఉంది. దీని వల్ల ఇప్పటికే కలనా తీరప్రాంతంలో 180 గృహాలు ధ్వంసమైపోయాయి.

రాజీవ్‌తో బసుచర్చలు?

న్యూఢిల్లీ, అక్టోబరు 22: మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఆదివారం సమావేశమయ్యారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి బి.జె.పి. మద్దతు ఉపసంహరించుకుంటే ఏర్పడే పరిణామాలను ఉభయ నాయకులు చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రంట్ ప్రభుత్వానికిథోకాలేదు

నాగపూర్, అక్టోబర్ 22: రామజన్మభూమి విషయమై భారతీయ జనతాపార్టీ మద్దతునుపసంహరించుకున్నప్పటికీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో కొనసాగుతుందని మాజీ ఉపప్రధాని శ్రీ దేవీలాల్ అన్నారు. ఆదివారంరాత్రి ఇక్కడ పార్టీ కార్యకర్తల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన గ్రామీణ ప్రాంతాల నుంచి లోక్‌సభకు ఎన్నికైన 30 మంది బి.జె.పి. సభ్యులతమ మద్దతును కొనసాగిస్తారని అన్నారు. బి.జె.పి. మద్దతునుపసంహరించుకున్నప్పటికీ లోక్‌సభలో ఫ్రంట్ మెజారిటీ నిరూపించుకుటుందని ఆయన విలేఖరులతో అన్నారు. 50 మంది కాంగ్రెస్(ఐ) సభ్యులతో సహా లోక్‌సభలో ఉన్న 320 మంది సభ్యులు ప్రభుత్వం కూలిపోవడాన్ని గాని, మధ్యంతర ఎన్నికలనుగాని అనుమతించబోరని ఆయన అన్నారు.

బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీ చేపట్టిన "శ్రీరామరథయాత్ర" కేంద్రంలో ప్రభుత్వాన్ని కూల్చడానికి పన్నిన రాజకీయఎత్తుగడ అని శ్రీ దేవీలాల్ విమర్శించారు. తన ఎన్నికల వాగ్దానాలను అమలుచేయడంకోసం శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. భవిష్యత్‌లో శ్రీ సింగ్ పార్టీ చేసే యుద్ధం ముఖ్యంగా బి.జె.పి. పైనే గాని కాంగ్రెస్(ఐ)మీద కాదని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బి.జె.పి. ఎన్నడూ లేవనెత్తని ఈ సమస్యను గ్రామీణులకు ప్రతినిధిగా ఉన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే లేవనెత్తిందని ఆయన అన్నారు. వార్తాపత్రికలను తమ అధీనంలో ఉంచుకుంటూ ఆందోళనలు ప్రోత్సహించడంద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టాలని పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

మహారాష్ట్రలోని 9 జిల్లాలు గల విదర్భ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా పరిగణించాలన్న డిమాండ్‌ను శ్రీ దేవీలాల్ సమర్థించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మహారాష్ట్ర జనతాదళ్ ఉపాధ్యక్షుడు, మాజీఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్.కె.తిర్పూడే మాట్లాడుతూ "శ్రీ రాజీవ్ గాంధీ అధికార నియంత్రుత్వాన్ని వ్యతిరేకించే ఉద్దేశంతో నేను కాంగ్రెస్‌ను వదిలి జనతాదళ్‌లో చేరాను. ఇక్కడా నాకు సంతృప్తే మిగిలింది" అన్నారు.

శ్రీ దేవీలాల్ నాగపూర్‌ను వర్యటించడం ఇది రెండవసారి. షేతకారి సంఘటన్ మాజీ అధ్యక్షుడు శ్రీ అనిల్‌గోటే చర్యలకు శ్రీ దేవీలాల్ మద్దతునిస్తున్నారు. కిసాన్ మంచ్ క్రింద పోరాట రైతుసంఘాన్ని నెలకొల్పేందుకు శ్రీ శరద్‌జోషి నాయకత్వంలోని ఈ సంఘటన్ ఏర్పాటయింది.

సద్భావనాయాత్రప్రాంతీయసదస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22: కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సద్భావనాయాత్రలకు ప్రజలనుంచి ఊహించనంత గొప్ప ఆదరణ లభిస్తున్నదనీ, ఈ నెల 28న గుంటూరు, ప్రకాశం జిల్లాల సద్భావనా ప్రాంతీయ సదస్సు చిలకలూరిపేటలో జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు తెలిపారు.

ఇవాళ మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ హనుమంతరావు పైవిషయాన్ని తెలిపారు.

వాస్తవానికి ఈ రెండు జిల్లాల ప్రాంతీయ సదస్సు బాపట్లలో జరిగివుండాల్సిందనీ, అయితే శ్రీ కోన ప్రభాకరరావు మృతి కారణంగా సమావేశస్థలాన్ని చిలకలూరిపేటకు మార్చటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ నెల 27న హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల సద్భావనాయాత్ర ప్రాంతీయ సదస్సు ఎల్.బి.నగర్‌లో జరుగుతుందనీ, ఈ సదస్సులో ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, మాజీముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఇదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో జరిగే కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీఉపముఖ్యమంత్రి శ్రీ సి.జగన్నాథరావు, తిరుపతి సభలో ఉన్నతవిద్యాశాఖ మంత్రి శ్రీ సేదురుమిల్లి జనార్దనరెడ్డి, అనంతపూర్ సదస్సులో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, ఏలూరు సదస్సులో శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి, శ్రీ రాయపాటి సాంబశివరావు, వరంగల్ సదస్సులో పార్లమెంటు సభ్యుడు శ్రీ డి.వెంకటస్వామి పాల్గొంటారని ఆయన వివరించారు.

బ్రిడ్జినిర్మాణంవల్ల మూనెపల్లెప్రజల అవస్థలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వంద్యాల, అక్టోబరు 22: నంద్యాల పట్టణంలోని మూనెపల్లె వద్ద నిర్మిస్తున్న 'ఓవర్‌బ్రిడ్జి నిర్మాణంవల్ల ఆ ప్రాంతప్రజల జీవనం స్తంభించేట్లు తయారయిందని, ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టేముందు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపక బ్రిడ్జినమలు ప్రారంభించారని, త్రవ్విన గోతులవల్ల మంచినీటి పైపులు తెగిపోయి కొన్ని రోజులుగా మూనెపల్లె ప్రజలకు మంచినీరు అందలేదని కౌన్సిలర్లు శ్రీ కాకాని గోపాల్, శ్రీ మిద్దె చిన్నవుశేని ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రిడ్జి పూర్తయ్యేంత వరకూ ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, మంచినీరు పైపులు, టెలిఫోన్ పైర్లు, ట్రాఫిక్ మరో ప్రక్కకు మళ్లించాలని వారు కోరారు.

పంజాబ్‌లో పాతికమంది హతం

చండీగఢ్, అక్టోబర్ 22: పంజాబ్‌లో ఆదివారం రాత్రి జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఆరుగురు భద్రతాదళ సిబ్బంది, 19 మంది ఇతరులు మృతి చెందారు.

లూథియానా జిల్లాలో ఉగ్రవాదులు ఇరువురు సరిహద్దు భద్రతాదళ సిబ్బందిని కాల్చి చంపారు. 11 మందిని గాయపరిచారు.

ఫిరోజ్‌పూర్, లూథియానా రైలుని ఆపివేసి డ్రైవర్‌ని, ఫోర్‌మెన్‌ని ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు.

ఉగ్రవాదులకూ, పోలీసులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇరువురు ఉగ్రవాదులు మృతి చెందగా, ముగ్గురు పోలీస్ సిబ్బంది, ఇరువురు హోంగార్డులు గాయపడ్డారు.

మజితా పోలీస్ జిల్లాలోని వడలకలాన్ గ్రామంలో పెద్దబాంబు పేలుడు సంఘటనలో నలుగురు పోలీసులు మృతి చెందగా 8 మంది గాయపడ్డారు.

'సెకండరీ విద్యా విధానాన్ని సమర్థవంతంగా అమలు' విషయమై సోమవారం ఏర్పాటైన సదస్సులో ప్రసంగిస్తున్న సెకండరీ విద్యాశాఖ మంత్రి శ్రీమతి జె. గీతారెడ్డి. విద్యాశాఖా కార్యదర్శి శ్రీ డి.ఎల్.ఎన్. మూర్తికూడ వేదికపై ఉన్నారు.

25న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెర్సనల్ మేనేజ్‌మెంట్ సెమినార్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22: "మానవ వనరుల నిర్వహణ సమగ్రమైన పద్ధతులు" అనే అంశంపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెర్సనల్ మేనేజ్‌మెంట్ ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు జాతీయ స్థాయిలో సెమినార్‌ను నిర్వహిస్తుందనీ, ఈ సెమినార్‌ను రాష్ట్రగవర్నర్ శ్రీ కృష్ణకాంత్ ప్రారంభిస్తారని, 27న ముగింపు సమావేశానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖామంత్రి శ్రీ జె.చిత్తరంజన్‌దాస్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెర్సనల్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు శ్రీ డి.ఆర్.నాగరాజ్ పత్రికా విలేఖరులకు తెలిపారు.

మానవవనరుల అభివృద్ధి, పారిశ్రామిక సంబంధాలు, మానవవనరుల నిర్వహణ విధానాలు ప్రధాన ఉద్దేశాలుగా ఈ సెమినార్ నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగాలకు చెందిన ఇంజనీరింగ్, స్టీల్, విద్యుత్, కెమికల్స్, మైనింగ్, పెట్రోలియమ్స్, ఔషధాలు, సేవారు తదితర రంగాలకు చెందిన నిపుణులు, విద్యావేత్తలు, ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు దాదాపు 500 మంది ఈ సెమినార్‌కు దేశవ్యాప్తంగా హాజరవుతున్నారని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా సంస్థ ముద్రించిన మూడు ప్రచురణలను గౌ॥ గవర్నర్ విడుదల చేస్తారని ఆయన తెలిపారు.

ముస్లింనాయకులకుప్రధానిఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: రామజన్మభూమి తగాదా పరిష్కారానికి ప్రకటించిన త్రిసూత్ర పథకం గురించి మరో విడత చర్చలకు రావలసిందిగా మౌలానా అలీమయాన్ ప్రఖ్యాత ప్రముఖ ముస్లిం నాయకులన్ను ప్రధాన మంత్రి శ్రీ వి.పి.సింగ్ ఆహ్వానించారు.

శ్రీ సింగ్ దూత శ్రీ కుర్షిద్ ఆలం ఖాన్ ఆ నాయకులను కలుసుకున్నారు.

రాష్ట్రపతి ఆర్డినెన్సును ముస్లిం నాయకులు విరసించారు. వివాదాస్పద ప్రాంతం ఇక కోర్టుల పరిధిలో వుండదని అభిప్రాయపడ్డారు. బాబ్రీ మసీదు కార్యాచరణ సంఘం, మసీదు ఉద్యమ సమన్వయ సంఘం రెండూ ఈ పథకాన్ని తోసివుచ్చాయి. దానివలన ఉభయ సుత వర్గాల మధ్య ఉద్రిక్తతలు పెరగవచ్చని ఘాటించారు.

విశ్వహిందూపరిషత్ కోరిక మేరకు వీలుగా ఈ పథకం రూపొందించినట్లు ప్రభుత్వవర్గాలవారు తెలిపారు. ముస్లింల మనోభావాలను మన్నించడంకూడా జరుగుతున్నదని స్పష్టం చేశారు.

ఆర్డినెన్సు అమలు నిలుపుచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ముస్లిం నాయకులు రెండుసార్లు శ్రీ సింగ్‌ను కలుసుకొని ఆర్డినెన్సు స్వభావం తమకు నచ్చడంలేదన్నారు.

బీహార్ గవర్నరు శ్రీయూనస్ సలీం, రైల్వేమంత్రి శ్రీ ఫెర్నాండెజ్ వివిధ వర్గాలతో చర్చిస్తున్నారు. మర్షణ నివారణకు సన్నాహాలు గావిస్తున్నారు.

మౌలానా సలీం క్వాస్మీ, షియా నాయకుడు శ్రీ కల్బిసాదిక్, శ్రీ అబ్దుల్లా కర్మిపరీక్ ఈ ఆర్డినెన్సును వ్యతిరేకించారు. ప్రభుత్వం ముస్లింల మనోభావాలను గౌరవించాలని శ్రీ కస్మి సూచించారు.

ఆర్డినెన్సు వివరాలు తమకు అందలేదని ముగ్గురు ముస్లిం నాయకులు తెలిపారు. బిలాబాస్పుర్‌లో మారిన మసీదు ప్రభుత్వం కిందకు వస్తుందనే తమ భూమమన్నారు. ఇక్కడ ఏ ఇతర కట్టడాలు నిర్మించరాదని వివరించారు.

అద్వానీ రథయాత్రఆపివేయాలి

మొరార్జీ విజ్ఞ

సినిమా ముచ్చట్లు

'నిర్ణయం' నాలుగోషెడ్యూలు

జయచేరి సంస్థ పతాకంపై నిర్మిస్తున్న 'నిర్ణయం' చిత్రం నాలుగవ షెడ్యూలు ఈ నెల 1 నుంచి 20 వరకు జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణా స్టూడియోస్‌లో జరిగిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ మురళీమోహన్ ఐదవ షెడ్యూలు నవంబర్ 28 నుంచి డిసెంబరు 5 వరకు జరుగుతుందని తెలిపారు. ఒక పాట, ఒక ఫైట్, కొంత ప్యాచ్ వర్క్ జరుగుతాయన్నారు. వర్షాల వలన ఆటంకం కలిగిందని, లేనిచో ఈ పాటికి చిత్రనిర్మాణం ముగిసివుండేదని అన్నారు. నాలుగుపాటలు చిత్రీకరించినట్లు తెలిపారు. 'మిలమిలమెరిసేతారా' పాటను 16 నుంచి 20 వరకు చిత్రీకరించారు.

దర్శకుడు ప్రియదర్శన్ చేటూరి వ్రాసిన ఈ పాటను జానకి నాగూర్‌బాబు పాడారు

ఫిబ్రవరిలో చిత్రం విడుదల చేసే సంకల్పం కలదని చెప్పారు. ప్రసాద్ లాబ్స్‌లో డబ్బింగు జరుగుతుందన్నారు.

హైదరాబాద్‌లో చిత్రనిర్మాణంభారమే

ఈ గోష్ఠిలో మురళీమోహన్ హైదరాబాద్‌లో చిత్రనిర్మాణానికి ఎదురయ్యే ఇబ్బందులు ప్రస్తావించారు. అర్థికంగా అదనపు భారం పడుతున్నదని నిర్మాతలు మాత్రమే వస్తే చాలదని, టెక్నీషియన్లు, ఆర్టిస్టులుకూడా రాష్ట్రానికి వెలుపల రావలసి ఉంటుందని సూచించారు. ఆ వచ్చే ఆర్టిస్టులు గెస్ట్‌హౌస్‌లో ఉండడానికి ఇష్టపడడంలేదని, పెద్ద పెద్ద హోటళ్లలో మకాం చేస్తున్నారని, ఇది నిర్మాతకు భారమైనదని వివరించారు.

సద్భావనాయాత్రకానరాలేదు

రామగుండం, అక్టోబరు 22:

కాంగ్రెస్ కార్యకర్తలలో నాయకులలో ఐక్యతను చాటడానికి ఇటీవల దేశమంతటా చేపడుతున్న సద్భావనాయాత్రల అలజడి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏ మాత్రం కనిపించడం లేదు.

కాంగ్రెస్‌లో మురా రాజకీయాలకు స్వస్తి పలకాలనే ఈ యాత్ర జిల్లాలో అత్యధిక మురా రాజకీయాలతో వున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మచ్చుకైనా కానరాకపోవడం లేదు.

కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన (ఎన్.ఎస్.యు.ఐ), భారతీయ విద్యార్థి యూనియన్, సేవాదళ్, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాష్ట్రనాయకులు ఈ ప్రాంతంలోనే అత్యధికంగా యున్నారు. టిక్కెట్లకోసం పార్టీ పదవులకోసం అభ్యర్థులు కృషి చేసే ఈ నాయకులు పార్టీ అభివృద్ధికొరకు ఎలాంటి విలువలు నిర్వక పోవడాన్ని, స్థానిక ప్రజలు ఆశ్చర్యంలో మునుగుతున్నారు.

గత ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్టుకొరకు పరుగులు తీసిన దాదాపు వంద మంది కాంగ్రెస్ నాయకులు శ్రీ మాతంగి నర్సయ్యకు టిక్కెట్టు రాగానే ఇండిపెండెంటుగా నామినేషన్ వేసి తప్ప నివిరిస్థితిలో విరమించుకొని 'మాతంగి'కి వ్యతిరేకంగా కాంగ్రెస్‌వారు ప్రచారం చేశారు. అయినా కాంగ్రెస్‌కు అభ్యర్థిగా మాతంగి గెలుపొందారు.

ఈ ప్రాంతంలో సద్భావనయాత్రను చేపట్టకపోవడం శోచనీయమని, కాంగ్రెస్ సానుభూతిపరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రామాలయ నిర్మాణం ఖాయం

అనంతపురం, అక్టోబర్ 22:

ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు ఎదురైనా అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పూర్తిచేసి తీరుతామని బి.జె.పి. ఉపాధ్యక్షులు శ్రీ ఎ.నరేంద్ర పేర్కొన్నారు. మైనారిటీలోని మతోన్మాదులు రామాలయ నిర్మాణానికి అడ్డంకులు కల్పిస్తున్నారని పత్రికావిలేఖరుల సమావేశంలో శ్రీ నరేంద్ర ఆరోపించారు.

అన్ని రాజకీయ పార్టీలు ఈ సమస్యను స్వప్రయోజనానికి వినియోగించుకోవాలని ప్రయత్నిస్తున్నాయనీ, ఒక్క బి.జె.పి. మాత్రమే ఈ సమస్యపట్ల నిస్వార్థంగా కృషి చేస్తున్నదని శ్రీ నరేంద్ర అన్నారు.

రిజర్వేషన్లు ఉండాలనీ, అయితే మండల్ కమీషన్ నివేదికలో అనేక మార్పులు, చేర్పులు చేయాలని శ్రీ నరేంద్ర అభిప్రాయపడ్డారు.

మనరాష్ట్రంలోనే వినియోగదారుల మండలలు అధికం

ఆలేరు, అక్టోబరు 22:

అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వినియోగదారుల మండలలు అధికంగా స్థాపించి లక్షలాది మంది వినియోగదారులకు తమ సేవలందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కేంద్ర కార్యదర్శి శ్రీ వరగిరి భవనకుమార్ తెలిపారు. భువనగిరి వినియోగదారుల మండలి సదస్సులో అయన ప్రధాన ఉపన్యాసకులుగా ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి ఆర్.డి.ఓ శ్రీమతి జి.డి.అరుణ మాట్లాడుతూ వివిధ శాఖల సిబ్బంది, సంస్థ యజమానులు వినియోగదారుల పోరం సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి వినియోగదారుల పోరం మెరుగయిన సేవలందించుటకు సహకరించగలనని హామీ ఇచ్చారు. శ్రీ చంద్రశేఖర్ స్వాగతం చెప్పారు.

భారతజ్ఞాన విజ్ఞానసమితి ఆధ్వర్యంలో సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ. వేదికమీద జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.కె. ఫరీదాను, ఇతర ప్రజాప్రతినిధులను చూడవచ్చు. ప్రసంగిస్తున్నవారు కేరళ రాష్ట్రానికి చెందిన డా.ఎం.పి. పరమేశ్వరన్ రెండవ ఫోటోలో సభకు హాజరయిన ప్రజలు.

సద్భావనా గుర్తు అలియనిశవం

నంద్యాల, అక్టోబరు 22:

నంద్యాలోని తిక్కస్వామిదర్గానుండి రైల్వేస్టేషన్ వరకు క్రొత్తగా వస్తున్న బైపాస్‌రోడ్డుకు 10 అడుగుల దూరంలో ఈనెల 17వ తేది ఉదయం 10 గంటలకు ఒక గుర్తు తెలియని శవం కనిపించింది. శవం వీపుమీద ఒక పెద్ద గాయం, శరీరంమీద అక్కడక్కడా గాయాలున్నాయి. వయస్సు సుమారు 55 సంవత్సరాలుండవచ్చును. శవంపంటిపై తెల్లటి అడ్డపంచె, రెడీమేడ్ బనియన్, తెల్లటి దొక్కా, దొక్కామీద నల్ల గీతలు కలిగివున్నట్లు పోలీసులుతెలిపారు.

నంద్యాల రెండవటౌన్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ కొండారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ ఖాదర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదప్రజలనరకంబ్రెజిల్

రియోడిజనీరో, అక్టోబర్22:

బ్రెజిల్‌లో అట్టడుగువర్గాల పిల్లలకు, యువకులకు రక్షణ లేకుండా పోతోంది. వీరిలో ఎక్కువమంది తినడానికి తిండి, కట్టుకొనడానికిగుడ్డ లేని వారే ఉన్నారు. వీరివల్ల బ్రెజిల్ అధికారులు పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నారు. వీరిపై దాడులు అధికమయ్యాయి. ఇదిలా ఉండగా సోమవారం మరో ఇద్దరు ప్రాణాలు పోగొట్టుకున్నారు.

సోమవారం తెల్లవారుజామున 2-30 గంటల ప్రాంతంలో దెయ్యం ముసుగులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ముగ్గురు యువకులపై కాల్పులు జరిపారు. రియోడిజనీరిలోని ప్రఖ్యాత కోపకబానా బీచ్ సమీపాన గల పావొజిన్‌హా వద్ద ఈ సంఘటన జరిగింది. మార్సిలో బెజెర్రా (15), మార్కొన్ డా సిల్వా (17), ఆర్నాల్డో గొంకాల్వెస్ (20) లు ఒక జన్మదినోత్సవ వేడుకలో పాల్గొన్న సమయంలో ముసుగులోని వ్యక్తులు ఈ ముగ్గురిని బయటకు తీసుకువచ్చి వారి వద్దనున్న తుపాకీతో కాల్పుగా, గొంకాల్వెస్ తీవ్ర గాయాలతో బయటపడ గలిగాడు. మిగతా ఇద్దరూ మాత్రం మరణించారు. వీరి హత్యకు గల కారణం తెలియలేదు. బ్రెజిల్‌లో పసిపిల్లలు, యువకులపై జరుగుతున్న దాడులలో ఇది భాగమని పరిశీలకులు భావిస్తున్నారు.

బ్రెజిల్‌లో పిసిపిల్లలు, యువకులకు రక్షణలేక పోవడాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ విరసించింది. అంతేకాదు బ్రెజిల్ అధికారుల పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని యూరోపియన్లను ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రోత్సహించింది.

బ్రెజిల్ అధికారులు పేదపిల్లలను శత్రువులుగా భావిస్తారు. అక్కడ వీధులలో నివసించే పిల్లలు దినదిన గండం నూరేళ్లాయుష్కుగా బ్రతుకుతున్నారని ఆమ్నెస్టీ ఒక నివేదికలో తెలిపింది.

సావో పయోలా, రియోడి జనీరో, రెసిఫె నగరాలలో ఒక్క 1989 సంవత్సరంలోనే 457 మంది ఈ విక్షిప్త విధానానికి బలయిపోయారని బ్రెజిల్ సాంఘిక, ఆర్థిక విశ్లేషణాసంస్థ తెలిపింది. వీరిలో 10 మంది ఒక సంవత్సరమయినా నిండని పసికందులు కాగా, 336 మంది 15,17 సంవత్సరాలలోపు వాళ్లేనని సంస్థ పేర్కొంది.

బ్రెజిల్‌లో మొత్తం మీద 7 మిలియన్ల మంది పిల్లలు, యువకులు వీధివాళ్లే. వీరి జీవనం రోడ్లమీదే గడుస్తుంటుంది.

జనాభా లెక్కల ప్రకారం ప్రతి ఎనిమిది మందికీ ఒకరు రోడ్డు మీద నివసిస్తున్నట్లు తేలింది.

ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యంత ఆధునికమయినదిగా అభివర్ణించబడుతున్న బ్రెజిల్ అధ్యక్షుడు ఫెర్నాడో కోల్లర్ ప్రభుత్వం పిల్లలకోసం ఇటీవల ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకం క్రింద అట్టడుగు వర్గాలకు చెంది, నిర్లక్ష్యానికి, విక్షిప్త విధానానికి గురైన పిల్లలకు రక్షణ కల్పించబడుతుంది. వారికి కావలసిన అన్ని సదుపాయాలు ఉచితంగా అభిస్తాయి. అయితే బ్రెజిల్‌లోని ప్రస్తుత భయానక పరిస్థితి నుంచి పసికందులను పిల్లల హక్కుల సిద్ధాంతం రక్షించలేక పోతోంది.

కోపంతో భార్యని నరికిచంపిన రాక్షసభర్త

పుట్టినింటికి వెళ్లిన భార్య తిరిగిరానందుకు కోపగించిన ఒక కిరాతక భర్త, భార్యవున్న ఆ ఇంటికి వెళ్లి ఆమెను గొడ్డలితో నరికి చంపిన ఉదంతం కడప జిల్లా ముడియం మండలకేంద్రంలో జరిగింది.

కోయిలకుంట్ల వుండే పీరాన్ సాహెబ్ అనే వ్యక్తి భార్య శ్రీమతి జమాల్ బీ భర్తతో దెబ్బలాడి తన పుట్టిల్లయిన ముడియంకి వెళ్లి అక్కడే వుండిపోయింది. తన ఇంటికి రాని భార్యపై కోపగించుకున్న పీరాన్ భార్య ఇంటికి ఈనెల 16న వెళ్లి ఆమె ఇంటిలో వుండగానే ఆమె తలపై గొడ్డలితో నరికి పారిపోయాడు జమాల్‌బీ అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పెద్దముడియం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

కడపజిల్లా మైలవరం మండలం వేపరాల గ్రామంలో అతిసారవ్యాధి సోకి ముగ్గురు చనిపోయినట్లు గ్రామస్థులు ఫిర్యాదుచేశారు. వెంకటలక్ష్మి (18), నుబ్బరాయుడు (40), అంకన్న అనే వ్యక్తులు చనిపోయినట్లు ఈ సంఘటన తెలిసి కూడా ఆరోగ్య అధికారులు ఎలాంటిచర్యలు తీసుకోవడంలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదుచేశారు. కొత్త బాకరాపేట, బి.జంగాలపల్లి పెస్తచేముల, కమ్మవారి పల్లె, కల్లుట్ల, ఎ. కంబాలదిన్నె, రేగడిపసి, నేలనుంతల, రంగాపురం గ్రామాల్లో మలేరియా వ్యాధి ప్రబలంగా వుందని అనేకమంది వ్యాధిసోకి బాధపడుతున్నారని అధికారులు వెంటనే తగుచర్యలు చేపట్టాలని సర్పంచులు శ్రీ రాఘవరెడ్డి, శ్రీ పెద్దన్న, శ్రీ చేరెడ్డి, ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దీపావళి రోజున ఇంటింటా శ్రీరామజ్యోతి

నంద్యాల, అక్టోబర్ 22:

అయోధ్యలోని శ్రీరామమందిర నిర్మాణం సందర్భంగా దీపావళిరోజున నంద్యాల్లో ఇంటింటా శ్రీరామజ్యోతిని వెలిగించారు.

నంద్యాల్లోని విశ్వహిందూపరిషత్, బి.జె.పి.ఆర్.యన్.యస్. శ్రీరామమందిర నిర్మాణ కమిటీ కార్యకర్తలు జట్టు, జట్టుగా ఏర్పడి ఈ నెల 16,17,18 తేదీల్లో నంద్యాల్లోని ప్రతియింటికి వెళ్ళి రామజ్యోతిని వెలిగించారు. జ్యోతి యింటికి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు ఎంతో భక్తిశ్రద్ధలతో జ్యోతిని ఆహ్వానించినట్లు కార్యకర్తలు తెలిపారు.

ఇదేవిధంగా నంద్యాల మండలంలోని కొత్తపల్లెగ్రామంలో ప్రతి ఇంటిలో రామజ్యోతిని వెలిగించినట్లు ఆర్.యస్.యస్. మండల దళ ప్రముఖ్ శ్రీ తులిశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరసేవా సమితి అధ్యక్షుడు శ్రీ యమ్. వీరారెడ్డి,, నేతాజీయూత్ ఆసోసియేషన్ కన్వీనర్ శ్రీ జి. పుల్లారెడ్డి చురుకుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఇసుకలారీలే ప్రయాణవాహనాలుగా...!

ఉప్పల్, అక్టోబర్ 22:(నవవార్త)

రాష్ట్రరోడ్ రవాణాసంస్థకు విధించిన డీజిల్‌కోత కారణంగా, ఆర్.టి.సి. నడిపే బస్సుల సంఖ్యలో కోత విధించడం కారణంగా, నగరం నుండి వరంగల్, ఆపై ప్రాంతాలకు వెళ్ళే జాతీయ రహదారి మీద ప్రయాణీకులు రోజూ వందల సంఖ్యలో ఇసుకలారీలను ఆశ్రయిస్తున్నారు.

భారతక చౌరస్తా నుండి నగరం బయటకు వెళ్ళే అనేకమైన ఇసుక, గ్రేనైటు ఇతర సరుకుల రవాణా చేసే లారీలపై ప్రాణాలకు తెగించి ప్రజలు ప్రయాణం చేస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. వేరే గత్యంతరం లేక, ఏది ఏమి జరిగినా లారీలను ఆశ్రయించక తప్పటంలేదని ప్రయాణీకులు తెలియజేశారు.

భారతక, అబ్బిగూడా, ఉప్పల్, పీర్జాదిగూడా, ఉప్పల్ బస్‌డిపో ప్రాంతాలలో లారీలను ఆపి వందలాది మంది ప్రయాణీకులు, గట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి, ఆలేరు, జనగామ, వాటి చుట్టుప్రక్కల ప్రాంతాలకు చెందిన వారు ప్రయాణాలు చేయటం ప్రతినిత్యం జరుగుచున్నది.

అయితే, ఈ ప్రాంతంలో లారీల మీద ప్రయాణం చేసే ప్రయాణీకులు ఒంటరిగానూ, కుటుంబాలతో ప్రాణాలు పోగొటుకోవటం, భయంకరమైన ప్రమాదాలకు గురికావటం గతంలో అనేకసార్లు సంభవించినా, అవేదు నిజాలను స్మరించుకుంటూ కూడా ప్రయాణంచేస్తూనే ఉన్నారు.

ముఖ్యంగా సుదూరప్రాంతాల నుండి నగరానికి పాలుతెచ్చే పాలవ్యాపారులు, ఒక్కొక్కరు 20 లీటర్లుపాలుపట్టే 4,5 పెద్దక్యానులతో, పూర్తిగా నిండిపోయిన ఇసుక లారీ మీద కనీసం 40 నుండి 50 మంది వరకూ, సైకిళ్ళతో సహా ఎక్కికూర్చునే ప్రయాణిస్తున్నారు.

లారీల ఆశ్రిత శక్తికిమించి లారీల డ్రయివర్లు అక్రమంగా, చట్టవ్యతిరేకంగా, బస్సులులేని పరిస్థితిని ఆసరాగా తీసుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అదేవిధంగా అధికమొత్తాలలో అమాయక ప్రజానీకం నుండి డబ్బు గుంజుతున్నారు. అన్నిటికీతోడుగా నిర్లక్ష్యంగా వాహనాలను నడపుతూ నిత్యం ప్రమాదాలకు గురిచేస్తున్నారు.

ముఖ్యంగా లారీలు బోల్తాపడటం, డ్రైవర్లు, ప్రయాణీకులు ప్రాణాలు పోగొట్టుకోవటం, వరంగల్ రహదారి మీద సర్వసాధారణమై పోయిందని వివిధ ప్రాంతాలలోని స్థానికనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలోగుండా ప్రయాణించే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు బీబీనగర్‌లో ఆగకపోవటం, కాకతీయ, గుంటూరు పాసింజర్ రైళ్ళు అటు సికింద్రాబాద్‌లో ఇటు భువనగిరి, ఆలేరులలో నిండిపోవటంతో, ఈ ప్రాంతంలోని వందలాది మంది కార్మికులు, ఉద్యోగులుసైతం లారీలను ఆశ్రయించి ప్రమాదాలకు గురౌతున్నట్లుగా ప్రజలు తెలియజేశారు.

కనుక ఈ ప్రాంతంలో గుండా వెళ్ళే రైళ్ళు తప్పనిసరిగా ఆపటం, బోగీలను అధికంచేయటం, బస్సుల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర నాయకులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.(కం)

మాస్కోలో భారతీయ తినుబండారాల విక్రయశాల

మాస్కో, అక్టోబరు 22:

ఈ నెల 20 నుండి 23 వరకు యిక్కడ భారతీయ తినుబండారాల పర్వం జరుగుతున్నది. ఈ పర్వాన్ని భారతీయ కంపెనీ ఇంటరాడ్స్ లిమిటెడ్ మాస్కోకు చెందిన యాంత్రీకృత క్యాంటీన్ నెం.2 నిర్వహిస్తున్నాయి. ఈ పర్వం కెఫేన్నెజాక్‌లో జరుగుతుంది. దీని గదుల్లో ఒక దానికి 'నీల్‌కమల్' అని పేరు పెట్టారు. ఇందు 32 మందికి సీట్లున్నాయి. నల్గురు భారతీయ వంటగాళ్లు, ఐదుగురు మాస్కో సహచరులతో కలిసి తందూరి చికెన్‌తో సహా అనేక మాంస, శాకాహార పదార్థాలను తయారుచేస్తారు. టీ, కాఫీ, సిగరెట్లతోబాటు వివిధ సుగంధ ద్రవ్యాలు ఇండియా నుండి వచ్చాయి. మిగతా ఆహార దినుసులను సోవియట్ పక్షం సరఫరాచేస్తుంది.

మరో గదిలో భారతీయ రెడీమేడ్ వంటకాలను సరఫరా చేస్తారు. ధరల హేతుయుక్తంగా ఉంటాయి. అమ్మకం రూబుళ్లలో జరుగుతుంది. భారతీయ పరిజ్ఞానం ఆధారంగా అనేక భారతీయ వంటకాలను, రెడీమేడ్ [illegible] లను విస్తృతంగా సోవియట్ వాడుదారులకు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

1991 ఆరంభంలో మరో భారతీయ రెస్టారెంట్ మాస్కోలో పనిచేయవారంభిస్తుంది. తమ రెస్టారెంట్ భారత-సోవియట్ రెస్టారెంట్ 'ఢిల్లీ'కి గట్టి పోటీదారుకాగలదని మాస్కో యాంత్రీకృత క్యాంటీన్ నెం.2 మేనేజరు వితాలీ లొబెడో, ఇంటరాడ్స్ అడ్వర్టయిజింగ్ డైరెక్టర్ కె.డి.యస్. బాలి చెప్పారు.

మనిషికి ఊరటనిచ్చేది సంగీతమే

హైదరాబాద్, అక్టోబర్ 22:

మనిషి దైనందిన జీవితంలో ఎదురయ్యే ఉద్రిక్తతలను తగ్గించుకోవటానికి కళలు ఎంతో ఉపకరిస్తాయని, ప్రభుత్వ అధీనంలోని అన్ని శాఖలలోనూ అవ్వాన్ విద్యానులను నియించాలని, డా. మంగళంపల్లి బాల మురళీకృష్ణఅన్నారు.

ఆదివారం ఉదయం సాంపల్లి స్టేషన్ రోడ్డులోని దూరసంచార్ భవనంలో రాష్ట్ర టెలికాం సాంస్కృతిక సంస్థ 'కళారంజని' సాంస్కృతిక సంస్థను ఆయన ప్రారంభించారు.

సంస్థ పరంగా కళాకారులకు, కళలకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ కళారంజని సంస్థను ప్రారంభించిన టెలికాం బి.జె.పి.ఆర్.యన్.యస్. శ్రీరామమందిర నిర్మాణ కమిటీ కార్యకర్తలు జట్టు, జట్టుగా ఏర్పడి ఈ నెల 16,17,18 తేదీల్లో నంద్యాల్లోని ప్రతియింటికి వెళ్ళి రామజ్యోతిని వెలిగించారు. జ్యోతి యింటికి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు ఎంతో భక్తిశ్రద్ధలతో జ్యోతిని ఆహ్వానించినట్లు కార్యకర్తలు తెలిపారు.

ఇదేవిధంగా నంద్యాల మండలంలోని కొత్తపల్లెగ్రామంలో ప్రతి ఇంటిలో రామజ్యోతిని వెలిగించినట్లు ఆర్.యస్.యస్. మండల దళ ప్రముఖ్ శ్రీ తులిశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరసేవా సమితి అధ్యక్షుడు శ్రీ యమ్. వీరారెడ్డి,, నేతాజీయూత్ ఆసోసియేషన్ కన్వీనర్ శ్రీ జి. పుల్లారెడ్డి చురుకుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

రిజర్వేషన్లు ఉండాల్సిందే!

నిర్మల్ అక్టోబరు 22:

తరతరాలుగా అన్యాయాలకు, అసమానతలకు గురవుతున్న వెనుకబడిన ప్రజానీకానికి రిజర్వేషన్లు ఉండి తీరాలని అదిలాబాద్ తెలుగుయువత కన్వీనర్, కాగజీనగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ జి.బుచ్చిలింగం పేర్కొన్నారు.

అనేక ప్రభుత్వశాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే పూర్తి చేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు అనేకటి వున్నాయనీ, వీటిని వెంటనే నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక ధోరణి విరమించాలని శ్రీ బుచ్చిలింగం కోరారు.

ఇకబస్సులటాపుపై ప్రయాణం తప్పదా!

బస్సులను తగ్గించడంవల్ల కొన్ని స్టేజిలలో ఆపకపోవడంతో అనేక గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పాలకుర్తి ఇప్పగూడెం ప్రయాణీకులు వాపోతున్నారు. బస్సుల రద్దువల్ల బస్సులపై ఎక్కి ప్రయాణిస్తున్న పరిస్థితి ఎదురైందని వారు ఆందోళన చెందుతున్నారు.

మనిషికి ఊరటనిచ్చేది సంగీతమే

హైదరాబాద్, అక్టోబర్ 22:

మనిషి దైనందిన జీవితంలో ఎదురయ్యే ఉద్రిక్తతలను తగ్గించుకోవటానికి కళలు ఎంతో ఉపకరిస్తాయని, ప్రభుత్వ అధీనంలోని అన్ని శాఖలలోనూ అవ్వాన్ విద్యానులను నియించాలని, డా. మంగళంపల్లి బాల మురళీకృష్ణఅన్నారు.

ఆదివారం ఉదయం సాంపల్లి స్టేషన్ రోడ్డులోని దూరసంచార్ భవనంలో రాష్ట్ర టెలికాం సాంస్కృతిక సంస్థ 'కళారంజని' సాంస్కృతిక సంస్థను ఆయన ప్రారంభించారు.

సంస్థ పరంగా కళాకారులకు, కళలకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ కళారంజని సంస్థను ప్రారంభించిన టెలికాం బి.జె.పి.ఆర్.యన్.యస్. శ్రీరామమందిర నిర్మాణ కమిటీ కార్యకర్తలు జట్టు, జట్టుగా ఏర్పడి ఈ నెల 16,17,18 తేదీల్లో నంద్యాల్లోని ప్రతియింటికి వెళ్ళి రామజ్యోతిని వెలిగించారు. జ్యోతి యింటికి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు ఎంతో భక్తిశ్రద్ధలతో జ్యోతిని ఆహ్వానించినట్లు కార్యకర్తలు తెలిపారు.

ఇదేవిధంగా నంద్యాల మండలంలోని కొత్తపల్లెగ్రామంలో ప్రతి ఇంటిలో రామజ్యోతిని వెలిగించినట్లు ఆర్.యస్.యస్. మండల దళ ప్రముఖ్ శ్రీ తులిశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరసేవా సమితి అధ్యక్షుడు శ్రీ యమ్. వీరారెడ్డి,, నేతాజీయూత్ ఆసోసియేషన్ కన్వీనర్ శ్రీ జి. పుల్లారెడ్డి చురుకుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ప్రధానోపాధ్యాయులకు అలవెన్సు మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 22:

ప్రధానోపాధ్యాయుల విధులు నిర్వర్తిస్తున్న స్కూలు అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయుల అలవెన్స్ రు. 25 జారీచేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బి. మోహన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీ పి. సుధాకర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు. ఈ ఉత్తర్వువల్ల 5 వేల మంది ప్రధానోపాధ్యాయులకు లాభం చేకూరుతుంది.

బ్రాహ్మణవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, అక్టోబరు 22:

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వ నిర్ణయించినట్లు అఖిలభారత మధ్వ మహా మండలి నిర్ణయించింది. స్కాలర్‌షిప్పు కోరువారు 'కార్యదర్శి' అఖిల భారత మధ్వ మహామండలి, బెంగుళూరు-28 లకు వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చు.

అనుసంధానభాషఅవనిప్రగతికిసోపానం

హైదరాబాద్, అక్టోబరు 22:

అంతర్జాతీయ, అనుసంధానభాష (ఎస్పిరాంతో) ద్వారా ప్రపంచ సమైక్యతకు మార్గం సుగమమైనట్లు అంతర్జాతీయ అనుసంధాన లిపి కూడా వసుధైకత్వమునకు పూలబాట కావాలని కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ మరియు డీన్ ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. నగరంలోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో "మిరాకిల్ ఆఫ్ ది బేసిక్ సిలబుల్"ను ప్రారంభిస్తూ ఒక మహోన్నతమైన లక్ష్యసాధనకు ఈ లిపి నాందీగీతమని ఈ కృషిని నిర్లిప్తతతో నిస్తేజపరచకుండా కలసికట్టుగా సహాయసహకారాలందించాలని ఆయన మేధావులకు విజ్ఞప్తి చేశారు. వసుధైక కుటుంబ నిర్మాణమే మేధావుల అంతిమలక్ష్యం కావాలని పేర్కొంటూ ఈ అంతర్జాతీయ అనుసంధానలిపిలో ఏ భాషనైనా రాయవచ్చునని లిపిచాలా సరళముగా వున్నదనీ ఆయన తెలిపారు. ఈ లిపి అంతర్జాతీయ అనుసంధాన లిపిగా ప్రపంచమంతటా తప్పక గుర్తింపు పొందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ డాక్టర్ సుబ్రహ్మణ్యం అక్షరధ్వనులకు సంస్కృతభాషను ప్రాతిపదికగా తీసుకొన్న ప్రసాద్‌ను సమర్థించారు. ఈ అభిప్రాయం నూటికి నూరుపాళ్లు నిజమని ధ్వని విషయంలో సంస్కృతభాష సమగ్రమైనదని సంపూర్ణమైనదని పండిత ప్రపంచం ఏనాడో స్పష్టం చేసిందని ఆయన తెలిపారు.

అంతర్జాతీయ అనుసంధానలిపి రూపశిల్పి చిలుకూరి అమర వరప్రసాద్ తాను ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారి శిష్యుడుమైన కారణంగా ప్రసాద్ తనకు సోదరతుల్యుడని ప్రసాద్ ప్రయత్నములకు తన సహాయసహకారములు సంపూర్ణముగా వుంటాయని ఆయన తెలిపారు.

ఈ కృషినంతటినీ ఒక చిన్న పుస్తకరూపంలో పొందుపరిస్తే బాగుటుందనీ త్వరితముగా ప్రయోజనం సిద్ధిస్తుందనీ పలువురు మేధావులు దానిపై సమగ్రముగా చర్చించుటకు అవకాశం వుంటుందని అలాగే ముందుముందు ఈ ప్రదర్శనను విశ్వవిద్యాలయాలలోనూ ఇతర ప్రజావేదికమీద నిర్వహిస్తే చాలా ప్రయోజనకరంగా వుంటుందని డాక్టర్ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా ప్రసాద్‌కు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రసాద్ కృషి ప్రపంచమంతటికీ తెలియాలనీ అందుకు ప్రచారసాధనాలు విశేషంగా సహకరించాలనీ అన్నారు. ఆడియో, వీడియోద్వారా జనసామాన్యంలోకి వెళ్లితన కృషిని వివరించుటకు ప్రసాద్‌కు తగిన సదుపాయములను అందించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి స్వచ్ఛందసంస్థలకు విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ అనుసంధాన లిపి రూపశిల్పి చిలుకూరి అమర వరప్రసాద్ మాట్లాడుతూ "మిరాకిల్ ఆఫ్ ది బేసిక్ సిలబుల్" ప్రదర్శనలో ఒకే బేసిక్ సిలబుల్‌పై 7,296 సిలబిక్ వేరియేషన్స్ చూపించడం జరిగిందనీ తెలుపుతూ ఈ లిపి ప్రపంచంలో దీనినొక అద్భుత ప్రయోగంగా అభివర్ణించారు.

ఈ లిపి నేర్చుకోవడం చాలా తేలికనీ ఒక నిమిషములో వస్తుందనీ పేర్కొంటూ ఎన్నో ఉద్రిక్తతలతో అట్టడికిపోతున్న ప్రపంచానికి అనుసంధానలిపి ఎంతో అవసరమని అది ఎంతమాత్రం అభివృద్ధి నిరోధకం కాదని ప్రగతికి సోపానమని తెలిపాడు. ఈ లిపి వివా